# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 83 | ఆదివారం 23-03-2025 | పేజీలు : 12 | వెల-6


## కొణిదెల గ్రామ అభివృద్ధికి రూ.50 లక్షలు ప్రకటించిన పవన్ కల్యాణ్

**నేడు కర్నూలు జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటన**

**కొణిదెల గ్రామాభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని వెల్లడి**

**గతంలో ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్న పవన్ కల్యాణ్**



2లో

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక నిర?యం తీసుకున్నారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలంలోని కొణిదెల గ్రామ అభివ ృద్ధి కోసం రూ.50 లక్షలు ప్రకటించారు. పవన్ కల్యాణ్ ఇవాళ ఉమ్మడి కర్నూలు జిల్లా పూడిచర్లలో ఫాం పాండ్స్ కు

## నెలాఖరులోగా నిధులు తెచ్చుకోవాలి

**కేంద్రంతో సత్వరం సంప్రదింపులు జరపాలి**

2లో

**ఆర్థిక శాఖకు సీఎం చంద్రబాబు ఆదేశం**

**కేంద్ర ప్రాయోజిత పథకాలు, కేంద్ర నిధులపై సమీక్ష**

ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా కేంద్రం నుంచి రావాల్సిన నిధులను తెచ్చుకోవాలని ఆర్థిక శాఖను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్ర ఆర్థిక శాఖపై శనివారం సీఎం సమీక్ష నిర్వహించారు. కేంద్రప్రాయోజిత పథకాలు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై అధికారులతో చర్చించారు. కేంద్ర పథకాలకు సంబంధించి 5 శాఖలకు నిధులు రావాల్సి ఉందని అధికారులు సీఎంకు వివరించారు. కేంద్రంతో సత్వరం సంప్రదింపులు జరిపి, రావాల్సిన నిధులను మార్చి 31లోగా తెచ్చుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సాధారణంగా ఏటా మార్చి నెలలో కేంద్రం నుంచి రాష్ట్రాలకు అధిక నిధులు వస్తుంటాయి.



## ధాన్యం కొనుగోళ్లలో చారిత్రాత్మక మైలురాయి చేరాం




రూ.8003 కోట్ల మేర ధాన్యం కొనుగోలు చేయడం ఓ రికార్డు

వైసీపీ పాలన చీకటి రోజుల నుంచి అన్నదాతను బయటకు తెస్తున్నాం

ఖరీఫ్ స్ఫూర్తితో రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు సిద్ధం

తేమ శాతం సమస్యలు, తూకం సమస్యలు, గోతాముల కొరత, రవాణా ఇబ్బందులు లేకుండా చూస్తాం

గుంటూరు జిల్లాలో వైసీపీ ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే 746 శాతం అధికంగా ధాన్యం కొనుగోళ్లు

వచ్చే విద్యా సంవత్సరం నుంచి మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యం

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుంది

2లో

తెనాలిలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

## తెలంగాణ సంపదపై గుంటనక్కల్లా కన్నేశారు

**మంచిగ పాలన చేయాలంటే చంద్రబాబు రావాలట**

**ఆంధ్రప్రదేశ్‌లో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడా!?**

**నన్ను ఓడించి ఇప్పుడు 'కేసీఆర్ అన్నా' అంటే ఎలా!?**

**కత్తి ఒకరికిచ్చి నన్ను యుద్ధం చేయమంటే ఎట్లా!?: కేసీఆర్**





## పందెం కాస్తే.. పోతాయ్!

**క్రికెట్ బెట్టింగ్ వలలో యువత**

**ఆన్‌లైన్ యాప్‌లతోనూ నష్టపోతున్న వైనం**

**జిల్లాలో ఎంతోమంది బాధితులు**

**కొన్ని ఘటనలే పోలీసుస్టేషన్ వరకు..**

**ఇంకా వెలుగులోని రాని కేసులెన్నో**

**అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు**

2లో

క్రికెట్ క్రీడాభిమానులను ఉర్రూతలూగించే ఐపీఎల్(ఇండియన్ ప్రీమియర్ లీగ్) శనివారం ప్రారంభమైంది. రెండు నెలలకుపైగా సాగే ఈ సంగ్రామాన్ని కొందరు వినోదం కోసం చూస్తుంటారు. మరికొందరు సులభంగా ఆదాయం సంపాదించే వనరుగా భావిస్తున్నారు. బంతి బంతికీ బెట్టింగ్ పెట్టి డబ్బు సంపాదించాలని అత్యాశ పడుతున్నారు. ఈ ఊబిలో చిక్కుకొని చేసిన అప్పులు తీర్చలేక చివరకు ఆత్మహత్యకు పాల్పడుతున్న ఘటనలు గతంలో ఎన్నో చోటుచేసుకున్నాయి. ప్రధానంగా యువతే ఇందులో బాధితులుగా మారుతున్నారు.

**ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఆర్థిక శాఖ స్థితిగతులపై చర్చ**

**కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై అధికారులతో సమీక్ష**

**కేంద్రం నుంచి నిధులు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకోవాలన్న చంద్రబాబు**

## ఆర్థిక శాఖపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



## 'చూచి'తిరా.. వైఫల్యం!

**కుప్పిలి మోడల్ స్కూల్ ఇదే**

2లో

**పదో తరగతి పరీక్షల్లో కాపీయింగ్**

**ఉపాధ్యాయులే సహకరిస్తున్న వైనం**

**కొంతమంది తీరుతో విద్యాశాఖకు అప్రతిష్ఠ**

**విద్యార్థుల భవితకు తప్పని ముప్పు**

జిల్లాలో విద్యాశాఖ పనితీరు అపహాస్యంగా మారింది. పదోతరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర?త, ట్రిపుల్ ఐటీ ర్యాంకుల కోసం అడ్డదారులు తొక్కుతుండడం విస్తుగొలుపుతోంది. ముఖ్యంగా విద్యార్థుల భవితను తీర్చిదిద్దాల్సిన కొందరు ఉపాధ్యాయులే ఈ అడ్డగోలు వ్యవహారానికి వత్తాసు పలకడం సిగ్గుచేటు. జిల్లాలోని కుప్పిలిలో చూసిరాతలు, పైడిభీమవరంలో సీసీ కెమెరాల చోరీ ఘటనలు విద్యావ్యవస్థకు మాయని మచ్చగా నిలిచాయి. వంద రోజుల ప్రణాళిక అంటూ విద్యాశాఖ అధికారులు కార్యాచరణ ప్రారంభించి.. తీరా పరీక్షల సమయానికి తుస్సు మనిపించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థుల భవితకు ముప్పు తప్పదన్న వాదనలు వినిపిస్తున్నాయి.



# 'చూచి'తిరా.. వైఫల్యం!

**పకడ్బందీ ఏర్పాట్లు చేసినా..** జిల్లావ్యాప్తంగా 149 కేంద్రాల్లో ఈ నెల 17 నుంచి పదోతరగతి పరీక్షలు జరుగుతున్నాయి. గత అనుభవాల ద ృష్ట్యా ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. పేపర్ లీకేజీ, మాస్ కాపీయింగ్ నివారణపై ముందుగానే ద ృష్టి పెట్టింది. కలెక్టర్లు, ఎస్పీలు, డీఈవోలకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు అధికారులు సమస్యాత్మక కేంద్రాలు, అనుమానిత కేంద్రాల్లో సీసీ కెమెరాలు అమర్చారు. శ్రీకాకుళం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో కంట్రోల్‌రూమ్ సైతం ఏర్పాటు చేశారు. 149 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 149 మంది డిపార్ట్‌మెంట్ అధికారులు, 2400 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. జిల్లా వ్యాప్తంగా 28,984 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఏర్పాట్ల పరంగా ఇబ్బందులు లేకున్నా.. ఎచ్చెర్ల మండలం కుప్పిలిలో చూచిరాతల ఘటన మాత్రం యావత్ జిల్లా విద్యాశాఖ, ఉపాధ్యాయవర్గాన్ని తలదించుకునేలా చేసింది. ట్రిపుల్ ఐటీలో సీట్ల కోసమే ఈ ఘటనకు ప్రోత్సహించారనే వాదన వినిపిస్తోంది.

**ట్రిపుల్ ఐటీ ఎంపిక కోసమే..** గత ఏడాది జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో 93.35 శాతం ఉత్తీర?త సాధించారు. ఈ ఏడాది కూడా అటువంటి మెరుగైన ఫలితాలు వస్తాయని విద్యాశాఖ అధికారులు అంచనా వేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో మార్కులు ఎక్కువగా తెచ్చుకుంటే ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ సీటు ఉచితంగా దొరికే అవకాశం ఉంటుంది. దీంతో ఎక్కువ మంది ట్రిపుల్ ఐటీ వైపు మొగ్గుచూపుతున్నారు. ఏపీలో 4 ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌ల్లో 4 వేల సీట్లను భర్తీ చేస్తారు. అయితే లక్షలాది మంది విద్యార్థులు పోటీ పడుతుంటారు. ఈ నేపథ్యంలో పదో తరగతిలో ఎక్కువ మార్కులు పొందేందుకు మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.

**కుప్పిలి కాపీయింగ్‌లో ఆరుగురిపై కేసు నమోదు** కుప్పిలి మోడల్ స్కూల్‌లో జరిగిన పదో తరగతి పరీక్షల వ్యవహారంలో ఆరుగురిపై కేసు నమోదు చేశామని ఎచ్చెర్ల ఎస్ఐ వి.సందీప్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఇంగ్లిష్ పరీక్ష జరుగుతుండగా.. డీఈవో ఎస్.తిరుమల చైతన్య ఆధ్వర్యంలో నాలుగు బ ృందాలు ఆకస్మిక తనిఖీ నిర్వహించి చూచిరాతలకు ప్రోత్సహించిన 15 మందిపై సస్పెన్షన్ వేటు విధించారు. ఈ సంఘటనపై డీఈవో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉపాధ్యాయులు ఎం.కనకరాజు(ఎస్ఏ ఇంగ్లిష్, బుడగట్లపాలెం), ఎస్.క ృష?(ఎస్ఏ హిందీ, కొయ్యాం), పి.నాగేశ్వరరావు (ఎస్ఏ మేథ్స్, కుప్పిలి), కె.కామేశ్వరరావు (ఎస్ఏ, హిందీ, కుప్పిలి), జె.పద్మకుమారి (హెచ్‌ఎం, జడ్పీహెచ్ఎస్, కుప్పిలి), బి.క ృష? కిశోర్ (బోధనేతర సిబ్బంది, కుప్పిలి)పై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. వీరిపై ఛీటింగ్, మాల్‌ప్రాక్టీస్ 318/4, 61/2, 3/5, 97,98 తదితర సెక్షన్లను నమోదు చేశామన్నారు. కేసు దర్యాప్తులో మరికొన్ని పేర్లు చేరే అవకాశం ఉందన్నారు. కొన్నేళ్లుగా ఈ కేంద్రంలో పరీక్షల నిర్వహణపై విమర్శలు ఉన్నాయి. ఉపాధ్యాయులే స్వయంగా మాల్‌ప్రాక్టీస్‌కు సహకరించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు నివ్వెరపోతున్నారు. ఇలాంటి సంఘటనల వల్ల కష్టపడి చదివిన విద్యార్థుల భవిత ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని పలువురు ఆవేదన వ్యక్తంచేశారు. మోడల్ స్కూల్‌లో పరీక్ష జరుగుతుండడగా, ఇక్కడికి సమీపంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో స్లిప్పులు తయారుచేశారని డీఈవో తనిఖీలో వెల్లడైంది. ఇలాంటి కేంద్రాలు జిల్లాలో మరికొన్ని ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. కుప్పిలి వ్యవహారంపై విద్యాశాఖ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ లియాఖత్ ఆలీఖాన్ రంగంలోకి దిగినట్టు విద్యాశాఖ వర్గాల ద్వారా తెలిసింది.

**నాణ్యమైన ఫలితాల కోసం క ృషి** పదో తరగతి పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశారు. వంద రోజుల ప్రణాళికను అమలు చేశాం. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకున్నాం. నాణ్యమైన ఫలితాల కోసం క ృషి చేస్తున్నాం. కానీ ఇంతలోనే కుప్పిలి కేంద్రంలో చూచిరాతలు బయటపడ్డాయి. మాస్‌కాపీయింగ్‌కు సహకరించిన వారిపై చట్టపరమైనచర్యలు ఉంటాయి. ఉపాధ్యాయులు, అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి.

# తెలంగాణ సంపదపై గుంటనక్కల్లా కన్నేశారు

"బెల్లం ఉన్నచోటకు ఈగలు వచ్చినట్లు.. తెలంగాణను దోచుకునేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ సంపదపై గుంటనక్కల మాదిరిగా కన్నేసి ఉన్నారు. ఇప్పుడున్న పాలకులు సరిగా చేస్తలేరట. మంచిగా పాలన చేయాలంటే చంద్రబాబు రావాలట. తెలంగాణలో వచ్చేసారి ఎన్డీఏ కూటమి రావాలని కొన్ని పత్రికలు కథనాలు రాస్తున్నాయి. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడా!?" అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుందని, పదేళ్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు ఉన్నారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో 200 మందితో రామగుండం నుంచి ఎర్రవల్లి వరకు 180 కిలోమీటర్ల మేర 'గోదావరి కన్నీటి గోస' పేరిట పాదయాత్ర చేశారు. ఈ బ ృందంతో శనివారం ఎర్రవెల్లిలో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర‌్భంగా మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యమని, రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. "నోటికొచ్చిన హామీలిచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. దీనిపై ప్రజలు అసంత ృప్తితో ఉన్నారు. కాంగ్రెస్ సర్కార్ హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చేస్తుంటే 'కేసీఆర్ అన్నా ఎక్కడున్నావ్.. రమ్మం'టూ బాధితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రజలు నన్ను ఓడగొట్టి ఇంట్లో కూర్చోబెడితే ఏం చేయాలి?

కత్తి ఒకరికిచ్చి నన్ను యుద్ధం చేయమంటే ఎట్లా సాధ్యమవుతుంది!? ఆనాడు అధికారం ఇచ్చింది ప్రజలే. ఇప్పుడు అధికారం కాంగ్రెస్ పార్టీకి ఇచ్చింది కూడా ప్రజలే. సరైన పాలకుడిని ఎన్నుకునేటప్పుడే ప్రజలు ఆలోచించాలి. భవిష్యత్తులో ప్రజలు తీర్పు దిశగా ఆలోచించాలి" అని దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని యువతకు పిలుపునిచ్చారు. తెలంగాణ హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ శ్రేణులు పోరాడాలని, అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలని అన్నారు.

**సన్నాసులు, దద్దమ్మలు అన్నది అందుకే** ఇన్నాళ్లూ లేని నీటి గోస ఇప్పుడెందుకు వచ్చిందని మాజీ సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. తెలంగాణకు నీళ్లివ్వాలనే ప్రాధాన్యాన్ని కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేయడం వల్లే రాష్ట్రంలో సాగు, తాగునీటి సమస్య నెలకొందన్నారు. "ఉమ్మడి రాష్ట్ర పాలకులు మొదటినుంచీ ఈ ప్రాంత నీటి సమస్యను ఆర్థిక సమస్యగా చూసే అవలక్షణంగా మార్చుకున్నారు. అందుకే తెలంగాణలో సాగునీటి వనరులను కల్పించలేదు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను ప్రతిఘటించలేని నాటి నాయకత్వం ఎంతో నష్టం చేసింది. ఆ ఆవేదనతో, వాళ్ల తెలివితక్కువతనం చూసి, ఉద్యమకాలంలో వాళ్లను దద్దమ్మలు, సన్నాసులు అని తిట్టాను. అంతే తప్ప, ఎవరిపైనా నాకు వ్యక్తిగత కోపం లేదు" అని వ్యాఖ్యానించారు. తెలంగాణకు సాగు, తాగునీరు ఎంతో అవసరమని, రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుకు వెనకాడకుండా ప్రజలకు నీళ్లు అందించాల్సిందేనని డిమాండ్ చేశారు.

తెలంగాణకు ప్రధాన శత్రువు కాంగ్రెస్సేనంటూ సాయుధ పోరాట కాలం నుంచి నేటిదాకా పలు సందరా‌ల్లో కాంగ్రెస్ చేసిన మోసాలను వివరించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బీజేపీకి 8 మంది, కాంగ్రెసకు 8 మంది ఎంపీలను ఇచ్చారని, వాళ్లు ఒక్క ఏకానైనా తెచ్చారా? అని ప్రశ్నించారు. అదే పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలుంటే రాష్ట్ర హక్కులను కాపాడుకునేవారని అన్నారు. ఈ నేలపై ఎవరూ శాశ్వతం కాదని, కేసీఆర్ ఎప్పటికీ ఉండడని, అందరూ ఒక్కొక్క కేసీఆర్‌లా తయారు కావాలని పిలుపునిచ్చారు

# ధాన్యం కొనుగోళ్లలో చారిత్రాత్మక మైలురాయి చేరాం

ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లలో కూటమి ప్రభుత్వం ఓ చారిత్రాత్మక మైలురాయికి చేరింది. ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా కొనుగోలు చేయని విధంగా కూటమి ప్రభుత్వం 22వ తేదీ ఉదయం నాటికి రూ. 8,003 కోట్ల మేర ధాన్యం కొనుగోళ్లు చేసి చారిత్రాత్మక మైలురాయిని చేరిందని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు ప్రతి జిల్లాలోనూ రైతులను ఏమాత్రం ఇబ్బందిపెట్టకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగించినట్లు పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో 34,78,445 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు, తూకం తేడాలు, తేమ శాతం తేడాలు లేకుండా నిబద్ధతతో ధాన్యం కొనుగోలు చేయడం కూటమి ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనం అన్నారు. శనివారం సాయంత్రం తెనాలిలోని మంత్రి శ్రీ మనోహర్ గారి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర‌్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "గత వైసీపీ హయాంలో అన్నదాతలు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి నానా తంటాలు పడేవారు. దళారీల ప్రమేయంతో అహర్నిశలు శ్రమ చేసి పండించిన పంటను సరైన ధరకు అమ్ముకోలేక మధనపడేవారు. అప్పటి ప్రభుత్వమే ఏ మిల్లర్ కు అమ్మాలో కూడా నిర?యించేది. మిల్లుల దగ్గర రాత్రింబవళ్లు వేచి చూసి మరి ధాన్యం అమ్ముకోవలసిన పరిస్థితి ఉండేది. ఎంత చేసిన సరైన మద్దతు ధర రాక తేమశాతం పేరు చెప్పి అన్నదాతను నిలువునా మోసం చేసేవారు. ఇన్ని జరిగి ధాన్యం అమ్మితే ఆ డబ్బులు ఎన్ని నెలలకు వస్తాయో.. అసలు వస్తాయో రావో కూడా తెలియని అయోమయ పరిస్థితి అన్నదాతల్లో ఉండేది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదట అన్నదాతలకు సంబంధించిన సమస్యల మీద ద ృష్టి పెట్టాం. గత ప్రభుత్వంలో ధాన్యం సేకరించి, రైతులకు డబ్బులు ఇవ్వకుండా బాకీ పెట్టిన రూ. 1674 కోట్లను నెలలోనే విడుదల చేసాం. అన్నదాతలపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి అది నిదర్శనం. దాని తర్వాత కూడా అన్నదాతల సమస్యల మీద, వారికి ఎలా మేలు చేయాలి అన్నదానిమీద కూటమి ప్రభుత్వం ద ృష్టి సారించింది.

**24 గంటల్లో ధాన్యం డబ్బులు జమ చేయడం రికార్డు**

గత ప్రభుత్వంలో అన్నదాతలు ఎంతగా మోసపోయారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. దాన్ని అధిగమించి ఈ ఖరీఫ్ సీజన్లో రూ. 8,003 కోట్ల ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా ధాన్యం డబ్బులను 24 గంటల్లో జమ చేయడం ఓ అరుదైన రికార్డు. ధాన్యం కొనుగోలుపై వైసీపీ వర్గాలు దుష్ప్రచారం చేసినా దాన్ని తిప్పి కొట్టగలిగాం. అన్నదాతలకు ఎక్కడా గోతాలు సమస్య, రవాణా సమస్య, తేమ సమస్య లాంటివి లేకుండా పటిష్టంగా ధాన్యాన్ని కొనుగోలు చేయగలిగాం. ధాన్యం కొనుగోలు తీరు మీద వైసిపి ఎన్ని పన్నాగాలు పన్నినా క్షేత్రస్థాయిలో మాత్రం రైతులు కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడ్డారు. ఎక్కడా చిన్న పొరపాటుకు తావు లేకుండా, పకడ్బందీగా ధాన్యం కొనుగోలు చేయడం కూటమి ప్రభుత్వ అతిపెద్ద విజయం.

**వైసీపీ రైతును నిలువునా మోసం చేసింది**

ఖరీఫ్ ధాన్యం కొనుగోలు విషయంలో వైసీపీకి కూటమి ప్రభుత్వానికి చాలా తేడా ఉంది. కూటమి ప్రభుత్వం రైతుకు అన్ని విధాల అండగా ఉండే ప్రభుత్వం. గుంటూరు జిల్లాలో వైసీపీ ప్రభుత్వ హయాంలో 4,038 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తే, కూటమి ప్రభుత్వంలో 40,009 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ఇది 746 శాతం అధికం. బాపట్ల జిల్లాలో వైసిపి హయాంలో 29,164 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేస్తే, కూటమి ప్రభుత్వ హయాంలో 91,758 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ఇది 215 శాతం అధికం. పల్నాడు జిల్లాలో వైసిపి హయాంలో కేవలం 67 మెట్రిక్ టన్నులు మాత్రమే ధాన్యం కొనుగోలు చేశారు. కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకు 13,572 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. మొత్తం మీద వైసీపీ ప్రభుత్వ హయాం కంటే కూటమి ప్రభుత్వ హయాంలో 18 శాతం అధికంగా ధాన్యం కొనుగోలు చేయడం ఒక సువర? అధ్యాయంగా చెప్పుకోవచ్చు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కేవలం రూ.5,699 కోట్ల రూపాయల మేర ధాన్యం కొనుగోలు చేస్తే, కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకు రూ.8,003 కోట్ల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా 24 గంటల్లోనే రైతుల ఖాతాలో వాటిని జమ చేయడం ఓ అరుదైన విషయం. వ్యవసాయం మీద, రైతుల మీద కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఖరీఫ్ సమయంలో 4.36 లక్షల మంది రైతులు పంటలు వేస్తే, కూటమి ప్రభుత్వ హయాంలో 5.49 లక్షల మంది రైతులు పంటలు వేసుకోవడం కూటమి ప్రభుత్వం మీద రైతులకు ఉన్న నమ్మకాన్ని తెలుపుతుంది.

**నెల్లూరులో అవినీతి అనకొండలు** గత ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోళ్ళ విషయంలో నెల్లూరు జిల్లాలో భారీ అవినీతి జరిగింది. 2023-24 సంవత్సరాల్లో నెల్లూరు జిల్లాలో ఒక్క బస్తా ధాన్యం కూడా అప్పటి ప్రభుత్వం కొనలేదు. దీని వెనుక అతిపెద్ద స్కాం ఉంది. నెల్లూరు జిల్లాలో పౌరసరఫరాల శాఖలో పని చేసే కొందరు సిబ్బంది అత్యంత ఖరీదైన రోలెక్స్ వాచ్ లను, స్కోడా కార్లను కొనుగోలు చేసి విలాసం చేశారంటే అక్కడ రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ఎంతటి అవినీతి జరిగిందో అర్థం చేసుకోవచ్చు. రైతులకు చెందాల్సిన డబ్బులు కొందరు దళారులు, అలాగే కొందరు ప్రభుత్వ సిబ్బంది తమ జేబులో వేసుకున్నారు. ముఖ్యంగా కోవిడ్ సమయంలో నెల్లూరు జిల్లాలో ధాన్యం కొనుగోలు విషయంలో అతి పెద్ద అవినీతి బాగోతం జరిగింది. కోవిడ్ తర్వాత నెల్లూరు జిల్లాలో ఒక్క ధాన్యం బస్తా కూడా కొనలేదు. కూటమి ప్రభుత్వంలో ఇప్పటి వరకు నెల్లూరు జిల్లాలో 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేశాం. నెల్లూరు జిల్లా మంత్రి శ్రీ నారాయణ గారి ఆధ్వర్యంలో 3 ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి చురుగ్గా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నాం. మిల్లర్లు కూడా ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవాలి. రైతులు కూడా ఉత్సాహంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనాలి. దళారులకు దూరంగా మిల్లర్లు చొరవ తీసుకొని రైతులను ప్రోత్సహించాలి.

**వచ్చే ఏడాది నుంచి పాఠశాలలకు సన్న బియ్యం** ఖరీఫ్ లో ధాన్యం కొనుగోలు చేసిన స్ఫూర్తిని అందిపుచ్చుకొని రబీ సీజన్ కు సిద్ధమవుతున్నాం. ఇదే ఉత్సాహంతో అన్నదాతకు మరింత మేలు జరిగేలా పనిచేస్తాం. విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారి చొరవతో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకంలో సన్న బియ్యం అందించాలని నిర?యం తీసుకున్నాం. ఇది విద్యార్థులకు ఎంతగానో మేలు చేస్తుంది. కూటమి ప్రభుత్వంలో ప్రతి ప్రజా ప్రతినిధి మంత్రులు వ్యవస్థలో మార్పులు తీసుకురావడం కోసం నిబద్ధతతో పని చేస్తున్నారు. ధరల స్థిరీకరణ మీద, ధరలు తగ్గింపు మీద కూడా ద ృష్టిపెడతాం. తేమశాతం, గోతాముల కొరత, రవాణా సమస్యలు లేకుండా చాలా సులభంగా రైతులు ధాన్యం అమ్ముకునే పద్ధతిని రాష్ట్రంలో తీసుకొస్తాం. కూటమి ప్రభుత్వం మొదటి నుంచి రైతు పక్షపాతి గానే పాలన సాగిస్తుంది దీన్ని భవిష్యత్తులోనూ కొనసాగిస్తాం" అన్నారు

# జగన్ మౌనం... మోదీకి మద్దతివ్వడమే

నియోజకవర్గాల పునర్విభజనపై జగన్ మౌనం మోదీకి మద్దత్తు ఇవ్వడమేననా పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. డీలిమిటేషన్‌పై శనివారం ఆమె ఎక్స్‌లో స్పందించారు. జనాభా ప్రాతిపదికన జరిగే డీలిమిటెషన్ ప్రక్రియతో దక్షిణాది రాష్ట్రాలకు జరిగే తీవ్ర అన్యాయంపై ఆమె లెక్కలతో సహా వివరించారు. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాల పోరాటానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సంపూర? మద్దతు ప్రకటిస్తోందని చెప్పారు. ఐక్యంగా పోరాటం చేస్తే తప్ప నియంత ప్రధాని నరేంద్ర మోదీకి బుద్ధి రాదని వ్యాఖ్యానించారు. ఏపీలో మోదీ పక్షం చంద్రబాబు, పవన్ కల్యాణ్ మౌనం వహించడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి కూడా నోరు మెదపక పోవడం అంటే... పరోక్షంగా డీలిమిటేషన్‌కు మద్దతును ప్రకటించినట్లేనని వ్యాఖ్యానించారు. రాజకీయాలు పక్కనపెట్టి టీడీపీ, జనసేన, వైసీపీ ముందుకు రావాలని షర్మిల డిమాండ్ చేశారు.



# నెలాఖరులోగా నిధులు తెచ్చుకోవాలి

ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న గ్రాంట్లు, పథకాల నిధులను ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఇచ్చేయాలన్న ఉద్దేశంతో కేంద్రం కూడా రాష్ట్రాలకు సహకరిస్తుంది. ఈ నేపథ్యంలో గురువారం నుంచి ఇప్పటి వరకు కేంద్రం నుంచి ఏపీకి వివిధ పథకాలకు సంబంధించి రూ. 7,000 కోట్ల వరకు నిధులొచ్చాయి. నెలాఖరులోగా మరో రూ. 7,000 కోట్ల నిధులు రావాల్సి ఉందని ఆర్థిక శాఖ అధికారులు తెలిపారు.

**మంత్రి ఫరూక్‌కు సీఎం పరామర్శ** మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. హైదరాబాద్‌లోని ఫరూక్ ఇంటికి శనివారం బాబు వెళ్లారు. ఇటీవల ఫరూక్ సతీమణి షెహనాజ్ అనారోగ్యంతో మ ృతి చెందారు. ఈ నేపథ్యంలో వారి నివాసానికి వెళ్లి ఫరూక్, కుటుంబ సభ్యులను చంద్రబాబు పరామర్శించి ధైర్యం చెప్పారు.

# కొణిదెల గ్రామ అభివ ృద్ధికి రూ.50 లక్షలు ప్రకటించిన పవన్ కల్యాణ్

శంకుస్థాపన చేశారు. ఈ సందర‌్భంగానే పై ప్రకటన చేశారు. కాగా, పవన్ కల్యాణ్ ఇంటి పేరు కొణిదెల అని తెలిసిందే. అయితే పవన్ ఇంటి పేరుకు, ఈ కొణిదెల గ్రామానికి సంబంధం లేదు. పవన్ స్వస్థలం ఈ కొణిదెల గ్రామం కాదు. అయినప్పటికీ, కొణిదెల పరిస్థితి గురించి సర్పంచి ద్వారా తెలుసుకున్న పవన్ ఈ ఊరిని దత్తత తీసుకున్నారు. తన సొంత ట్రస్టు నుంచి రూ.50 లక్షల నిధులను ఈ గ్రామానికి కేటాయించారు. ఎమ్మెల్యేతో మాట్లాడి కొణిదెల గ్రామానికి ఏం అవసరమో అవన్నీ చేస్తానని, అధికారులకు చెప్పి ప్రభుత్వ పథకాలన్నీ ఈ ఊరి ప్రజలకు అందేలా చూస్తానని పవన్ కల్యాణ్ ఇవాళ హామీ ఇచ్చారు. గ్రామంలో చేయాల్సిన పనులకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే కొణిదెల గ్రామంలో పర్యటిస్తానని తెలిపారు.

# పందెం కాస్తే.. పోతాయ్!

గతంలో ఐపీఎల్ క్రికెట్ క్రీడలకు సంబంధించి పట్టణాల్లోనే సాగే బెట్టింగ్‌లు.. నేడు సెల్‌ఫోన్ పుణ్యమా అని పల్లెలకూ పాకింది. కొన్నేళ్ల కిందట అందరూ ఓ చోట కూర్చుని పందేలు కాసేవారు. తర్వాత కాలంలో పెద్ద మొత్తాల్లో బెట్టింగ్‌లు జరిగేటప్పుడు బుకీల పేర్లు వినిపించేవి. ప్రస్తుతం చాలావరకు ఆన్‌లైన్‌లోనే ఐపీఎల్ మ్యాచ్‌ల బెట్టింగ్‌లు జరుగుతున్నాయి. యువత పలు యాప్‌ల్లో పందేలు కాస్తూ అప్పుల వలయంలో చిక్కుకుంటున్నారు. అప్పులు తీర్చేందుకు ఆస్తులు అమ్మి.. జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

**అధిక మొత్తానికి ఆశపడి..** జిల్లాలో కొంతమంది యువకులు బెట్టింగ్ యాప్‌ల మాయలో పడి.. కుటుంబ సభ్యులకు తెలియకుండా అప్పు చేసి పెట్టుబడి పెడుతున్నారు. తక్కువ పెట్టుబడికి అధిక మొత్తం వస్తుందని ఆశ పడి ఆన్‌లైన్‌లోని యాప్‌ల ద్వారా బెట్టింగ్‌లు కాస్తున్నారు. ప్రారంభంలో రూపాయికి రూపాయి లాభం రావడంతో.. క్రమేపీ అధికమొత్తంలో పెట్టుబడి పెడుతున్నారు. ఆన్‌లైన్‌లోనే నగదు బదిలీ చేస్తున్నారు. కొంతకాలం తర్వాత నష్టాలు ఎదుర్కొని.. తాము మోసపోయామని గ్రహించి లబోదిబోమంటున్నారు. పెట్టుబడి సొమ్ము పోవడమే కాకుండా, బకాయి ఉన్నట్టు యాప్‌ల బుకీల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్ తట్టుకోలేక సతమతమవుతున్నారు. ఈక్రమంలో పరువు పోయిందనే ఉద్దేశంతో కొంతమంది ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. యువత ఈజీమనీకి అలవాటు పడటంతోనే ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. పరువు పోతుందనే ఉద్దేశంతో ఈ వ్యవహారంపై కొంతమంది పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెనుకంజ వేస్తున్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్‌ల బారిన పడకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని జిల్లావాసులు కోరుతున్నారు.

**నిందితులపై కన్నేస్తే...** బెట్టింగ్ కేసుల్లో అరెస్టయిన నిందితులపై పోలీసులు ఓ కన్నేస్తే కొంతవరకైనా వీటికి అడ్డుకట్ట పడుతుంది. మధ్యవర్తులుగా వ్యవహరించే బుకీల కార్యకలాపాలపైనా ద ృష్టి సారించాలి. లోతుగా విచారిస్తే సూత్రధారులెవరో స్పష్టంగా తెలుస్తుంది. అవసరమైన పక్షంలో యాప్ నిర్వాహకులపైనా కేసులు నమోదు చేయాలి. కొన్ని రాష్ట్రాల్లో పోలీసులు ప్రస్తుతం ఈ వ్యవహారంపై ఉక్కుపాదం మోపుతున్నారు. బెట్టింగులను ప్రోత్సహిస్తున్న సామాజిక మాధ్యమాల ప్రభావశీలురపైనా చర్యలు తీసుకుంటున్నారు. ఇదేవిధంగా జిల్లాలోనూ కఠినంగా వ్యవహరించాలి.

**పందేల జోలికెళ్లొద్దు** ఐపీఎల్ పోటీలు వినోదాత్మకంగా సాగాలి తప్ప.. పందేలు జోలికి పోకూడదు. బెట్టింగ్ యాప్‌లకు దూరంగా ఉండాలి. ఒక్కసారి ఆ ఊబిలో దిగితే చాలు.. పైకిరావటం కష్టం. ఇలాంటి యాప్‌లు, పందేలు కాస్తే కఠినచర్యలు తప్పవు. యువత మరింత జాగురకతతో వ్యవహరించాలి.

# ప్రభుత్వం వీఆర్వో వీఆర్ఏలకు ఉద్యోగ గుడ్ న్యూస్


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 22 పల్లె వెలుగు)** తెలంగాణాలోని మాజీ వీఆర్వోలకు, వీఆర్ఏలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రెవెన్యూ శాఖలో కొత్తగా 10,954 గ్రామ స్థాయి అధికారుల (విలేజ్ లెవెల్ ఆఫీసర్స్) పోస్టులను మంజూరు చేసింది. ఈమేరకు ఆర్థిక శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వీఆర్వోల వ్యవస్థను రద్దు చేసిన సంగతి తెలిసిందే. వీఆర్వోలను, వీఆర్ఏలను వివిధ ప్రభుత్వ విభ్జాగాల్లో సర్దుబాటు చేశారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన 10,954 వీఎల్ వో పోస్టుల్లో మాజీ వీఆర్వోలను, వీఆర్ఏలను సర్దుబాటు చేయనున్నారు. ఆప్షన్ల ద్వారా వీరిని గ్రామాల వారీగా నియమించున్నారు.

# జగన్ దొంగాట

## డీఎంకే ఆహ్వానంపై మౌనం
## ప్రధాని మోదీకి లేఖ అంటూ ప్రచారం
## లేఖలోనూ డీలిమిటేషన్‌పైనిర్ద్వంద్వ వైఖరిని వెల్లడించని వైనం
## ఎస్సీ వర్గీకరణపైనా అటూఇటూ కాని ధోరణే

సార్వత్రిక ఎన్నికల తరువాత అనేక కీలకమైన విషయాలపై తమ పార్టీ వైఖరిని స్పష్టం చేసేందుకు వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వెనుకాడుతున్నారు. నిర్మొహమాటంగా ప్రకటించాల్సిన అంశాలపై కూడా కప్పదాటు ధోరణిని అవలంభిస్తున్నారు. చట్టసభల్లో, పార్టీ వేదికలపై రాష్ట్రానికి, ప్రజలకు సంబంధించిన కీలకమైన అంశాలపై తన అభిప్రాయాన్ని ఆయన వెల్లడించడం లేదు. వివిధ రాజకీయ పార్టీలు ఎంత కవ్వించినా జగన్ మాత్రం పెదవి విప్పడం లేదు. తన పార్టీ నేతలను కూడా ఆయా కీలకాంశాలపై మాట్లాడవద్దంటూ కట్టడి చేశారు. తమ నాయకుడిని 'సింహం' అంటూ పిలుచుకున్న పార్టీ ముఖ్య నేతలెందరో తాజా పరిణామాలపై జగన్ ధోరణి చూసిన తరువాత 'మా నాయకుడు ఇంత పిరికివాడా..!' అంటూ కలత చెందుతున్నారు.

**డీఎంకే ఆహ్వానాన్నీ చెప్పుకోలేని దుస్థితి** ప్రధాని నరేంద్ర మోదీ నేత ృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజనకు సిద్ధమవుతోందన్న వార్త రాజకీయ వర్గాల్లో కలకలానికి, తీవ్ర చర్చకు దారితీసింది. దక్షిణాదిలోని పలు రాజకీయ పార్టీలు ఇప్పటికే దీనిపై తమ నిరసన స్వరాన్ని వినిపిస్తున్నాయి. ఈ విషయంలో డీఎంకే ఓ అడుగు ముందుకేసింది. చెన్నైలో బీజేపీయేతర రాజకీయ పక్షాలతో శనివారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

# కాళ్ళకు గ్యాంగ్రిన్ సోకినా పట్టు వీడక లక్ష్యం చేరిన క్రీడాకారిణి



మంత్రాలయం మార్చి22 పల్లె వెలుగు (ప్రతినిధి) షాలిని బెంగుళూరుకు చెందిన ఓసాధారణ క్రీడాకారిణి షాలిని. 2019 నాటికి ఆమె వయసు 39 సంవత్సరాలు కాగా ఆమె 2013లో తన భర్తతో కలిసి కంబోడియాలో ఫోర్త్ వెడ్డింగ్ యానివర్సరీని సెలబ్రేట్ చేసుకున్నది. ఆ సమయంలో ఆమె గర్భవతి కూడా. అయితే ఇక్కడే ఆమె జీవితం ఊహించని మలుపు తిరిగింది. ఏదో అనారోగ్యం వేధించ సాగింది. డాక్టర్లు మొదట డెంగ్యూ కావచ్చునని అనుమానించారు. కానీ తర్వాత ఓఅరుదైన బ్యాక్టీరియల్ ఇనాక్షన్‌గా గుర్తించారు. దీనివల్ల ఆమె శరీరంలో గ్యాంగ్రిన్ వ్యాపించి, ఆమె తన రెండుచేతులు, కాళ్లను కోల్పోవడానికి దారితీసింది. దురద ృష్టవశాత్తు ఆమె తన గర్భంలోని బిడ్డను కూడా కోల్పోయింది. షాలినికి గ్యాంగ్రిన్ సోకడంతో అది శరీరమంతా వ్యాపించి, ప్రాణాంతకంగా మారకుండా డాక్టర్లు ఆమె కాళ్లు, చేతులను తొలగించాల్సి వచ్చింది. ఊహించడానికే భయకరంగా అనిపిస్తుంది కదూ మరి ఆపరిస్థితిని స్వయానా అనుభవించిన షాలిని ఇంకెంత క ృంగి, క ృషించి పోవాలి? అదే జరుగు తుందేమోనని, షాలిని తమకు దక్కదేమోనని ఆమె భర్త, కుటుంబం చాలా ఆందోళన చెందారు. కానీ షాలిని సరస్వతి మాత్రం జగమొండి. బాధతో అక్కడే ఆగిపోలేదు. మోడువారిన చెట్లు సైతం చిగురు తొడిగి పైకిలేచినట్టు. తనకు కాళ్లు, చేతులు లేకపోతేనేం ప్రాణంతో ఉన్నానుగా అది చాలు అనుకుంది. తన సంకల్ప బలం ముందు అదెంత అనుకుందో ఏమో కానీ.. మొక్కవోని మనో ధైర్యంతో, ఆత్మ విశ్వాసంతో వైకల్యాన్ని స్వీకరించిన షాలిని.. తనకు ఎదురయ్యే ప్రతీ సమస్యకు సవాల్ విసురుతూ అధిగమిస్తూ ముందడుగు వేసింది. తన కోచ్ బి.పి. అయ్యప్పతో కలిసి మారథాన్‌కు సిద్ధమైంది. గ్యాంగ్రిన్ వల్ల కాళ్లు చేతులు కోల్పోయాననే బాధకంటే తను ఏదో సాధించాలన్న పట్టుదలతో ప్రయత్నం మొదలు పెట్టిన షాలిని 2014లో ఆర్టిఫిషియల్ కాళ్లతో నడవడం ప్రారంభించింది. సమాజం తనను భిన్నంగా చూస్తుందనో, నలుగురు ఏమనుకుంటారనో అస్సలు పట్టించుకోని ఈ యువతి, తనను తాను నిరూపించుకోవాలని గట్టిగా డిసైడ్ అయిపోయిందట. అందుకోసం బెంగుళూరులోని కంటీవర స్టేడియంలో కోచ్ బిపి. అయ్యప ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకుంటూ రోజూ 90 నిమిషాల పాటు నడక, వ్యాయామం కొనసాగించింది. రెండేళ్ల కఠిన శ్రమ తరర్వాత ఆమె హాఫ్ మారథాన్‌లలో పాల్గొనడం మొదలు పెట్టింది. కాగా ఆమె అందుకోసం జర్మన్ కంపెనీ ఒట్టోబాక్ తయారు చేసిన కార్బన్ ఫైబర్ రన్నింగ్ బ్లేడ్స్‌ను ఉపయోగించింది. ఇవి ఆమె నడకకు, రన్నింగ్‌కు బాగా సహాయపడ్డాయి. 2016లో షాలిని బెంగుళూరులో జరిగిన టీసీఎస్ 10కే రన్‌లో పాల్గొని, దాదాపు రెండు గంటలకంటే కొంచెం ఎక్కువ సమయంలో పూర్తి చేసింది. బ్లేడ్ రన్నర్‌గా ఇదే ఆమె తొలి విజయం. ఈ సక్సెస్ ఆమెకు ఎంతో ప్రేరణనిచ్చింది. వరల్డ్‌వైడ్ వికలాంగులకు, యువతకు సూర్తిగా నిలిచింది. ఇతర మారథాన్‌లలో పాల్గొనేందుకు



కారణమైంది. ఆ తర్వాత 2019 నాటికి షాలిని 5 మారథాన్‌లలో పాల్గొనగా, ఇందులో హైదరాబాద్, బెంగుళూరులో జరిగిన మారథాన్ పోటీల్లోనూ పాల్గొన్నది. తన పూర్తి మారథాన్ (42.2. కి.మీ) పూర్తి చేయాలనే లక్ష్యంతో శిక్షణ తీసుకుంది. 2017లో 10 కిలోమీటర్ల పరుగును 35 నిమిషాల్లోనే పూర్తిచేసింది. ఆతర్వాత కూడా ఏమాత్రం తగ్గలే 2021లో జాతీయ పారా క్రీడల్లో 100 మీటర్ల పరుగులో స్వర? పథకం సాధించింది, 2022లో రజతం పథకం సాధించింది. 2023లో హాంగ్‌జౌ ఆసియన్ గేమ్స్‌లో భారత్ తరపును ప్రాతినిధ్యం వహించింది. ఫస్టసోర్స్ పొల్యూషన్ సంస్థలో డిప్యూటీ మేనేజర్‌గా పనిచేస్తూ, అడ్వెంజర్ బియాండ్స్ బారియర్స్ ఫౌండేషన్‌తో కలిసి వికలాంగుల ఉన్నతికి క ృషి చేసింది. ప్రస్తుతం సాధారణ జీవితం గడుపుతోంది.

# జీవితమంతా నేర్చుకోవడం మన సంస్కృతి,

మంత్రాలయం మార్చి22పల్లె వెలుగు (ప్రతినిధి) మన సంస్కృతులు పద్ధతులను ఇతరులు చెబితే గొప్ప అయినా సోక్రటీసుకు మరణశిక్ష విధించారు. తన ఉపన్యాసాలతో యువకుల్ని నాశనం చేస్తున్నాడని అభియోగంతో. ఆయన్ని జైల్లో పెట్టారు. ఆ వివేకవంతుడంటే అందరికీ గౌరవం. పేరుకు జైల్లో పెట్టారు కానీ అందరూ వచ్చి ఆయన్ని చూసివెళు తున్నారు. శిష్య బ ృందం అయితే అక్కడే ఉండి కన్నీరు మున్నీరుగా విలపిస్తూ ఉన్నారు. కానీ ఆ తాత్వికుడు ఇదేమీ పట్టనట్లు నవ్వుతూ అందర్నీ పలకరిస్తూ కబుర్లు చెబుతూ ఉన్నాడు. అందరూ ఆయన్ని చూసి ఆశ్చర్య పోతున్నారు. మరణమంటే లక్ష్యపెట్టని ఆ గొహా ేఆమహానుభావుణి? చూసి విస్తుపోతున్నారు. మరణశిక్ష అమలు కావడానికి రెండు గంటల సమయముంది. ఆశిక్ష విషం తాగి మరణించడం. సమయం సమీపించే కొద్దీ అభిమానుల గుండెలు కొట్టుకుంటున్నాయి. సోక్రటీస్ ఆసంగతే పట్టనట్లు అది తనకు సంబంధించిన విషయమే కానట్లు ఉన్నాడు. అందరి ముఖాల్లో ఆందోళన దిగులు, ఆయన ముఖంలో ఆనందం వెలుగు. ఆయన కిటికీలోంచి బయటికి చూస్తూ కూర్చున్నాడు. బయట ఒక చెట్టు కింద బిచ్చగాడు కూచుని లైర్ వాద్యం వాయిస్తున్నాడు. ఆ తీగల్ని మీటుతూ పాడుతున్న పాట సోక్రటీస్ మనసుని తాకింది. పరవశంగా కళ్ళు మూసుకున్నాడు. చల్లటిగాలి ఆ పాటను మోసుకొచ్చి



పరిమళంలా సోక్రటీస్ హ ృదయాన్ని తాకింది. ఎప్పుడూ ఆనందంగా ఉండే అతను మరింత ఆనంద పడ్డాడు. సోక్రటీస్ మెల్లగా కళ్ళు తెరచి జైలర్‌ని పిలిచాడు. జైలర్ ఎంతో గౌరవభావంతో దగ్గరికి వచ్చి ఏమికావాలన్నాడు. సోక్రటీస్ కిటికీలోంచి చూపించి మీకు అభ్యంతరం లేకుంటే ఆబిచ్చగాణి? తీసుకొస్తారా అని అడిగాడు. జైలర్ అయ్యో దాందేముంది? అని వెళ్ళి ఆబిచ్చగాణి? తీసుకొచ్చాడు. సోక్రటీస్ ఆ బిచ్చగాణి? తనకాపాట నేర్పమన్నాడు. అతని దగ్గర నుంచి లైర్ వాద్యం తీసుకున్నాడు. ఆబిచ్చగాడు పాటపాడాడు. సోక్రటీస్ ఆ పాట పాడుతూ లైర్ వాద్యం వాయించాడు. ఇట్లా అరగంట సాధన తరువాత బిచ్చగాడి సాయం లేకుండానే ఆ పాట పాడాడు. సోక్రటీస్ క ృతజ్ఞతలు చెప్పి బిచ్చగాణి? పంపేశాడు. ఆయన శిష్యులు, జైలర్ ఆశ్చర్య పోయారు. మరణశిక్షకు ఇంకా గంట మాత్రమే ఉంది కానీ సోక్రటీస్ ప్రవర్తన వాళ్లకు వింతగా అనిపించింది. శిష్యులు గురువుగారూ ఇక గంటలో విషపాత్ర మీచేతికి వస్తుంది. అది తాగి మీరు ఈలోకాన్ని వదిలిపెట్టి వెళ్ళబోతున్నారు. కానీ ఇప్పుడు మీరు లైర్ వాద్యంమీద ప్రాక్టీసు చేసి పాట నేర్చుకున్నారు? ఏమిటిది? అని కన్నీళ్ళ పర్యంతం అయ్యారు. సోక్రటీస్ నవ్వి జీవితమంటే నేర్చుకోవడం, మరణం గురించి ఆలోచించడం కాదు. నేను నువ్వు ఇక్కడున్న అందరం ఎప్పుడో ఒకప్పుడు చనిపోతాం. కానీ జీవించిన అన్నినాళ్ళు ప్రతిక్షణం విలువైందే. ఎప్పటికప్పుడు తెలియంది తెలుసుకోవడం లోనే ఆనందముంది. గంటక్రితం నాకాపాట తెలీదు. ఇప్పుడు నేర్చుకున్నాను. ఇంకా నాజీవితంలో గంటసమయం ఉంది. అంటే ఇప్పటికీ నేర్చుకోవడానికి నాకు అవకాశముంది" అన్నాడు. శిష్యుల నోట్లో మాట రాలేదు.ఎంతటి గొప్ప ఆలోచన యిది!

## ఆలయాల్లో మూలవిరాట్

మంత్రాలయం మార్చి20 పల్లె వెలుగు భూమిలో ఎక్కడైయితే విద్యుత్ తరంగాలు, అయస్కాంత తరంగాలు కలుస్తాయో అక్కడ మూల విరాట్ ఉంటుంది. ప్రతిషి'ంచే ముందు రాగి రేకులను కాల్చి ఉంచుతారు. అవి ఈతరంగాలకు ప్రేరకాలుగా పని చేస్తాయి. 2.ప్రదక్షిణ : మనం గుడి చుట్టు గడియారం రీతోలో తిరిగినపుడు ఆతరంగాల శక్తి మన దేహానికి వస్తుంది. గుడిలోనే దేవుడు వుంటాడా అనేది ఒక వాదన. ఎక్కడైన వుంటాడు కాని ఈ దేవాలయ దర్శనం అందుకు పెట్టారు. పుణ్యక్షేత్రాలు వైధిక సాంప్రదాయాల మీద ఆధారపడి వుంటాయి. యివి మనశరీరం లోని షట్ చక్రాలను ప్రభావితం చేస్తాయి. 3.ఆభరణాలతో దర్శనం : ఆడవారిని మగవారిని నగలు వేసుకుని గుడికి వెళ్ళమనేది మన సంపదను చూపించ డానికి కాదు.. బంగారం వంటివి ఈ తరంగాలను బాగా గ్రహిస్తాయని. 4.కొబ్బరి కాయ : ఇది స్వఛతకు గుర్తు. పైటెంక మన అహంకారాన్ని. దాన్ని పగలగొడితే వచ్చే కొబ్బరి మన కల్మషం లేని మనసును, అవతలి వారి ప్రేమ కొబ్బరి నీళ్ళంత తియ్యగా ఉంటాయి అనడానికి సంకేతం. 5.మంత్రాలు : ఉదాహరణకు మనం ఒక ఫోన్ నెంబర్ గుర్తుంచుకోవాలి అంటే 96.. 26.. అలా ఒక పద్ధతిలో అమరుస్తాం. అంటే మనకి తెలియకుండానే న్యూరాన్స్ ని ఆక్టివేట్ చేసి డేటాని దాస్తున్నాం. అదే విధంగా మంత్రోచ్ఛారణలు అక్షర నియమంతో ఒకలయను కల్గి నీవురోన్ లను ఉత్తేజ పరువస్తాయి. 6.గరగుడి:గరగుడి ద్వారం ఒక వైపుకు ఉండటం ఎన్నో ఔషధ గుణాలు. హారతి తీసుకునేటపుడు ఇలాఎన్నో.. పంచామ ృతంతో అభిషేకం చేసినవి తీర్థంగా ఇస్తారు.

## భగ భగ మండే ఎండలు ట్రాఫిక్ సింగ్నల్ వద్ద గ్రీన్ రూఫ్ లేక అల్లాడుతున్న జనాలు!



అనంతపురం మార్చ్ 22 పల్లె వెలుగు భగ భగ మండే ఎండలు, చాలా మందికి మండే ఎండలో నీసం, వచ్చినట్లు ఉంటుంది. కానీ ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర చాలా సేపు ఎండలో ఉండవలసిందే.కొంప దీసి ట్రాఫిక్ జామ్ అయ్యిందా, అంతే సంగతులు మునిసిపల్ అధికారులు పన్నులు వాసులు మీద చూపే శ్రద్ధ, గ్రీన్ రూఫ్ వేయించే దాని మీద ఎందుకు చూపరు? ఎందుకంటే ఖర్చుతో కూడుకున్న పని కదా? ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు నిద్ర మేల్కొని ప్రజల మౌనిక సదుపాయాలు గురించి శ్రద్ధ వహించాలి. లేకపోతే ఎవరో ఒక్కరు ఇద్దరు హరీ మనల్సందే.

## తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన ఆర్. డి.ఐ. గోపాల్



కళ్యాణ్ దుర్గం మార్చ్ 22 అనంతపురం జిల్లా పల్లె వెలుగు కుందుర్పి మండల కేంద్రంలో ఆర్డీఐ కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దారు ఎం.పీ.డీ. ఓ కార్యాలయం .ముందు రెవెన్యూ సమస్యలపై శుక్రవారం కార్యకర్తలు, ప్రజలు, రైతుల ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్. డి. ఐ.అధ్యక్షుడు గోపాల్ పలు రెవెన్యూ సమస్యల గురించి తాసిల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలుపరిష్కారం చేయకపోతే ధర్నా కార్యక్రమం మరింత ఉధ ృతం చేస్తామని పత్రికా ముఖంగా తెలియజేశారు.

## సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### మల్కాపురం టిడిపి నాయకులు వీరేశ్ యాదవ్



ఆదోని ప్రతినిధి, మార్చ్ 21,పల్లె వెలుగు : రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మల్కాపురం నుండి తనకు సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలని మల్కాపురం టిడిపి సీనియర్ నాయకులు వీరేశ్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలో ఉందని తమ యువ నాయకులు, తండ్రికి తగ్గ తనయుడు ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వరరెడ్డి సహాయ సహకారాలతో గ్రామాన్ని మరింత అభివ ృద్ధి చేస్తానని పేర్కొన్నారు. గతంలో కూడా తాను అధికారం లేనప్పుడు కూడా గ్రామంలో ఎంపీటీసీగా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేయడం జరిగింది. ఎమ్మెల్యే సహాయంతో గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీరు తదితర సమస్యలన్నిటిని కూడా దగ్గరుండి పరిష్కారమే ధ్యేయంగా ముందుకు పోతానని కావున ప్రజలు వచ్చే ఎన్నికల్లో తనకు సర్పంచ్ గా అవకాశం ఇచ్చి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరుకోవడం జరిగింది. గ్రామంలో కూడా ప్రజలు ఈసారి వీరేశ్ యాదవ్ కు అవకాశం ఇవ్వాలని పలువురు కూడా ఇప్పటికే ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకెళ్లినట్లు కూడా సమాచారం ఏదిఏమైనాప్పటికీ వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో వీరేష్ యాదవ్ ఘనవిజయం సాధించాలని గ్రామంలో ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## రైలు కింద పడి యువకుడు మృతి



తాటిచెర్ల అనంతపురం జిల్లా మార్చ్ 22 పల్లె వెలుగు అనంతపురం జిల్లా తాడిచెర్ల సమీపంలో శు క్రవారం రాత్రి ఓ యువకుడు రైలు కింద పడిప్రాణాలు కోల్పో యాడు. రైల్వే పోలీసులు మ ృతుడిని సోమల దొడ్డి గ్రామానికి చెందిన 28 ఏళ్ల అశోక్ కుమార్ గా గుర్తించారు. డిగ్రీ వరకు చదివిన ఇతడు ఆరోగ్య సమస్యలతో మానసిక ఒత్తిడికి గురయ్యాడు. శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు రైలు పట్టా లపై ప్రాణాలు పోలీసులు తెలిపారు. కేసును నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కరువు జిల్లాకు ప్రత్యేక నిధులను మంజూరు చేయాలని విజ్ఞప్తి :ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ

అనంతపురం మార్చి 22 పల్లె వెలుగు పార్లమెంట్లో జలశక్తి మంత్రిత్వ శాఖకు మంజూరైన నిధులపై జరిగిన చర్చలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. మన శు క్రవారం మాట్లాడా రు. అనంతపురం జిల్లా ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో రెండవ వర్షపాతం నమోదయ్యే ప్రాంతంగా అనంతపురం ఉండడం ఇక్కడి రైతులు నీటి కొరత తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుకే ఈ ప్రాంతాభివ ృద్ధికి అంత ప్రత్యేక తాతన్యత అవసరమని విజ్ఞప్తి చేశారు.



## వరల్డ్ వాటర్ డే- రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి మణి



చిత్తూరు జిల్లా, బ్యూరో ( పల్లె వెలుగు) మార్చి 22 కుప్పం మండలం చెక్కునత్తం పంచాయితీ అడవి ములకలపల్లి గ్రామంలో వరల్డ్ వాటర్ డే సందర్భంగా ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రైతులకు నీటి నిల్వకుంట త్రవ్వకానికి రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు వరల్డ్ వాటర్ డే సందర్భంగా ఈ కార్యక్రమం జరిగిందన్నారు. అనంతరం రైతులకు నీటి సమస్య లేకుండా టిడిపి ప్రభుత్వం తగు జాగ్రత్త తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మునిరత్నం, తిమ్మప్ప, రాము, ఏపీ ఓ జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్ వినోద్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లోనే చోరీ కేసు ఛేదించిన తాడిపత్రి పోలీసులు



తాడిపత్రి అనంతపురం జిల్లా మార్చ్ 22పల్లె వెలుగు తాడపత్రి మండలం బందర్ పల్లి లో చోరీ కేసును 24 గంటల్లోనే పోలీసులు ఛేదించారు. చిన్న భాష అనే వ్యక్తి జల్సాలకు అలవాటు పడి లోన్ యాప్ లో రుణం తీసుకొని చెల్లించలేక షేక్ హనీఫ్ ఇంట్లో 6.4 తులాల బంగారం చోరీ చేసి కీర్తన ఫైనాన్స్లో తాకట్టు పెట్టాడు. గంగాధర్ రెడ్డి అతని వద్ద నుంచి రూ 4 లక్షలు స్వాధీనం చేసుకొని చేసుకొని ఫైనాన్స్ కట్టి బంగారం నీకు ఎవరు చేశారు. అతడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## కేఇసిలో ఘనంగా సాంప్రదాయ దినోత్సవం

చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు మార్చి 22: కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో సాంప్రదాయ దినోత్సవము శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీఎన్ విద్య సంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ... సాంప్రదాయ దినో త్సవం అనేది సంస్కృతులు, సాంప్రదాయాల వైవిధ్యం కోసం జరుపుకునే రోజు అని పేర్కొన్నారు. ఇది యువతరానికి వారి సొంత సంస్క ృతి చరిత్ర పట్ల ప్రేమ గౌరవం పునరుద్ధరిం చడానికి వీలు కల్పిస్తుందన్నారు. కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రోజు మాట్లాడుతూ... సాంప్రదాయక దినోత్సవం వివిధ ప్రాంతాల దారిద్రక వారసత్వం, నాగరికత, కళ లు వంటి సంస్క ృతిపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి, వాటిని పరిశీలించడానికి సహాయపడు తుందన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి విభిన్న సంస్క ృతులు ప్రతిబింబించేలా వస్త్రధా రణతో కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీఈఓ సాగర్ రాజ్, వైస్ ప్రిన్సిపల్ భాస్కరన్, వివిధ విభాగా ధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## మక్కాజి పల్లి రైల్వే స్టేషన్ వద్ద గూడ్స్ రైలు పట్టాలు తప్పింది

మక్కాజి పల్లి( శ్రీ సత్య సాయి జిల్లా ) మార్చి 22 పల్లె వెలుగు శ్రీ సత్య సాయి జిల్లాలో పెనుగొండ మండలం లోని మక్కాజి పల్లి వద్ద గూడ్స్ రైలు పట్టాలు తప్పిన ఘటన శనివారం వెలుగు చూసింది. బెంగళూరు నుంచి ధర్మారం పోతున్న గూడ్స్ రైలు మక్కాజి పల్లి ట్రాక్ చేంజింగ్ పాయింట్ సమీపంలో పట్టాలు తప్పినట్లు తెలుస్తోంది. దీంతో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. రైలు పట్టాల సామాగ్ర దించేసి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరగగా, అధికారులు ఆ మార్గం లో వెళ్లే రైళ్ల రాకపోకల పునరుద్ధరణ పనులు చేపట్టారు.



# ఆక్రమణదారుల చెరలో రాజుపాలెం కొత్త చెరువు అలుగు..






## ప్రేక్షక పాత్రలో ఇరిగేషన్ అధికారులు.

**మర్రిపాడు మార్చి 22 పల్లె వెలుగు :** మర్రిపాడు మండలం లో నెల్లూరు ముంబై జాతీయ రహదారి ని అనుకోని ఉండే చుంచులూరు రాజుపాలెం జాతీయ రహదారిపై భూముల ధరలకు రెక్కలు రావడంతో అక్రమార్కుల కన్ను ప్రభుత్వ భూములపై పడింది చోటు కనిపిస్తే అడుగుచాలు.. కబ్జాదారులు కాజేస్తున్నారు లేదా ఆక్రమించి నిర్మాణం చేపట్టేస్తున్నారు. అడ్డు చెప్పాల్సిన అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తుంటే అడ్డుపడాల్సిన పాలకులు ప్రోత్సాహం అందిస్తూ కబ్జాలకు కారణంగా మారుతున్నారు ఎవరైనా ప్రశ్నిస్తే.. మాకు రాజకీయ నాయకులు, అధికారుల అండదండలు ఉన్నాయంటూచెప్పుకొస్తున్నారు. పట్టా ఉందంటు నిర్మాణాలకు పర్మిషన్స్ లేకుండానే అది కాలువ గట్టుయైన ఖరీదైన రోడ్డైనాచెరువు అలుగైన దర్జాగా కాలర్ ఎగరేసుకుంటూ.. కబ్జా చేస్తూ పొలాలు సాగుచేస్తూ కుదిరితే ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు జాతీయరహదారి పై జరుగుతున్న అనధికారిక నిర్మాణాల వైపు ఇరిగేషన్ అధికారులు గాని, సచివాలయ సిబ్బంది గానీ ప్రశ్నించడం మానేశారు. మాకెందుకులే అని అనుకోవడం తప్ప అడ్డుకోవడం మానేశారు. ఇటువంటి అన్యాయాలపై అధికారులు ప్రశ్నించడం గాని ఖండించడం గాని లేదని ప్రజల్లో విమర్శలు వెళువేతుతున్నాయి ఇటీవల రాజుపాలెం సమీపంలో జాతీయ రహదారిని అనుకోని ఉన్న కొత్త చెరువు అలుగును ఆక్రమించి చదును చేసి లేఅవుట్లకు పన్నాగాం వేస్తున్నారు ఏకంగా అలుగు గట్టుపైన ఓ ప్రబుద్ధుడు నిర్మాణం చేపట్టారు ఎవరైనా అడిగితె పొలం కొనుగోలు చేశామని తప్పుడు డాక్యుమెంట్లు స ృష్టించినట్లు బోగట్టా! చెరువు కట్టకు అనుకొని ఉన్న పొలానికి పట్టా ఇస్తే కట్ట మరమ్మతులు ఎలా నిర్వహిస్తారో అన్న సందేహం ప్రజల్లో కలుగుతుంది.అలుగుకు చెక్ డ్యామ్ కట్టి ఉండటం గమనార్హం.ఇరిగేషన్ అధికారులు పట్టించుకోని ఈ విషయంపై సమర్థ పాలన సాగిస్తున్న జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అక్రమంగా అక్రమణకు గురిచేస్తున్న చెరువు అలుగును అక్రమార్కుల చేరనుంచి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశానికి పిలుపు: రాష్ట్ర అధ్యక్షులునరేంద్ర




**అనంతపురం మార్చ్ 22 పల్లె వెలుగు** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆదివారం నిర్వహించబోతున్న అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని, పీ.ఎస్.యూ. రాష్ట్ర అధ్యక్షుడు నరేంద్ర పిలుపునిచ్చారు. ఉదయం ప్రెస్ క్లబ్ లో విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సాగునీరు విభజన హామీల చట్టాల అమలు చేయాలన్నారు. ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కూటమి ప్రభుత్వానికి వారు డిమాండ్ చేశారు.

# కర్నాటకలో చాలా ప్రసిద్ధ దేవాలయాలు ఉన్నాయి.



**మంత్రాలయం మార్చి22 పల్లె వెలుగు (ప్రతినిధి)**
అన్ని దేవాలయాల వివరాలు గూగుల్లో దొరుకుతున్నాయి. ఇక్కడ, నేను కరా?టకలో పురాతన ఆలయం గురించి వ్రాయాలనుకుంటున్నాను. కరా?టకలోని పురాతన ఆలయం బనవాసి అనే నగరంలో ఉంది. బనవాసి కదంబరాజ్యానికి రాజధాని. కదంబులు మొదటి కన్నడ సామ్రాజ్యం. వారు కన్నడను అధికారిక భాషగా చేసారు మరియు పరిపాలనలో కన్నడను ఉపయోగించడం ప్రారంభించారు. బనవాసి కన్నడ ప్రాంతానికి మొదటి రాజధాని. ఆలయం పేరు మధుకేశ్వర దేవాలయం. ఇది ఉత్తర కన్నడ జిల్లాలోని, శిరసిమండలం బనవాసిలో ఉంది. ఇది కరా?టకలో చాల పురాతన మైన దేవాలయం, ఈఊరు బనవాసి కూడా చాలపాత ఊరు. ఇదికన్నడ రాష్ట్ర ప్రప్రథమ రాజధాని. మధుకేశ్వర దేవాలయం బనావాసిని పురాతన కాలంలో వైజయంతిపుర అని కూడా పిలుస్తారు. హువాన్ త్సాంగ్ మరియు అల్బెరుని తమ రచనలలో ఈస్థలాన్ని పేర్కొన్నారు. కన్నడకవి పంపా ఇక్కడ నివసించారు. కదంబ రాజవంశం క్రీ.శ 345 నుండి పాలన ప్రారంభించారు. వారు మధుకేశ్వరను తమ కుల దేవతగా భావించారు, కాబట్టి ఈఆలయం 3 వ శతాబ్దానికి పూర్వం.దీన్ని మొదట శాతవాహనులు నిర్మించారు, కదంబులు దీనిని అభివ ృద్ధి చేశారు మరియు తరువాత చాళుక్యులు మరియు హొయసలు విస్తరించారు. ఇది శివాలయం. ఇక్కడ లింగా తేనె రంగులో ఉంది, అందుకే మధుకేశ్వర అని పేరు,మధు అంటే కన్నడ మరియు సంస్క ృతంలో తేనె అని అర్థం. ఈఆలయంలో మహిషాసుర మర్దిని, గణేశ, నంది విగ్రహం, మరియు అలంకరించిన శిఖర ఉన్నాయి. ఈప్రాంగణంలో కనిపించే ఇతర ఆలయాలు పార్వతి, వీరభద్రేశ్వర, నరసింహ మరియు బసవ లింగేశ్వర. ఆలయంలో నాగ శిల్పాలు కూడా ఉన్నాయి.



బ్రాహ్మి లిపిలో ప్రాక ృతంలో శాసనం ఉంది. న ృత్య మండపంలో ఒక నంది విగ్రహం ఉంది. ఇది సుమారు 7అడుగుల భారీగా ఉంటుంది మరియు ఇది ఎడమ కన్నుతో శివుడిని మరియు కుడి కన్నుతో పార్వతిని కనిపించే విధంగా ఉంచబడింది. పంపా కవికి బనవాసి అంటే చాలా ఇష్టం. బనవాసి గురించి పంప రాసిన పద్యం నుండి ఒక పారా. కన్నడలోమరదుంబి యాగి మేణ్ కోగిలెయాగి పుట్టువుదు నందనదొళ్ వనవాసి దేశదొళ్ అర్థం:మానవుడిగా కాకపోతే, బనవాసి అని తోటలో తేనెటీగ లేదా కోకిలలాగా పుట్టాలి.

# ప్రపంచ వారసత్వ గుహలు ఎల్లోరా గుహలు





**మంత్రాలయం మార్చి22, పల్లె వెలుగు (ప్రతినిధి)** పురాతన కళాత్మకతపై మీ అవగాహనను దాని ప్రధాన భాగంలో కదిలించమని వాగ్దానం చేసే యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన ఎల్లోరా గుహల ప్రవేశ ద్వారం ద్వారా ఎగిరిపోవడానికి సిద్ధంగా ఉండండి. భారత దేశంలోని మహారాష్ట్రలో ఉన్న ఈఅదుతేమైన గుహలు క్రీ.శ 6వ మరియు 10వ శతాబ్దాల మధ్య క్లిఫ్ సైడ్ నుండి చాలా బాధపడుతున్నాయి, ఇది మానవ చాతుర్యం యొక్క ఆశ్చర్యకరమైన ఘనతను ప్రదర్శించింది. హిందూ, బౌద్ధ మరియు జైన్ స్మారక చిహ్నాలు ఒకే పైకప్పు క్రింద పక్కపక్కనే ఉండవచ్చని మీకు తెలియదు. ఆలయాలు, మఠాలు మరియు శిల్పాల వివరాలు మరియు స్మారక స్థాయి స్థాయి దవడ-పడటానికి తక్కువ కాదు. తీవ్రంగా, ఈపురాతన చేతివ ృత్తులవారు ఈ రాక్-కట్ మాస్టర్ పీస్లలో ప్రేరణ హస్తకళను ఎలా విరమించు కున్నారో మీరు ఎప్పుడైనా ఆలోచించడం మానేశారా? వారి మేధావిని ఆశ్చర్య పరిచేందుకు మరియు స ృ జనాత్మకత నిజంగా ఎలా ఉంటుందో మా ఆధునిక అవగాహనలను ప్రశ్నించ డానికి ఇది చాలా సమయం.

# నగరంలో పన్ను వసూళ్లకు ప్రత్యేక కౌంటర్లు

**ముఖ్యమైన మూడు ప్రాంతాల్లో ఏర్పాటు**
**ఆదివారం సైతం కౌంటర్లు తెరిచే ఉంటాయి**
**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**



**కర్నూలు పల్లె వెలుగు .....** నగరపాలక సంస్థకు సంబంధించి ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలను ప్రజలు సులువుగా చెల్లించేందుకు నగరంలోని ముఖ్యమైన మూడు ప్రాంతాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ యస్.రవీంద్ర బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31వ తేదీతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగుస్తుందని, ఇప్పటికే క్షేత్రస్థాయిలో సిబ్బంది విస్తృతంగా తిరుగుతూ, పన్ను వసూళ్లను వేగవంతం చేసినట్లు వెల్లడించారు. నగరపాలక కార్యాలయంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పన్ను వసూలు కేంద్రాలు ఆదివారం సైతం తెరిచే ఉంటాయని, ప్రత్యేక కౌంటర్లలో ఉదయం 7 నుండి రాత్రి 7 లోపు ప్రజలు తమ పన్నులను చెల్లించవచ్చన్నారు. అదేవిధంగా ప్రజలు ఇంటి నుంచే డిజిటల్ ప్లాట్‌ఫాంలలో పన్నులను చెల్లించవచ్చని, వాట్సాప్ నెంబర్ 9552300009, పురసేవ యాప్, వెబ్‌సైట్ %ఫ్ట్రజూం://ఎఎఖ.ఖజూ.స్రశీజ.అఅ/వఅ/జూజూఖఎవతం % లలో ఏదైనా ఒక పద్ధతిలో పన్నులను చెల్లించవచ్చని కమిషనర్ సూచించారు. ఒకవేళ నగదు రూపంలో చెల్లించాలనుకుంటే స్థానిక సచివాలయం, మీ సేవ, ఆన్‌లైన్ కేంద్రాలు, వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలలో లేదా నగరపాలక సంస్థ కార్యాలయంలో పన్నులు చెల్లించవచ్చని సూచించారు.

**ప్రత్యేక కౌంటర్లు ఇక్కడే:** 1. కల్లూరు వార్డు కార్యాలయం – 85వ సచివాలయం 2. జె.యన్.ఆర్. నగర్ (సి.క్యాంపు) – 62వ సచివాలయం 3. బాలాజీ నగర్ – 104వ సచివాలయం

# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని ఆప్కాస్ లో చేర్చి జీతాలు చెల్లించాలి- సీఐటీయు.

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య**



**బేతంచెర్ల మార్చి 22 పల్లె వెలుగు** నగర పంచాయతీలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను అప్కాస్ లో చేర్చి జీతాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం మధు శేఖర్ కోరారు. బేతంచర్ల నగర పంచాయితి లో వెంకటేశ్వర్లు దాదాపు ఆరు సంవత్సరాల నుండి 9వేల రూపాయలతో విధులు నిర్వహిస్తున్న, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు వేతనాలు చాలక కుటుంబ పోషణ భారమై చాలా ఇబ్బందులు పడుతున్నారని కమిషనర్ హరిప్రసాద్ కు తెలియజేసి వినతిపత్రం ఇచ్చారు. నగర పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులతో పాటు అన్ని విధాలుగా పనిచేస్తున్న కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులు సా టి కార్మికులతో పాటు సమానంగా పనిచేస్తున్నారు అయితే వారికి ఇచ్చే జీతం వీరికి ఇచ్చే జీతం చాలా వ్యత్యాసం ఉన్నందున కుటుంబ పోషణ చాలా భారమైందని అందుకు సంబంధిత అధికారులు స్పందించి బేతంచర్ల నగర పంచాయతీలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కింద పని చేసే కార్మికులను అప్కాసులో చేర్చిలు చెల్లించి సాటి కార్మికులతో సమానంగా జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే ఈ మధ్యకాలంలో విధులు నిర్వహిస్తూ మరణించిన పద్మావతి, రుద్రవరం మేరమ్మ ల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని వారు కోరారు.స్పందించిన కమిషనర్ హరిప్రసాద్ సాధ్యమైనంత వరకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుగ్గానపల్లి బాలతిమ్మయ్య, తప్పెట శేఖర్, నాగమద్దమ్మ, వెంకటేశ్వర్లు, నిర్మల, సంజీవ రాయుడు, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూల్ రేంజ్ డీఐజీ , కర్నూలు జిల్లా ఎస్పీ.



**కర్నూలు పల్లె వెలుగు** ....గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కర్నూలు జిల్లా, ఓర్వకల్లు మండలం, పూడి చెర్ల గ్రామ పరిధిలో ఉన్న ఒక రైతు పొలంలో ఫారం పాండ్ కు భూమి పూజ చేసి, బహిరంగ సభలో పాల్గొనేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా శనివారం కర్నూలు ఎయిర్పోర్టులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ని కర్నూల్ రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ , కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేశారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల ను , భద్రతను కర్నూల్ రేంజ్ డీఐజీ , జిల్లా ఎస్పీ పరిశీలించారు.



# మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణారెడ్డి సేవలు చిరస్మరణీయం

**అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ నరసమ్మ**

**కర్నూలు పల్లె వెలుగు** ....ఇటీవల మరణించిన మాజీ ప్రిన్సిపల్ కార్డియాలజీ విభాగపు అధిపతి కీ.శే.డాక్టర్ టి రామక ృషా?రెడ్డి సంతాప సభ ఓల్డ్ సి ఎల్ జి యందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కార్డియాలజీ విభాగంలో సార్ సేవలు చిరస్మరణీయమని కార్డియాలజీలో మొదటిసారిగా ఐసీయూ విభాగాన్ని ఏర్పరచారని అధునాతన చికిత్సలు నిర్వహించారని కొనియాడారు. రిటైర్డ్ ప్రిన్సిపల్ %డ% ప్రొఫెసర్ డాక్టర్.చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్డియాలజీ విభాగానికి పెద్దలు మాజీ ప్రిన్సిపాల్ రామక ృషా?రెడ్డి సేవలు ఎప్పటికీ మరువలేమని వారి ద్వారా ఎంతోమంది వైద్య మేళకువలు నేర్చుకున్నారని అందులో తాను ఒకడి నని గుర్తు చేసుకున్నారు. కార్డియాలజీ విభాగానికి రామక ృషా?రెడ్డి వల్ల ఎన్నో అధునాతన సౌకర్యాలు కల్పించబడ్డాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కీ . శే. డాక్టర్ రామకృషా?రెడ్డి కుమారుడు డాక్టర్ విజయక ృష? రెడ్డి తనతండ్రి పేరు మీద కార్డియాలజీ విభాగంలో బెస్ట్ అవుట్ గోయింగ్ పిజికి గోల్డ్ మెడల్ అందిస్తామని ఆ విభాగానికి 30 కాట్స్ అందజేస్తామని తెలిపారు. అనంతరం ఇటీవల మరణించిన వైద్య విద్యార్థిని రమ్య తేజ కు సంతాపం ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సాయి సుధీర్, వివిధ విభాగాధిపతులు, డాక్టర్ శ్రీనివాసులు డాక్టర్ లక్ష్మి బాయి, డా .రాధారాణి,డా. రాంశివ నాయక్, డా.శ్రీనివాసులు, డిప్యూటీ సూపరెండెంట్ డాక్టర్ శ్రీరాములు, డా . దమ్మమ్ శ్రీనివాసులు వివిధ విభాగాల ప్రొఫెసర్లు అసిస్టెంట్లు అసోసియేట్లు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.




# తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల భారీ వర్షాలు

**అనంతపురం మార్చి 22 పల్లె వెలుగు** తెలుగు రాష్ట్రాలలో శుక్రవారం నుంచి కొన్ని ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. క్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా కదిరి, తనకల్లులో శనివారం మధ్యాహ్నం వడగళ్ల వాన కురిసింది. నంద్యాల, శ్రీశైలం, కర్నూలు జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాతావరణం కొంతమేరకు చల్లబడింది.



# ఉప ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం







**కర్నూలు పల్లె వెలుగు** .....కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ లో ఘన స్వాగతం లభించింది. శనివారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో ఫాం పాండ్ నిర్మాణ పనులను ప్రారంభించేందుకు జిల్లాకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రికి ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ లో అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు...నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, నందికొట్కూరు ఎమ్మెల్యే జయ సూర్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, టీటీడీ సభ్యులు మల్లెల రాజశేఖర్, డిఏఫ్ఓ శ్యామల, నందికొట్కూర్ ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పూడిచెర్ల లో ఫారం పాండ్ నిర్మాణ పనులను ప్రారంభించి, బహిరంగసభలో పాల్గొన్న అనంతరం ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ నుండి మధ్యాహ్నం 12.56 గంటలకు ఉపముఖ్యమంత్రి బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే జయ సూర్య తదితరులు సాదర వీడ్కోలు పలికారు.

## రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడమే కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం



**కర్నూలు పల్లె వెలుగు** ....పాణ్యం ఎంఎల్ఏ గౌరు చరిత మాట్లాడుతూ రాష్ట్రం బాగుండాలి అని రాష్ట్ర భవిష్యత్ కోసం డిప్యూటీ సీఎం జత కట్టడం వల్ల గతంలో ఎన్నడు లేని విధంగా 164 సీట్లు కైవసం చేసుకొని కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్నారు...రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడమే కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు..2014 సంవత్సరంలో జరిగిన రాష్ట్ర విభజన కంటే గత ప్రభుత్వ పాలనలో మరింతగా నష్టపోవడం జరిగిందన్నారు.. మన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చే దిశగా, సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతూ ఉందన్నారు... గ్రామాలు అభివ ృద్ధి చెందితేనే రాష్ట్రం అభివ ృద్ధి చెందుతుందన్నారు..మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 13 వేల 326 గ్రామపంచాయతీలో గ్రామసభలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.. దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా ఒకే రోజు ఇన్ని గ్రామ సభలు జరిపిన దాఖలా లేదని, ఇదొక రికార్డు అని ఆమె తెలిపారు.. గ్రామానికి కావాల్సిన మౌలిక సదుపాయాలను చేసేందుకు గ్రామసభలో తీర్మానాలు చేసుకోవడం జరిగిందన్నారు.. గత ప్రభుత్వ హయాం లో స్థానిక సంస్థలు నిర్వీర్యం అయ్యాయని, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.1452 కోట్లు విడుదల చేసి గ్రామాల్లో తాగునీరు, స్ట్రీట్ లైటింగ్, శానిటేషన్ కోసం నిధులను కేటాయించడం జరిగిందన్నారు.. అదే విధంగా పల్లె పండుగ కార్యక్రమం ద్వారా 4 వేల 500 కోట్ల రూపాయలతో ఎన్ఆర్ఈజీఎస్ కింద కేంద్ర ప్రభుత్వ నిధుల సహకారంతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు.. సీసీ రోడ్ల నిర్మాణాలకు పాణ్యం నియోజకవర్గంలో 4 మండలాల్లో రూ.16 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు.. అంతేకాకుండా ఈ సీసి రోడ్ల నిర్మాణంలో రాష్ట్రంలో కర్నూలు జిల్లా ప్రథమ స్థానంలో ఉంటే పాణ్యం నియోజకవర్గ%శీ% కర్నూలు జిల్లాలో ప్రథమ స్థానంలో ఉందని చెప్పడానికి సంతోషంగా ఉందన్నారు... 2014- 19లో కేంద్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి తాగునీరు ఇవ్వాలన్న ఉద్దేశంతోనే జలజీవన్ కార్యక్రమాన్ని అమలు చేసిందని, గత ప్రభుత్వం లో కనీసం ఒక్క ఇంటికి నీళ్లు కూడా ఇవ్వలేకపోయిందన్నారు. సీఎం , డిప్యూటీ సీఎం కేంద్రంతో మాట్లాడి 3 ఏళ్లు ఈ పథకాన్ని ఎక్సటెన్షన్ చేయించి రూ. 85 వేల కోట్లతో ప్రతిపాదనలు కూడా పంపించారన్నారు.. రానున్న మూడు సంవత్సరాల్లో ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇచ్చి త్రాగునీటి సౌకర్యాన్ని కూడా కల్పిస్తామన్నారు.. గోకులం షెడ్లు అవసరం ఎక్కువగా ఉన్నందున పాణ్యం నియోజకవర్గంలో మరిన్ని మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రిని కోరారు.. ఓర్వకల్లు మండలాన్ని ముఖ్యమంత్రి ఇండస్ట్రియల్ హబ్ గా చేశారని, ఎన్నో పరిశ్రమలు తీసుకొని వచ్చారని, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి బడ్జెట్లోనే ఓర్వకల్లు మండలానికి 2 వేల 800 కోట్లు మంజూరు చేసిందన్నారు.. దీనివల్ల అన్ని పరిశ్రమల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు, అన్ని అవసరాలు తీర్చడానికి అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో ఇక్కడికి ఎన్నో పరిశ్రమలు వస్తాయని, వాటి ద్వారా ఇక్కడ చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తున్నందుకు తాము చాలా సంతోషిస్తున్నామన్నారు... ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రైతులు పొలాలకు వెళ్ళే రహదారులు కావాలని కోరుతున్నారని, వాటిని ఎన్ఆర్ఈజీఎస్ లో చేర్చాల్సిందిగా కోరారు... అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో కాంపౌండ్ వాల్స్ లేక చాలా ఇబ్బందికి గురవుతున్నారని, ఎన్ఆర్ఈజీఎస్ లో ఈ పనులను కూడా చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు..గ్రామాల్లో స్మశాన వాటికల నిర్మాణాలు కూడా ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు.. పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి ఓర్వకల్లు నుండి గుట్టపాడు కొంతలపాడు మీదుగా ఉప్పలపాడు రోడ్డు మంజూరు చేయాల్సిందిగా కోరారు.. ఎన్ హెచ్ 44 నుండి లక్ష్మీపురం నుండి పెద్దపాడు వరకు ఒక రహదారిని ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. ఎన్ హెచ్ 44 నుండి రసూల్ పేట మీదుగా వడ్లగండ్ల వరకు ఒక బ్రిడ్జి ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు.. ఉపాధి కూలీల వేతనాలు ఇంకా పెండింగ్ లో ఉన్నాయని, వేతనాలు త్వరితగతిన చెల్లించవలసిందిగా ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు.

## సంచార చికిత్స కార్యక్రమాన్ని తనిఖీ

### జిల్లా నోడల్ అధికారి డాక్టర్. రఘు



**ఓర్వకల్లు పల్లె వెలుగు** ....హుస్సేన పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తిప్పయపల్లె గ్రామం గ్రామపంచాయతీ కార్యాలయం నందు జరుగుచున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని జిల్లా నోడల్ అధికారి డాక్టర్. రఘుగారు పరిశీలించినారూ, అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ మరియు పిల్లలకు వ్యాదినిరోధక టీకాలు వ్యాధుల బారిన పడకుండా రక్షణ కల్పిస్తాయని, కాబట్టి తల్లులు తమ పిల్లలకు సమయానుసారంగా వ్యాదినిరోధక టీకాలు వంద శాతం ఇప్పించాలని తెలియచేసారు. దీనివలన భవిష్యత్తులో పిల్లలు ప్రాణంతక వ్యాదుల భారి నుండి రక్షణ కలుగుతుందని తెలిపారు. మీజిల్స్ రుబెల్లా ఎలిమినేషన్ కార్యక్రమము లో భాగంగా మీజిల్స్ రుబెల్లా ( %వీ=% ) వాక్సిన్ ను బిడ్డకు 9 మరియు 16 నెలల వయస్సు లో తప్పకుండా వేయించాలని వారు తెలియ చేసారు. గర్భిణీ స్త్రీ ఐరన్ మరియు కాల్షియం కలిగిన ఆహార పదార్థాలను ( పండ్లు , పాలు, ఆకు కూరలు , గ్రుడ్డు ) విరివిగా తీసుకోవడం వలన రక్తహీనత గురికాకుండా ఉంటారని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో వైద్యులు డాక్టర్.క ృష? బాయి ,సామాజిక ఆరోగ్య అధికారి సుమలత ,యశోద ఆరోగ్య కార్యకర్తల మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

## రామకుప్పం ఎమ్మార్వో గా కౌలేష్



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు మార్చి 22 :** కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం తహసిల్దార్ గా కౌలేష్ నియమితులయ్యారు. గతంలో ఇక్కడ పనిచేసిన కే. బాబును ఉన్నత అధికారులు వెదురుకుప్పానికి బదిలీ చేశారు. శాంతిపురం మండలంలో డీటీ గా విధులు నిర్వహిస్తున్న కౌలేశు రామకుప్పం తహసిల్దారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## రాబోయే (ఈదుల్ ఫితర్) నమాజ్ కోసం ఏర్పాట్లు చేయండి :నగర మేయర్ మొహమ్మద్ వాసీం



**అనంతపురం మార్చి 22 పల్లె వెలుగు** రాబోయే ఈదుల్ ఫితర్ నమాజ్ కోసం ఈద్గాల లలో పారిశుధ్య పనులను యుద్ధం ప్రతిపదికన పూర్తి చేయాలని మౌలిక సదుపాయాల కల్పన కు ప్రధ్యానత ఇస్తున్నామని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వాసీం అన్నారు.రంజాన్ పండగ ను ద ృష్టిలో ఉంచుకొని నగరం లో అన్ని ఈద్గాల వద్ద ముందుస్తూ శానిటేషన్, పారిశుధ్య పనులను చేపట్టాలని ఆయన అధికారులకు ఆదేశించారు.

# ప్రజలకు ఆర్థిక స్థిరత్వ కల్పన కూటమి ప్రభుత్వ లక్ష్యం



**రాష్ట్ర అభివ ృద్ధిపై సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం**

**ఉపాధి హామీ పనులతో అన్నదాతల కళ్లలో వెలుగు చూడాలి**

**గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది**

**కూటమి ప్రభుత్వం వ్యవస్థలను పటిష్టపరుస్తూ ముందుకు వెళ్తోంది**

**త్వరలో జిల్లాల్లో పర్యటనకు ప్రణాళికలు**

**కొణిదెల గ్రామంలో అభివ ృద్ధి పనులకు సొంత ట్రస్ట్ నుంచి రూ. 50 లక్షల నిధులు**

**కర్నూలు జిల్లా, పుడిచర్లలో ఫామ్ పాండ్స్ నిర్మాణానికి భూమి పూజ చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు**

**రాష్ట్రవ్యాప్తంగా లక్షా 55 వేల ఫామ్ పాండ్స్ నిర్మాణానికి శ్రీకారం**



'**కర్నూలు పల్లె వెలుగు** ....రాష్ట్ర అభివ ృద్ధికి సమగ్ర ప్రణాళికతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మా ప్రభుత్వంలో వ్యవస్థలను పటిష్ట పరుచుకుంటూ ముందుకు వెళ్తున్నామ'ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివ ృద్ధి శాఖమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తే.. కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో ప్రజలకు ఉపాధి కల్పించే దిశగా ఉపాధి హామీ పనులు ముందుకు తీసుకువెళ్తున్నామన్నారు. ప్రజలకు ఉపాధి, ఆర్థిక స్థిరత్వం కల్పించాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి ఉండబట్టే పల్లె పండుగ విజయవంతం అయ్యిందన్నారు. గ్రామాల్లో అభివ ృద్ధి అంటే రైతన్న బలపడాలి. ఉపాధి హామీ పనులతో అన్నదాతల జీవితాల్లో కొత్త వెలుగులు రావాలి. అదే కూటమి ప్రభుత్వ ఆశయం అన్నారు. త్వరలో నియోజకవర్గానికి రెండు రోజులు పర్యటించి సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తామన్నారు. కొణిదెల గ్రామ అభివ ృద్ధి కోసం సొంత ట్రస్ట్ నుంచి రూ. 50 లక్షలు ప్రకటించారు. శనివారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం, పుడిచెర్లలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ భూముల్లో సేద్యపు నీటి కుంటల(ఫామ్ పాండ్స్) నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షా 55 వేల ఫామ్ పాండ్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అధ్యక్ష్యతన నిర్వహించిన బహిరంగ సభను ఉద్దేశించి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ “గత ప్రభుత్వంలో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రాజకీయ ఉపాధి పథకంగా మార్చారు. అలాంటి వాటిని ఎదుర్కోవడానికి బలమైన అధికారులను ఏర్పాటు చేశాం. పల్లె పండుగ పనుల్లో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో ఉంది. కర్నూలు జిల్లాలో రూ.75 కోట్లతో 117 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లాలో 98 శాతం రోడ్ల నిర్మాణం పూర్తయ్యింది. రైతులు నీరు నిలవ చేసుకోగలిగితే సమస్య ఉండదు. వర్షాలు రాగానే పంట కుంటలు నిండేలా ప్రణాళికలు చేస్తాం. గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలను పటిష్టపరచిన పాపాన పోలేదు. వాటిని పూర్తిగా నిర్వీర్యం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ కింద సొంత గ్రామాల్లోనే పనులు కల్పించాం. ఉపాధి హామీ కింద ఇప్పటి వరకు రూ. 9,597 కోట్లు ఖర్చు చేశాం. ప్రజలకు ఉపాధి, ఆర్థిక స్థిరత్వం కల్పించాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యం.

**గత ప్రభుత్వంలో లబ్దిదారులు ఎవరో కూడా తెలియకుండా చేశారు** ఈ రోజు జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఎకరం 30 సెంట్ల నేలలో 6 సెంట్లలో చెరువు, రెండు సెంట్లలో గట్టు ఉండే విధంగా నిర్మిస్తున్నాం. గత ప్రభుత్వంలో ఎవరు లబ్దిదారులో కూడా తెలియనంతగా అవకతవకలకు పాల్పడ్డారు. ఈ రోజు పుడిచర్ల గ్రామానికి చెందిన రైతు శ్రీ సూర రాజన్నకు చెందిన భూమిలో ఫామ్ పాండ్ కి భూమి పూజ చేశాం. ఈ పథకం ద్వారా ఉపాధి కూలీలు లబ్ది పొందుతున్నార. గ్రామాల్లో పనులు లేక నలిగిపోతున్నవారికి ఉపాధి కల్పించేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ పథకానికి కావాల్సిన అర్హత కష్టపడి పని చేయడమే.

**రాయలసీమను రతనాలసీమగా మార్చడమే కూటమి లక్ష్యం** రాయలసీమలో నేల స్వభావాన్ని బట్టి ఇక్కడ నీటికి కటకట ఉంటుంది. వర్షం వచ్చినా నీటిని నిల్వ చేసుకునే పరిస్థితి లేదు. శ్రీ క ృష? దేవరాయలవారి హయాం మాదిరి రాయలసీమ రతనాలసీమ కావాలి. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. సీమకు పెద్ద పెద్ద ప్రాజెక్టులు వచ్చేలోపు రైతుల సౌలభ్యం కోసం ఫామ్ పాండ్స్ నిర్మిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా లక్షా 55 వేల పాండ్లు మే నెలాఖరు లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మొత్తం పాండ్లు పూర్తయితే ఒక టీఎంసీ నీటి నిల్వకు అవకాశం ఉంటుంది. రైతులంతా బాగుండాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పంట పొలాల్లో సేద్యపు నీటి కుంటల ఏర్పాటును ముందుకు తీసుకువెళ్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఒకే రోజు 13, 326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించాం.

శ్రీ చంద్రబాబు నాయుడు గారి అనుభవాన్ని ప్రేరణగా తీసుకుని ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించడంతో పాటు అభివ ృద్ధి పనుల జాబితా తీసుకోవడం ద్వారా ప్రపంచ రికార్డు స ృష్టించాం. గ్రామ పంచాయతీల్లో గత ప్రభుత్వ హయాంలో జాతీయ దినోత్సవాల సమయంలో జెండా పండుగ చేయడానికి రూ. 100 నుంచి రూ. 250 వరకు ఖర్చు చేస్తే.. కూటమి ప్రభుత్వం ఆ ఖర్చుని రూ. 10 వేల నుంచి 25 వేలకు పెంచింది. పంచాయతీరాజ్ శాఖలో సమర్ధవంతమైన పాలన అందించేందుకు పునర్నియామకాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నరేగా నిధుల ద్వారా గ్రామాల్లో 97.44 మంది ఉపాధి కూలీలకు వారి గ్రామాల్లోనే ఉపాధి అందించాం. రూ. 6 వేల కోట్లు నేరుగా కూలీలకు అందించి ఉపాధితోపాటు ఆర్థిక స్థిరత్వం కల్పించే దిశగా అడుగు ముందుకు వేశాం. గత ప్రభుత్వంలో ఐదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మిస్తే.. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన 8 నెలల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల కిలోమీటర్లకు పైగా సీసీ రోడ్లు నిర్మించాం. వంద మందికి పైగా నివసిస్తున్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యాలు కల్పించాం. డోలీ మోతలు లేని గిరిజన గ్రామాలు చూడాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి సహకారంతో జన్మన్ పథకం కింద విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులకు నిధులు కేటాయించాం. ఎంపీడీవోల సమస్యలు మా ద ృష్టికి తెచ్చారు మీ సమస్య పరిష్కారం వెతుకుతాం. పంచాయతీ సెక్రటరీ అసోసియేషన్.. గ్రామ సచివాలయం, ఇంజినీరింగ్ అసోసియేషన్ సమస్యలకు పరిష్కారం వెతుకుతాం. వాల్మీకి బోయ సంక్షేమ సంఘం నుంచి అర్జీ వచ్చింది. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉంది. ముఖ్యమంత్రి గారితోనూ, కేబినెట్లోనూ మీ సమస్యపై మాట్లాడుతాను. రెడ్డి సంఘం నాయకులు కర్నూలు విమానాశ్రయానికి స్వతంత్ర సమరయోధులు శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి పేరు ప్రతిపాదించారు. దాన్ని ముందుకు తీసుకువెళ్తాం. నేను కులాలు మతాల గురించి మాట్లాడితే చాలా మందికి ఇబ్బందిగా ఉంటుంది. నేను ధర్మాన్ని మాత్రం బలంగా పాటిస్తాను. నా స్వధర్మాన్ని పాటిస్తాను. అన్ని ధర్మాలను గౌరవిస్తాను. గాజుల బలిజలు బీసీ డి లో చేర్చమని అడిగారు. మీకు న్యాయం జరిగేలా క ృషి చేస్తాను. బుడగ జంగాలకి స్వతంత్ర్య అనంతరం కుల ధ ృవీకరణ కూడా లేకుండాపోయింది. వారికి న్యాయం చేస్తాం అన్ని గ్రామాల అభివ ృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి స్థానిక శాసనసభ్యుల కోరిక మేరకు అభివ ృద్ధి పనులు ముందుకు తీసుకువెళ్తాం. పరిమితి మేరకు ప్రణాళికలు రూపొందించుకుని పూర్తి చేస్తాం. ఉపాధి హామీ బకాయిలు రెండు రోజుల్లో జమ అయ్యేలా చూస్తాం. అవసరం అయితే ఈ విషయంపై ముఖ్యమంత్రి తో మాట్లాడుతాం. కొణిదెల గ్రామాన్ని దత్తత తీసుకుంటానని గతంలో చెప్పాను. ఆ గ్రామ అవసరాలు తీర్చేందుకు సొంత ట్రస్ట్ నుంచి రూ.50 లక్షల నిధులు కేటాయించి సౌకర్యాలు కల్పిస్తాం. ప్రభుత్వం పథకాల ద్వారా చేయదగిన పనులు అధికారులతో మాట్లాడి పూర్తి చేస్తాం. కొణిదెల గ్రామంతోపాటు అన్ని గ్రామాల అభివ ృద్ధికి కట్టుబడి ఉన్నాం. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తాం. ఒక్కో జిల్లాలో రెండు నుంచి మూడు రోజులు ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తాం” అన్నారు.





**తలకు పాగా చుట్టి.. గడ్డ పార చేతబట్టి**

పంట పొలాల్లో సేద్యపు నీటి కుంటల (ఫామ్ పాండ్) ప్రారంభోత్సవానికి కర్నూలు జిల్లా, ఓర్వకల్లు మండలం, పుడిచర్లకు వచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా ఫామ్ పాండ్ తవ్వకానికి శ్రీకారం చుట్టారు. సొంత వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయం అలవాటు ఉన్న ఆయన తలకు పాగా చుట్టి రైతుగా మారిపోయారు. గడ్డపార చేతబట్టి శంకుస్థాపనకు సిద్ధం చేసిన ప్రాంతంలో గణపతిని పూజించి కుంట తవ్వకాన్ని ప్రారంభించారు. గడ్డపారతో గుంత తవ్వి స్వయంగా మట్టిని పారతో ఎత్తి గంపలో వేశారు. ఉపాధి కూలీలతో కలసి పనిలో పాలు పంచుకోవడంతోపాటు వారందరినీ వేదిక మీదకు పిలిచి లబ్ధిదారులుగా పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ భైరెడ్డి శబరి, పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు శాసన సభ్యులు గిత్తా జయసూర్య, పంచాయతీరాజ్ గ్రామీణాభివ ృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయతీరాజ్ గ్రామీణాభివ ృద్ధి కమిషనర్ క ృష? తేజ, జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ఉప ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల మేరకు వికలాంగత్వంతో బాధపడుతున్న

# ముగ్గురు పిల్లలకు తక్షణ ఆర్థిక సహాయం





### ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందచేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు పల్లె వెలుగు** ......ఉప ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల మేరకు వికలాంగత్వంతో బాధపడుతున్న ముగ్గురు పిల్లలకు తక్షణ ఆర్థిక సహాయం అందచేశారు.. ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున ఆర్థిక సహాయం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అందచేశారు.. శనివారం ఓర్వకల్లు మండలంలోని పూడిచెర్ల గ్రామ పరిధిలో ఫారం పాండ్ నిర్మాణ పనులను ప్రారంభించి, బహిరంగ సభ నిర్వహించిన సమయంలో వికలాంగత్వంతో బాధపడుతున్న తమ పిల్లలను ఆదుకోవాలని, సాయం చేయాలని బాధిత కుటుంబాలు ఉపముఖ్యమంత్రికి విన్నవించుకోగా, వారు వెంటనే స్పందించి, ఆర్థిక సహాయం చేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ను ఆదేశించారు.. ఎమ్మిగనూరు మండలం, పరమాన్ దొడ్డి గ్రామ నివాసి గొల్ల లక్ష్మన్న, గొల్ల జయమ్మ దంపతుల కుమార్తె శ్రావణి పుట్టుకతో మానసిక వైకల్యంతో బాధ పడుతూ, 14 సంవత్సరాల వయస్సు వచ్చినా, మంచానికే పరిమితం అయి, బాలిక లో ఎదుగుదల లేక అనారోగ్యంతో ఉందని, చిన్న టీ కొట్టుతో జీవనం సాగిస్తున్నామని, ఆదుకోవాలని కోరి అర్జీ సమర్పించారు. ఓర్వకల్లు మండలం బైరాపురం గ్రామ నివాసి భాస్కర్, లక్ష్మి దంపతులకు ఉన్న నలుగురు పిల్లలలో జ్యోతి, చందు ఇద్దరూ పుట్టుకతో వికలాంగులని, ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు..ఈ రెండు కుటుంబాల పిల్లలను చూసి, చలించి, అనారోగ్యంతో ఉన్న పిల్లలను ఆదుకునేందుకు తక్షణ ఆర్థిక సహాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.. వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ వెంటనే వారిని పిలిపించి ఒక్కొక్కరికి రూ. 50 వేల చొప్పున రెండు కుటుంబాలకు చెందిన ముగ్గురు పిల్లలకు చెక్కులను అందించారు..

మా బాధలు విని వెంటనే ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఉపముఖ్యమంత్రికి, జిల్లా కలెక్టర్ కు, రాష్ట్ర ప్రభుత్వానికి గొల్ల లక్ష్మన్న, భాస్కర్ దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అర్హులందరికీ పి యం ఏ వై యన్ టీ ఆర్ ప్రభుత్వ గృహాలు మంజూరు చేయాలి

### యస్సి ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు మేకల ఆంజనేయులు



**జమ్మలమడుగు పల్లె వెలుగు మార్చి 22** జమ్మలమడుగు నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికి పి.యం.ఏ.వై యన్.టీ.ఆర్ ప్రభుత్వ గృహాలు మంజూరు చేయాలని యస్సి ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు మేకల ఆంజనేయులు కడప జిల్లా గృహా నిర్మాణ సంస్థ కార్పొరేషన్ మేనేజర్ తులసిరామ్ గారికి వినతిపత్రం అందచేశారు. అనంతరం మేకల ఆంజనేయులు మాట్లాడుతూ కొంతమంది ఉచిత గృహాలకు అర్హత ఉండి కూడా ఆధార్ సీడింగ్ లో జరిగిన తప్పుల వల్ల ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా గత ప్రభుత్వంలో ఇండ్లు రాకున్న వచ్చినట్లు ఆన్లైన్ లో నమోదు కావడంతో లబ్ధిదారులు నష్టపోతున్నారని తక్షణమే ఆన్లైన్లో జరిగిన తప్పులు సరిదిద్ది అర్హులందరికీ ఉచిత ఇండ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యం ఆర్ పి యస్ నాయకులు కారపాకుల రాజశేఖర్, ఓబన్న తదితరులు పాల్గొన్నారు

## మానవాళి మనుగడకు "నీరే" ప్రాణాధారం...






### జల భద్రతలోనే భవిత సురక్షితం: ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు. పాఠశాలలో ఇంకుడు గుంతల ఏర్పాటు

**రుద్రవరం మార్చి 22పల్లె వెలుగు** .

ఆదర్శ పాఠశాలలోని సైన్స్ ఉపాధ్యాయుడు అయిన పీ.ఆర్ చవాన్ ఆధ్వర్యంలో "ప్రపంచ జల దినోత్సవం" ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు మాట్లాడుతూ 1993 నుండి ప్రతి సంవత్సరం మార్చి 22న జరుపుకునే ప్రపంచ జల దినోత్సవం ఐక్యరాజ్యసమితి మద్దతుతో మనం అందరం కలిసి నీటి ప్రాముఖ్యతను గురించి ,మరియు ప్రపంచవ్యాప్తంగా దాని కొరతను అధిగమించేందుకు ఎదుర్కోవాల్సిన అవసరాన్ని విషయాలను విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం అవగాహన కార్యక్రమా లు పోస్టర్ ప్రజెంటేషన్, ఎస్సే రైటింగ్, మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన వారికి సోమవారం బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.

**నీరు – ఒక ముఖ్యమైన వనరు:**

సైన్స్ టీచర్ చవాన్ మాట్లాడు తూ మన విశ్వంలో అత్యంత సాధారణ సమ్మేళనాల లో నీరు ఒకటి. వ్యక్తిగత కణాల నుండి మొత్తం పర్యావరణ వ్యవస్థల వరకు అన్ని స్థాయిలలో జీవితానికి ఇది చాలా అవసరం. సూక్ష్మదర్శిని స్థాయిలో, జీవులు తమ శరీర ఉష్ో?గ్రతను నియంత్రించడానికి, ఆర్ద్రీకరణను నిర్వహించడానికి మరియు వాటి మనుగడకు కీలకమైన శారీరక ప్రక్రియలను నిర్వహించడానికి నీటిపై ఆధారపడతాయి అని అన్నారు. ఉపాధ్యాయ బృందం సుధాకర్, మధు, అనురాధ, ఇషాక్, విజియ లక్ష్మి, లలిత, హరి, జ్యోతీ ప్రియ, నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ పరమార్శించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల ప్రతినిధి. మార్చి 22 . పల్లె వెలుగు** .:రాష్ట్ర న్యాయ, మైనారటిల సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ను శనివారం సాయంత్రం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హైదరాబాద్ లో పరమార్శించారు. ఇటీవల అనారోగ్యం మంత్రి ఫరూక్ సతీమణి షహనాజ్ మృతి చెందడం పట్ల ఎంపీ శబరి విచారం వ్యక్తం చేస్తూ ఇలాంటి సంఘటనల సమయంలో మనో దైర్యంగా ఉండాలని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని, షహనాజ్ మృతికి సంతాపం తెలిపి, మంత్రి ఫరూక్ కుటుంబ సభ్యులకు ఎంపీ శబరి సానుభూతి తెలిపారు.

## పేదరికాన్ని నిర్మూలించడమే పి4 విధాన లక్ష్యం

### -పెట్టుబడిదారులు ముందుకు రావాలి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల . మార్చి 22 . పల్లె వెలుగు** .:పేదరికాన్ని నిర్మూలించడమే పీ-4 (ప్రభుత్వ-ప్రైవేట్-ప్రజల-భాగస్వామ్య) వ్యవస్థ లక్ష్యమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో స్వరా?ంధ్ర 2047 విజన్ ప్లాన్ లో భాగంగా పేదరిక నిర్మూలనకు పి4 (ప్రభుత్వ- ప్రైవేటు- ప్రజల-భాగస్వామ్య) విధానంపై చర్చ, అభిప్రాయ సేకరణపై సమావేశం నిర్వహించారు. డిఆర్ఓ రామునాయక్, సిపిఓ వేణుగోపాల్, జిల్లా అధికారులు, ఎంపీటీసీలు జడ్పిటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, ఎన్జీఓ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్వరా?ంధ్ర 2047 విజన్ ప్లాన్ లో భాగంగా పేదరిక నిర్మూలనకు పి4 విధాన కార్యచరణ ప్రణాళిక రూపకల్పనకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధుల నుండి అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని చక్కటి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి ఉగాది పండుగ రోజు లాంఛనంగా ప్రారంభిస్తారన్నారు. ఇందుకోసం రాబోయే ఐదు సంవత్సరాలలో జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ఏ విధంగా ముందుకు తీసుకెళ్లగలమో అన్న అంశాలపై అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గతంలో మండల, నియోజకవర్గ, జిల్లా అభివృద్ధి ప్రణాళికలను ప్రభుత్వానికి నివేదించడం జరిగిందన్నారు. జిల్లా అభివృద్ధిలో ఆర్థిక, ఆర్థికేతర అంశాలు ఉంటాయని.... ఆర్థిక అంశాలలో పి4 విధానాన్ని ప్రవేశపెట్టి జిల్లాను అభివృద్ధి చేయాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన అన్నారు. సమాజంలో పేదలు, నిరుపేదలు, మధ్యతరగతి, ఉన్నత వర్గాలవారు ఉంటారని... అట్టడుగున ఉన్న 10 శాతం నిరుపేదలను ఉన్నత స్థాయిలో ఉన్న 20 శాతం సంపన్నులు వ్యక్తిగతంగా కాని, కుటుంబ పరంగా, సామాజిక పరంగా ఏ విధంగా సహాయ సహకారాలు అందించగలరో సంబంధిత వ్యక్తులు/సంస్థలు ముందుకు వస్తే పి4 విధానంలో భాగస్వాములను చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 5.97 లక్షల కుటుంబాలలో 20 లక్షల మంది జనాభా నివసిస్తున్నారని, ఇందులో 15 లక్షలు గ్రామీణ ప్రాంతాలలో, 5 లక్షల జనాభా పట్టణ ప్రాంతాలలో ఉన్నారన్నారు. సచివాలయ సెక్రెటరీ, వార్డ్ అమెనిటి సెక్రటరీలతో కుటుంబ సభ్యుల అంగీకారం తీసుకొని అన్ని కుటుంబాలను సర్వే నిర్వహించి 4.5 లక్షల కుటుంబాలు పేదరికంలో ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ సర్వేలో గతంలో తీసుకున్న ఏ ప్రభుత్వ పథకం రద్దు కాదని, కొత్త స్కీములో అర్హత ఉంటే కచ్చితంగా చేరుస్తామని ప్రజలలో వున్న అపోహలన్నీ తొలగించి సర్వే చేపట్టామన్నారు. చేపట్టిన సర్వేను సామాజిక ఆడిట్ నిర్వహించి సంబంధిత డేటాను ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. జిల్లాలో టూరిజం పరంగా చారిత్రాత్మక దేవాలయాలు ఉన్నాయని, జాతీయ రహదారులు, పరిశ్రమలు, ఔషధ విలువల భూములు, మినరల్స్, లైమ్ స్టోన్, తదితర వనరులు అపారంగా ఉన్నాయని వీటన్నిటిని ఆర్థికంగా మలుచుకొని జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. సిద్దేశ్వరంలో 10 ఎకరాలు హెల్త్ రిసార్ట్స్ నిర్మాణాలకు, పాణ్యం జాతీయ రహదారిలో 5 ఎకరాలు పర్యాటకులను ఆకర్షించే రీతిలో సౌకర్యాలు కల్పించడం, నంద్యాల పట్టణంలో స్టార్, బడ్జెట్ హెూటళ్ల నిర్మాణానికి పెట్టుబడిదారులు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. పచ్చర్ల, బైర్ల్యూటీ ప్రాంతాలను ఏకో టూరిజముగా అభివృద్ధి చేయడంతో పాటు రిసార్ట్స్ ను కూడా ఏర్పాటు చేసి ఇందులో 700 మంది చెంచు గిరిజనులకే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. స్థానికంగా ఉపాధి పెరిగి కుటుంబానికి ఉపయోగపడేలా ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశలో ఉండాలన్నారు. పిల్లలలో నైపుణ్యాన్ని పెంపొందించడం, మౌలిక వసతులు పెంచడం, పరిశ్రమలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను తీసుకురావడంతో పాటు చిరుధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా పి4 విధానంలో భాగస్వాములు కావాలని జిల్లా యంత్రాంగం ఆహ్వాని స్తుందన్నారు. ఈ పి4 విధానాన్ని రాబోయే ఐదు సంవత్సరాలలో పటిష్టంగా అమలు పరిచి రాష్ట్రంలోనే నంద్యాల జిల్లా ప్రథమ స్థానంలో వుంచేందుకు సహక రించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లాలో అపార వనరులు ఉన్నాయని ఇటీవలే నలమల అటవీ ప్రాంతంలో పండించే నన్నారి వేర్లతో షరబత్ ను ప్రారంభించి ఢిల్లీ స్థాయికి తీసుకెళ్లామన్న సంఘటనను కలెక్టర్ గుర్తు చేశారు. అనంతరం పేదరిక నిర్మూలన, ఉద్యోగాల సృష్టి, నైపుణ్యత పెంపు, రైతు సాధికారత, త్రాగునీటి రక్షణ, వరల్డ్ క్లాసు ఇనా్ఫ్రస్ట్రక్చర్, స్వఛ్ఛ ఏపీ, మానవ వనరుల వినియోగం, శక్తి వనరుల నిర్వహణ, సాంకేతిక జ్ఞానం పెంపు తదితర పది సూత్రాల అనుసంధానంతో అభివృద్ధిపై అభిప్రాయాలు సేకరించారు. పట్టణ ప్రముఖులు రావినూతుల వరప్రసాద్, ప్రభాకర్, రవికుమార్, మురళీధర్ రెడ్డి, రామచంద్రారెడ్డి తదితర వ్యక్తులు పి4 విధానంపై అభిప్రాయాలు వెల్లుబుచ్చారు. అలాగే జిల్లా అధికారులు రాబోయే ఐదు సంవత్సరాలలో వృద్ధిరేటును పెంచే అంశాలపై వివరించారు.

## పంట నీటి కుంటలను నిర్మించి సద్వినియోగం చేసుకోండి

### -జిల్లాలో దాదాపు 3 వేల నీటి కుంటల ఏర్పాటుకు శ్రీకారం -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల బ్యూరో. మార్చి 22 . పల్లె వెలుగు** .:పంటకు అవసరమయ్యే నీటిని నీటి కుంటల ద్వారా సమకూర్చుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రైతులను సూచించారు. శనివారం ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా నీటి కుంటల ప్రారంభిస్తున్న సందర్భంగా మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పంట నీటి కుంటల కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. డ్వామా పిడి వెంకటసుబ్బయ్య తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాల్లో నీటి కుంటలను ఏర్పాటు చేసుకొని పంటలకు అవసరమయ్యే నీటిని నీటి కుంటల ద్వారా సమకూర్చుకోవాలని రైతులను సూచించారు. నీటి గుంటల కింద కూరగాయల సాగును కూడా చేపట్టవచ్చున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నీటి కుంటలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో నంద్యాల జిల్లాలో 3 వేల వరకు నీటి కుంటలు ఏర్పాటు చేసే దిశగా లక్ష్యాన్ని నిర్దేశించారన్నారు. జిల్లాలో 1/3 వంతు భూములు ఉపరితళంగా ఉండడం, ఆర్ఓఎఫ్ఆర్ భూములు ఉన్న కారణంగా కమ్యూనిటీ ఫామ్ పాండ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో జిల్లాలోని రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లాలో 3 మీటర్ల నుండి 25 మీటర్ల లోతు వరకు నీటి సాంద్రత ఉన్న గ్రామాలు ఉన్నందున మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో పెద్ద ఎత్తున నీటి కుంటలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు హాజరయ్యే వేతనదారులు కూడా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉదయాన్నే పనులకు త్వరగా వచ్చి ఉ.11 గంటల లోపు ముగించుకొని వెళ్లేలా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉపాధి హామీ వేతనదారులకు ప్రభుత్వం నుండి రావాలసిన సహాయ, సహకారాలు అందుతాయని కలెక్టర్ తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల సూచనల మేరకు ఉపాధి హామీ పనులు సక్రమంగా పూర్తి చేసిన వారికి రోజుకు మూడు వందల రూపాయల వరకు వేతనం రావడం జరుగుతుందన్నారు.



## దొంగలను అరెస్టు చేసిన పోలీసులు



**చిత్తూరు జిల్లా, బ్యూరో పల్లె వెలుగు . మార్చి 22 :** కుప్పం నియోజకవర్గంలోని ఇద్దరు దొంగలను గుడుపల్లి మండల ఎస్సై శ్రీనివాసులు అరెస్ట్ చేశారు. ఈనెల 16వ తేదీ రాత్రి గుడిపల్లి మండలం శెట్టిపల్లి గ్రామంలో దొంగతనానికి పాల్పడిన ఇద్దరు దొంగలు దోచుకున్న సొమ్మును శాంతిపురం మండల పరిధిలో విక్రయించడానికి వెళ్తుండగా మార్గమధ్యంలోనే వారిని పోలీసులు అదుపులో తీసుకున్నారు. ఆ ఇరువురి దొంగలను పోలీసులు కోర్టులో హాజరు పరిచారు. అనంతరం ఆ దొంగలను రిమాండ్ కు తరలించారు.

## ఏసీబీ వలలో కళాశాల ప్రిన్సిపాల్.



**ప్రకాశం జిల్లాచీఫ్ బ్యూరో మార్చి 22 పల్లె వెలుగు** ఏసీబీ వలకి చిక్కిన చీమకుర్తి ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్..ఔట్ సోర్సింగ్ ఉద్యోగి జీతం బిల్లు పెట్టేందుకు లంచం డిమాండ్ చేసిన ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్.17,500 రూపాయలు లంచం తీసుకుంటుండగా ప్రవీణ్ కుమార్ ని పట్టుకున్న ఏసిబి అధికారులు..ప్రవీణ్ కుమార్ ని విచారిస్తున్న ఏసీబీ అధికారులు..

# రోడ్లపై చెత్త వెయ్యకూడదు ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకూడదు

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో మార్చి 22పల్లె వెలుగు** స్వఛతేంధ్ర లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి జిల్లాలో ఎక్కడ రోడ్లపై చెత్త వేయకూడదు, ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకూడదు

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి** శనివారం స్థానిక కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తో కలిసి స్వఛ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనలో భాగంగా తీసుకోవలసిన చర్యలపై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, మార్కెటింగ్ శాఖ ఏడి తో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లా లో ఎక్కడ ప్లాస్టిక్ వాడుకూడదని, రోడ్లపై చెత్త వేయకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో దేవాలయాల వద్ద పువ్వులు, పళ్ళు, ఇతర వ్యర్థ పదార్థాలు వంటి వేస్ట్ ఎక్కువగా ఉంటుందని దానిని రీసైక్లింగ్ చేసుకునే విధంగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కూరగాయలు మార్కెట్లు, హెూటల్స్, షాపింగ్ కాంప్లెక్స్ లు, రెసిడెన్సీలు హాస్పిటల్స్ వద్ద వచ్చే వ్యర్థ పదార్థాలను స్థానికంగానే కంపోస్ట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యర్థ పదార్థాలతో పాటు కలిసి గాజు పెంకులు, ఇనప వస్తువులు, బ్లేడ్లు వంటి హాని కలిగించే వస్తువులు ఉంటాయని వాటిని మూగ జీవాలు తిని చాలా బాధపడటం మనం చూస్తున్నామని ఇటువంటి సంఘటన చాలా బాధాకరమని జిల్లా కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి తణుకు పట్టణం పర్యటించినప్పుడు ఐక్య నగర్ లో హౌసింగ్ కాలనీలో ఉన్న పార్క్ ను రూ.30 లక్షల వ్యయంతో అభివ ృద్ధి చేసేందుకు దేవి సీ ఫుడ్స్ లిమిటెడ్ వారు ముందుకు రావడం జరిగిందన్నారు. పార్క్ లను అభివ ృద్ధి చేస్తే స్థానికులు నిర్వహణ చేసుకోవడం జరుగుతుందని అన్నారు. స్థానిక




ప్రముఖుల సహాయ, సహకారాలు తీసుకోవడం ద్వారా పార్కులను అభివ ృద్ధి చేయవచ్చునని అన్నారు. మానవుల మనుగడకు, మూగజీవాల ప్రాణాలకు హాని కలిగించే ప్లాస్టిక్ వాడకమును పూర్తిగా నిర్మూలించి సమాజ అభివ ృద్ధికి ప్రతి ఒక్కరూ నిబద్ధత, అంకిత భావంతో పని చేస్తే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. గూగుల్ మీట్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు రాజ్యాంగానికి అతీతులు కారు

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు



**బనగానపల్లె మార్చి 22 పల్లె వెలుగు** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు అనుకూలంగా శాసన సభల్లోమాట్లాడుతున్న ప్రజా ప్రతినిధులు రాజ్యాంగానికి అతీతులు కారని ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు కేడం సుబ్బరాయుడు అన్నారు. శనివారం వారు వర్గీకరణకు వ్యతిరేకంగా బనగానపల్లె తహసిల్దార్ నారాయణరెడ్డి కి వినతిపత్రం అందజేశారు అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్న మాలల డిమాండును గత నాలుగు రోజుల నుండి అసెంబ్లీ లో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు బాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పట్టించుకోకుండా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడటం సరైనది కాదని . వీరు భారత రాజ్యాంగానికి వ్యతిరేకముగా మాట్లాడటం మంచిది కాదు వీరు రాజ్యాంగానికి అతితులు కారని అన్నారు. ఆనాడు సమాజంలో అట్టడుగున ఉన్న ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించాలని మహానుభావుడు బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని అయితే ఇప్పుడున్న ప్రజా ప్రతినిధులు రాజ్యాంగాన్ని తిరగరాస్తు ఎస్సీ రిజర్వేషన్లలో వర్గీకరణ తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తూ శాసనసభల్లో వ్యాఖ్యానిస్తున్నారని ఇది ఎంత మాత్రం సమంజసం కాదని అన్నారు అదే సమయంలో ఎస్సీలకు ఉన్న రిజర్వేషన్ 15 నుండి 25 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు, రాయలసీమ అద్యక్షుడు మద్దిలేటి, వెంకట స్వామి, బాల స్వామి, భాస్కర్, భూదేవి తదితర వ్యక్తులు పాల్గొన్నారు.

# కొల్లేరు సమస్య చిక్కుముడిని అందరి సమిష్టి కృషితో పరిష్కరించుదాం

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**ఏలూరు, చీఫ్ బ్యూరో మార్చి,22: పల్లె వెలుగు** మానవతా ధ ృక్పధంతో కొల్లేరు సమస్య చిక్కుముడిని అందరి సమిష్టి క ృషితో పరిష్కరించేందుకు క ృషిచేస్తామని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో దిశ సమావేశం అనంతరం పాత్రికేయులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపి పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కొల్లేరుకు సంబంధించి వివిధ అంశాలపై స్థానికంగా చాలా ఇబ్బందులు ఉన్నాయని వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు క ృషిచేస్తామన్నారు. కొల్లేరుకు సంబంధించి అంశం సుప్రీం కోర్టులో నడుస్తున్నదని, వారి సూచనలు మేరకు సంబంధిత సమాచారాన్ని సమర్పించేందుకు కొంత సమయం కోర్టులో వెసులుబాటు కలిగిందన్నారు. ఈ సున్నితమైన సమస్య పరిష్కరించడానికి చాలా సమయం పట్టేటట్లు



కనబడుతున్నప్పటికీ నూరుశాతం సమస్య పరిష్కరించేందుకు క ృషిచేస్తామన్నారు. గతంలోకన్నా భిన్నంగా అన్ని సమస్యలపై దిశ సమావేశంలో సంబంధిత అధికారులతో అర్థవంతమైన సమీక్ష జరిగిందన్నారు. కేంద్రం నుంచి అమలు చేసే ప్రతిపధకం ప్రజలకు అందుతున్నాయాలేదా అని సమీక్షించుకుని ఎక్కడైనా అందకపోతే ఏమిచేయాలనే ఆలోచనకూడా చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పారిశ్రామికరంగం అభివ ృద్ధి, యువతకు ఉపాధికల్పించే అంశాలు అత్యంత ప్రాధాన్యతగా భావిస్తున్నామన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వారు సానుకూల ధ ృక్పధంతో స్పందించడం జరిగిందని చెప్పారు. ఈ మేరకు ఏప్రిల్ 10వ తేదీన కనీసం వెయ్యిమందికి ఉపాధికల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. జిల్లాలో 4వేల కోట్ల రూపాయల టర్నోవర్ చేస్తున్న పరిశ్రమలు ఉన్నాయని, వాటి నుంచి కనీసం 2 శాతం తప్పనిసరిగా సిఎస్ఆర్ ఫండ్స్ వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో చర్యలు వేగవంతం చేయాలని, సంబంధిత నిధులు జిల్లా కలెక్టర్ ఆధీనంలో ఉంచి రైతులకు సంబంధించిన కొన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఇప్పటికే పలురహదారులు అభివ ృద్ధి పనులు చేయడం జరిగిందని, పూర్తిగా దెబ్బతిన్న రహదారుల అభివ ృద్ధి చేసే పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పాల్గొన్నారు.

# 4.76 కోట్లు పలికిన ఇందిరప్రియదర్శిని మార్కెట్

## కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 22 పల్లె వెలుగు** తిరుపతి నగర పాలక సంస్థకు సంబంధించిన ఇందిరాప్రియదర్శిని కూరగాయల మార్కెట్ కు నిర్వహించిన వేలంలో 4.76 కోట్ల రూపాయలతో మోహన్ బాబు దక్కించుకున్నారని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 22 వ తేదీ ఉదయం 11 గంటలకు నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఇందులో ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ ను జి. ఎన్. మోహన్ బాబు 4,76,00,000 రూపాయలకు, రామచంద్ర గుంట కట్ట మార్కెట్ ను పి. యస్.మునిరాజ బాబు 2,34,000 రూపాయలకు, జంతు వధశాలను పి.యస్.మునిరాజ బాబు 4,00,000 రూపాయలకు, గాంధీ రోడ్డు, తిలక్ రోడ్డు, మాస్క్ రోడ్డు వగైరా తిలక్ రోడ్డు మార్జినల యందు హరే రామ హరే క ృష? గుడి రోడ్డు ఇరు ప్రక్కల, కపిల్ తీర్థం జంక్షన్ యందు పార్కింగ్ స్థలములను బి.విష? వర్ధన్ 33,00,030 రూపాయలకు, శ్రీనివాసం ఏరియా ఎదురుగా భారతీ బస్ స్టాండ్ పార్కింగ్ స్థలమును యం.కె.సురేష్ కుమార్ 10,40,000 రూపాయలకు, జి.ఎన్. మరియు జి.యస్.పార్కింగ్ స్థలమును యం.క ృష?మూర్తి 3,35,599 రూపాయలకు పాడి హెచ్చు పాటదారులుగా నిలిచారు. కాగా వినాయక సాగర్ పార్కుకు ముగ్గురు డిపాజిట్ చెల్లించగా, ఒకే సీల్డ్ టెండర్ వచ్చింది. డబ్బులు చెల్లించి బహిరంగ వేలంలో ఎవ్వరూ పాల్గొననందున, సీల్డ్ టెండర్ లో సంవత్సరానికి 18 లక్షల రూపాయలు కోడ్ చేశారు. నగరపాలక సంస్థ నిర?యించిన అద్దె కంటే తక్కువ కావడంతో వాయిదా వేశారు. వినాయక సాగర్ పార్కులో "గేమ్ జోన్"ను, బొంతాలమ్మ గుడి వద్ద నిర్మించిన షాపింగ్ కాంప్లెక్సు రెండవ అంతస్తు హాలుకు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ (ఇందిరా మైదానము) కు వేలంలో ఎవ్వరూ పాల్గొనలేదు. నగరపాలక సంస్థ నియమ నిబంధనల మేరకు కాంట్రాక్టర్లు నడుచుకోవాలని కమిషనర్ ఎన్.మౌర్య సూచించారు.

# వన్య ప్రాణుల దాహార్తి తీర్చేందుకు చర్యలు.

## సాసర్ ఫిట్ లలో నీరు నింపుతున్న ఫారెస్ట్ అధికారులు

**రుద్రవరం మార్చి 22 పల్లె వెలుగు** నల్లమల్ల అడవుల్లో వన్య ప్రాణుల దాహార్తి తీర్చేందుకు చర్యలు చేపట్టినట్లు చలమ రేంజ్ పెద్దకంబలూరు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కిషోర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ చెలమఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఉదయ్ దీప్ ఆదేశాల మేరకు పెద్ద కంబలూరు ఫారెస్ట్ సెక్షన్ పరిధిలో ఉన్న నల్లమల అటవీ ప్రాంతంలో సాసర్ ఫిట్ ల లో నీటితో నింపడం జరిగిందన్నారు. ఇందులో నీరు పది రోజులకు పైగా నిల్వ ఉంటుందన్నారు. ఈ నీటిని అడవుల్లో సంచరించే వన్యప్రాణులు తాగి దాహార్తిని తీర్చుకుంటాయన్నారు. వేసవి ద ృష్టిలో పెట్టుకొని వారానికి ఒకరోజు సాసర్ ఫిట్ లలో నీరు నింపడం జరుగుతుందన్నారు. అడవుల్లో సంచరించే జంతువులకు నీటి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఉండేందుకు సాసర్ ఫిట్ లలో ఉండే నీరు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సాసర్ ఫిట్ ల దగ్గరకు నీరు త్రాగేందుకు వచ్చే జంతువులకు ఎవరైనా వేటాడిన హాని తలపెట్టిన అటువంటి వారిపై కఠిన చర్యలు



తీసుకుంటామన్నారు. అలాగే అటవీ తీర ప్రాంతంలో ఉండే రైతులు పంట పొలాల దగ్గరకు వచ్చే జంతువులకు ఎటువంటి హాని తలపెట్టవద్దన్న

# పారిశ్రామికాభివృద్ధి, యుతకు ఉద్యోగ అవకాశాలు ప్రాధాన్యత..



**వచ్చే మార్చి లోగా 7వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రతినెలా జాబ్ మేళాలు నిర్వహించాలి..**

**దేశంలో కేంద్ర ప్రభుత్వం అభివ ృద్ధి చేసే 50 పర్యాటక ప్రదేశాలలో కొల్లేరు, పోలవరం ప్రాజెక్ట్ లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి..**

**ఏలూరు, దెందులూరు నియోజకవర్గాలకు జానంపేట వద్ద పోలవరం ప్రాజెక్ట్ కుడిప్రధాన కాల్వ నుండి గోదావరి జలాలను పైప్ లైన్ల ఏర్పాటుకు ప్రతిపాధించాలి..**

**జిల్లా అభివ ృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ(దిశ) సమావేశంలో అధికారులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదేశం..**

**ఏలూరు, చీఫ్ బ్యూరో మార్చి,22: పల్లె వెలుగు** ఏలూరు జిల్లాను పారిశ్రామికంగా అభివ ృద్ధిపథంలో నిల్పి, అర్హత కలిగిన ప్రతీ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రాధాన్యతగా చేపట్టాలని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో శనివారం జిల్లా అభివ ృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటాపద్మశ్రీ, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందరరేగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాను వ్యవసాయంతోపాటు పారిశ్రామికంగా కూడా అభివ ృద్ధి దిశగా పయనింపజేయాలన్నారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు కావలసిన భూమికి అవసరమైన ల్యాండ్ బ్యాంకు వివరాలు అధికారులు సేకరించారన్నారు. ఏ ప్రాంతంలో ఏ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం వంటి విషయాలతో పాటు స్కిల్ సెన్సస్ నిర్వహించి ఏ కుటుంబంలో ఉపాధి అవసరమైన వ్యక్తులు, వారి అర్హతలను తెలుసుకోవడం, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివ ృద్ధి శిక్షణ అందించడం, జాబ్ మేళాలు నిర్వహించి, ఎక్కువమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. 2026, మార్చి లోగా జిల్లాలోని 7వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రతీ నెల జాబ్ మేళాలు నిర్వహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందేలా చూడాలన్నారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో జిల్లాలో ప్రతీ ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వాలన్నారు. ఏలూరు, దెందులూరు నియోజకవర్గాలకు విజయవాడ క ృషా? కాల్వ నుండి మురుగునీరు త్రాగునీరుగా సరఫరా అవుతుందని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా విజ్జేశ్వరం నుండి గోదావరి జలాలు అందించేందుకు పైప్ లైన్ ఏర్పాటుకు డిపిఆర్ ప్రతిపాదనలు తయారుచేశారని, దీనిస్థానంలో దెందులూరు నియోజకవర్గంలోని పోలవరం ప్రాజెక్ట్ కుడి ప్రధాన కాల్వ నుండి పైప్ లైన్ ఏర్పాటుచేసి, స్వఛమైన త్రాగునీరు అందించాలని దెందులూరు శాసనసభ్యులు విజ్ఞప్తిపై ఎంపీ స్పందిస్తూ ఈ విషయంపై వెంటనే పోలవరం ప్రాజెక్ట్ కుడి ప్రధాన కాల్వ నుండి జానంపేట నుండి పైప్ లైన్ ఏర్పాటుచేసి గోదావరి జలాలు అందించేలా డిపిఆర్ తో ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఎంపీ ఆదేశించారు. దేశంలో 50 ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా అభివ ృద్ధి చెంసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని, వీటిలో మన జిల్లాలోని కొల్లేరు, పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రతిపాదనలను సమర్పించాలని ఎంపీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో అభివ ృద్ధి పరుగులు తీసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేసారు.

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ పొలం పిలుస్తోంది, పొలం బడి కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా నిర్వహించాలన్నారు. భీమడోలు మండలం మల్లవరం, చెట్టున్నపాడు గ్రామాలలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరాగా, ఈనెల 25వ తేదీ మంగళవారం నుండి ఆగడాలలంక ఛానల్ నుండి త్రాగునీటి అవసరాలకు నీటిని విడుదల చేస్తామని ఇరిగేషన్ ఎస్ఈ నాగార్జున తెలియజేసారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామికాభివ ృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, దీనిలో భాగంగా ఇప్పటికే 1830 కోట్ల రూపాయల విలువైన 4302 ఎకరాల ప్రభుత్వ భూమిని ల్యాండ్ బ్యాంకు ద్వారా గుర్తించామన్నారు. పారిశ్రామిక జోనల్ ప్లాన్ ను రూపొందిస్తామన్నారు. జిల్లాలో ఏప్రిల్ 10 వ తేదీన జాబ్ మేళా నిర్వహించి వెయ్యిమందికి ఉపాధి కల్పించే దిశగా ప్రణాళిక రూపొందిస్తామన్నారు. జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ హబ్ ల ద్వారా యువతకు నైపుణ్యాభివ ృద్ధిలో శిక్షణ ఇచ్చి, ప్రతీ నెలా జాబ్ మేళాలు నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాని, సీడాప్ ద్వారా ఇప్పటికే 826 మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించామన్నారు. సిఎస్ఆర్ ఫండ్స్ సేకరణకు పారిశ్రామిక, బ్యాంకర్లతో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఇందుకోసం జిఎస్ డబ్ల్యూఎస్ నుంచి ఒక అధికారిని నోడల్ అధికారిగా నియమిస్తామన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ 15వ ఫైనాన్స్ కమిషన్ నిధుల నుండి రక్షిత త్రాగునీటి పథకాలలో ఫిల్టర్ బెడ్స్ మార్చుచేయాలన్నారు. త్రాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్ లు మరమత్తులు కారణంగా ట్యాంకులను శుభ్రం చేయడంలేదని, ఓవర్ హెడ్ ట్యాంకులను మెట్లు వంటి వాటికి మరమ్మత్తులు చేపట్టి, ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. 2019 కి ముందు తమ ప్రభుత్వ హయాంలో గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణాలను చేపట్టామని, కానీ వాటిని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో నిర్మాణ పనులు సగంలోనే నిలిచిపోయాయన్నారు. వాటిని పూర్తి చేయాలనీ విజ్ఞప్తి చేశారు. విజ్జేశ్వరం నుంచి గోదావరి నీరు పైప్ లైన్ల ద్వారా సరఫరా చేయాలన్న ప్రతిపాధనలకు ప్రత్యమ్నాయంగా ఏలూరు, దెందులూరు నియోజకవర్గాలకు జానంపేట వద్ద పోలవరం ప్రాజెక్ట్ కుడిప్రధాన కాల్వ నుండి గోదావరి జలాలను పైప్ లైన్ల ఏర్పాటుకు ప్రతిపాధించాలని సూచించారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలనీ కోరారు. చింతలపూడి నియోజకవర్గంలో పరిశ్రమలను మంజూరు చేసి నియోజక అభివ ృద్ధి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ కె. భీమేశ్వరరావు, డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు,ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్ సూపరింటెండింగ్ ఇంజినీర్లు నాగార్జునరావు, త్రినాథ్ బాబు, వ్యవసాశాఖాధికారి హబీబ్ భాష, ఉద్యానవన శాఖ డిడి రామ్మోహన్, డిఎంహెచ్ ఓ డా. మాలిని, డిఈఓ వెంకటలక్ష్మమ్మ, మైక్రో ఇరిగేషన్ పీడీ రవికుమార్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, ప్రభ ృతులు పాల్గొన్నారు.

# యంత్రాలతో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య పనులు

## కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 22 పల్లె వెలుగు** నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టేందుకు యంత్రాలను వినియోగిస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. శనివారం ఉదయం ఒకటవ వార్డులోని తిరుమల రెడ్డి నగర్, గోదాదేవి మార్గం తదితర ప్రాంతాల్లో హెల్త్ , ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి నూతనంగా కొనుగోలు చేసిన స్విపింగ్ యంత్రాలతో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టేందుకు రెండు స్వీపింగ్ యంత్రాలు కొనుగోలు చేశామని అన్నారు. గ్యాస్ తో నడిచే మూడు ఆటోలను ఏజి అండ్ పి సంస్థ విరాళంగా ఇచ్చారని అన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు తదితర ప్రాంతాల్లో స్వీపింగ్ యంత్రాల ద్వారా త్వరగా స్వీప్ చేయాలని అన్నారు. అలాగే ప్రతి రోజూ ఇంటింటికీ చెత్త వాహనం వెళ్లేలా ప్రత్యేక అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. కాలువల్లో, రోడ్లపైన చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. డ్రైనేజీ కాలువల్లో చెత్త నిలిచిపోకుండా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి మహాపాత్ర, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, డి.ఈ.రమణ, మధు, ఏసిపి మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు , శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

# నేడు కల్లూరు మండలం సర్వసభ్య సమావేశం

అందరికీ నమస్కారం కల్లూరు మండలం సర్వసభ్య సమావేశం 23/ 3/ 2025 అనగా ఆదివారం 11.00 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం కల్లూరు నందు నిర్వహించబడును దయచేసి సంబంధిత ప్రజా ప్రతినిధులు శాఖల అధికారులు మీడియా మిత్రులు హాజరు కాగలరని కోరడమైనది

# ముస్లిం సోదరులకు విందు ఏర్పాటుచేసిన తెదేపా యూత్ నాయకుడు షేక్ అజం



**గడివేముల పల్లె వెలుగు** గడివేములమండల పరిధిలోని బిలకల గూడూరు గ్రామంలో శనివారం సాయంత్రం మక్కా మసీదులో బిలకల గూడూర్ తెదేపా మైనారిటీ యూత్ నాయకులు షేక్ ఆజం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ అబ్దుల్ రహీం. కాలిక్ దౌలత్ భాషా.అంజద్ నూరు.మొహమ్మద్. బషీర్. రషీద్. ఇంతియాజ్ బేగ్ .ఇతర మైనారిటీ ప్రజలు పాల్గొన్నారు ఇఫ్తార్ అనంతరం ప్రత్యేక ప్రార్థనలు

## ప్రొద్దుటూరు వైయస్ఆర్సీపీ మునిసిపల్ కౌన్సిలర్ల నిరసన పై స్పందించిన మునిసిపల్ కమిషనర్

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి 22** ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తూ నేడు ప్రొద్దుటూరు మున్సిపాలిటీ నందు జరగాల్సిన కౌన్సిల్ సమావేశానికి హాజరు కాకుండా అప్రజాస్వామికంగా వ్యవహరించిన మునిసిపల్ కమిషనర్ మరియు అధికారుల తీరుకు నిరసనగా నేడు ఉదయం మున్సిపాలిటీ లోని వైయస్ఆర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టిన వైయస్ఆర్సీపీ కౌన్సిలర్ల వద్దకు చేరుకున్న మునిసిపల్ కమిషనర్ తను అనారోగ్య కారణంగా మునిసిపల్ సమావేశానికి రాలేకపోయాను అని వివరణ ఇచ్చిన కమిషనర్ కమిషనర్ అనారోగ్య కారణంగా రాలేని పక్షంలో సదరు మునిసిపల్ ఉద్యోగిని ఇంచార్జ్ గా నియమించి సమావేశాన్ని ఎందుకు నడపలేకపోయారు అని ప్రశ్నించిన వైయస్ఆర్సీపీ కౌన్సిలర్లు. అధికార పార్టీ ఎమ్మెల్యే కనుసన్నుల్లో అధికారులు పనిచేయకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించాలని కోరిన కౌన్సిలర్లు. నేడు జరగవలసిన కౌన్సిల్ సమావేశాన్ని యధావిధిగా ఎజెండా లో ఎలాంటి మార్పులు చేయకుండా సోమవారం సాయంత్రం 4.00 గంటలకు కౌన్సిల్ సమావేశాన్ని జరపాలని కోరిన వైయస్ఆర్సీపీ కౌన్సిలర్లు, సానుకూలంగా స్పందించిన కమిషనర్



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఆత్మకూరు రూరల్ సీఐ.



**పాములపాడు మార్చి 22 పల్లె వెలుగు :-** మండల కేంద్రమైన పాములపాడులోని జామియా మసీదులో ఎస్సై- కే.సురేష్ బాబు ముస్లిం సోదరుల కోసం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా ఆత్మకూరు రూరల్ సీఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు రూలర్ సిఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి మజిదే హాస్మి ఇమామ్-షేక్.ఆరిఫ్ మౌలానా, జామియా మసీద్ ఇమామ్ సుభాన్ మౌలానా, ఇస్మాయిల్ అమీర్ సాబ్, మౌజాన్ లతో, గ్రామంలోని ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు భోజనం చేయడం జరిగింది. మతసామరస్యానికి ప్రతీకగా ఈ ఇఫ్తార్ విందు భోజనం ఏర్పాటుచేసిన పాములపాడు ఎస్ఐ-కే.సురేష్ బాబును సీఐ, ముస్లిం సోదరులు అభినందించారు. పాములపాడు, కంబాలపల్లె గ్రామాల ముస్లిం సోదరులకు పాములపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ లు అల్లబకాష్, షేక్షావలి, కానిస్టేబుల్ లు ఖాజా, రసూల్, జె.యాగంటి, శివ ప్రసాద్, ఆత్మకూరు పోలీస్ స్టేషన్ హెూంగార్డులు అమీర్, రబ్బాని, తదితర పోలీస్ సిబ్బంది ఇఫ్తార్ భోజనాలు వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మసీదుల కమిటీ సభ్యులు,ముస్లిం సోదరులు, పత్రికా విలేకరులు పాల్గొనడం జరిగింది.

## మంత్రి ఫరూక్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే భూమా దంపతులు

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 22 పల్లె వెలుగు** ఏపీ మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భర్త భార్గవ్ రామ్ లు హైదరాబాదులో శనివారం మంత్రి ఫరూక్ నివాసానికి వెళ్లారు ఫరూక్ సతీమణి షహనాజ్ అనారోగ్యంతో మ ృతి చెందారు మంత్రిని కుటుంబ సభ్యులను ఓదార్చే పరామర్శించి ధైర్యం చెప్పారు.



## రబీ సాగుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయాలి: జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం చీఫ్ బ్యూరో మార్చి 22. పల్లె వెలుగు** జిల్లాలో రబీ ధాన్యం కొనుగోళ్లకు ఏప్రిల్ మొదటి వారంలో కేంద్రాలను సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లో చాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో రబీ సాగుకు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లు, పిజిఆర్ఎస్, రీ సర్వే, రెవిన్యూ సదస్సులు, వెబ్ ల్యాండ్, ఏపీ సేవా సర్వీసులు తదితర అంశాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రబీ సాగుకు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ మొదటి వారానికల్లా సిద్ధం చేయాలని అన్నారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన సిబ్బందిని నియామకం చేసి వారికి పూర్తిస్థాయిలో మూడు విడతలుగా శిక్షణను ఇవ్వాలని సూచించారు. గోనె సంచులు నిల్వ చేయటానికి గోదాములు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రవాణా సౌకర్యానికి వాహనాలు పూర్తి స్థాయిలో సిద్ధం చేసి జిపిఎస్ అమర్చాలన్నారు. రైతులు ఆర్.ఎస్.కె లకు వెళ్ళనవసరం లేకుండా ఆన్లైన్ వాట్సాప్ చాట్ ను ప్రభుత్వం రైతులకు అవకాశం కల్పించిందని అన్నారు. సాధారణ రకం క్వింటాకు రూ.2,300/- లు, ఏ గ్రేడ్ క్వింటాకు రూ.2,320/- లు ప్రభుత్వం ధరను కేటాయించిందన్నారు. తేమశాతం చూసే పరికరాలు రైతు సేవా కేంద్రాల, మిల్లులు వద్ద ఒకే కంపెనీకి చెందినవి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతు పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు పై అవగాహన కల్పించాలని అన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో ధాన్యం సేకరణ కేంద్రాలను సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. డివిజన్, మండల, గ్రామ స్థాయిలలో కమిటీలు ఏర్పాటుచేసి రబీ సీజన్లో ధాన్యం కొనుగోలుకు ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఇంకా సర్వే పూర్తి చేయవలసిన 120 గ్రామాలను సత్వరమే పూర్తి చేయడానికి ఇప్పటి నుండే ప్రణాళికా బద్ధంగా రీ సర్వే పనులు పూర్తి చేయాలన్నారు. రీ సర్వేలో ఏ ప్రక్రియ జరిగిన రైతులకు తప్పకుండా నోటీసులు అందజేయాలన్నారు. రెవిన్యూ సదస్సుల గ్రామసభల్లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్ష చేయాలని ఆదేశించారు. గూగుల్ మీట్ లో డి ఆర్ ఓ మొగిలి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లయ్స్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, డీఎస్ఓ ఎన్.సరోజ, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వై.దోసి రెడ్డి, డిటి ఎం.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానముల కన్నా అన్నదానము గొప్పది చల్లా రాజగోపాల్ యాదవ్

**ప్రొద్దుటూరుపల్లె వెలుగు మార్చి :22** ప్రొద్దుటూరు టౌన్ అన్వర్ హాల్ దగ్గర మైదుకూరు రోడ్డు లో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును చల్ల రాజగోపాల్ యాదవ్ గారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం 1000 మంది నుండి 1200 వందల మంది వరకు అన్నదాన కార్యక్రమం జరుపబడును అక్కడ భోజనం చేయువారు వ ృద్ధులు ఇంకా ప్రొద్దుటూరు పరిసర ప్రాంతాల వారు వచ్చిన ప్రజలు గౌరవ మర్యాదతో ప్రతి ఒక్కరికి అన్నదాన కార్యక్రమం చల్ల ఆధ్వర్యంలో జరుగును ఇలాంటి మంచి మనసున్న చల్లా రాజగోపాల్ యాదవ్ గారికి ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండవలెను అని అన్నదాత సుఖీభవ



## రెండో విడత భూ రీ సర్వేపై నిద్ర గట్టలో ఈనెల 24న గ్రామసభ

**అమారాపురం పల్లె వెలుగు మార్చి 22:** మండల పరిధిలోని నిద్రగట్ట గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ప్రజలకు మిత్రులకు,నాయకులకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ-సర్వే, రెండో విడతలో భాగంగా నిద్రగట్ట గ్రామం రీ-సర్వే ప్రారంభం చేయుటకు నిద్రగట్ట గ్రామ సచివాలయం దగ్గర తేదీ 24-03-2025 సోమవారం ఉదయం 10:00 గంటలకు గ్రామ సభ మరియు ర్యాలి నిర్వహించడం జరుగుతుందని ఆర్ ఐ విన్సెంట్ పాల్ తెలిపారు. కావున అందరూ ఈ కార్యక్రమం లో హాజరు అయి కార్యక్రమం విజయవంతం చేయవలసినదిగా ఆయన కోరారు.

## నేడు వాసాపురంలో రాధా మనోహర్ దాస్ గారి ప్రసంగం



**రుద్రవరం ప్రతినిధి మార్చి 22పల్లె వెలుగు** రుద్రవరం మండల పొలిమేరల్లో గల శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు నేడు అనగా మార్చి 23 ఆదివారం ఉదయం 9 గంటల నుండి హిందూ ధర్మ సంరక్షకులు శ్రీ రాధా మనోహర్ దాస్ గారు మన హిందూ ఆధ్యాత్మికత హిందూ ధర్మం గురించి ప్రసంగించుటకు విచ్చేయుచున్నారు. కావున రుద్రవరం గ్రామ మరియు మండల పరిసర ప్రాంతాల హిందూ బంధువులందరూ శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం దగ్గరికి వచ్చి అక్కడ శ్రీ రాధా మనోహర్ దాస్ గారి ప్రసంగాన్ని విని తరించవలసిందిగా కోరుతున్నాం. భక్తులందరికీ భోజనం సదుపాయం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. కావున భక్తులు మరియు హిందూ ధర్మ సంరక్షకులు హిందూ ధర్మ కార్యకర్తలు హిందూ ధర్మ సైనికులు హిందూ బంధువులుఅందరూ ఉదయం 9 గంటలకు సభా ప్రాంగణం చేరుకోవాల్సిందిగా శ్రీ వాసాపురం దేవస్థానం కమిటీ తెలిపారు.

## 80- బన్నూరు గ్రామం పైలెట్ ప్రాజెక్టు భూముల రీ సర్వే ను తనిఖీ చేసిన.... అసిస్టెంట్ డైరెక్టర్ జయరాజు



**జూపాడు బంగ్లా మార్చి 23 పల్లె వెలుగు** మండల పరిధిలోని 80- బన్నూరు గ్రామం పైలెట్ ప్రాజెక్టు భూముల రీ సర్వే జనవరి మాసం నుండి జరుగుచున్నది . 80- బన్నూరు గ్రామంలోని సర్వే నెంబరు 15 భూమి దగ్గరికి వచ్చి నంద్యాల జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ జయరాజు మరియు ఇన్ స్పెక్టర్ ఆఫ్ సర్వే క ృష? కుమార్, తహాశీల్దారు వి. చంద్ర శేఖర్ నాయక్ రీ సర్వే గ్రౌండ్ ట్రూథింగ్ పనులను తనిఖీ చేశారు. గ్రామ సర్వే టీము కచ్చితంగా ఎఫ్ఎంబి, గ్రామ అడంగల్ , 22%ా%1 రిజిస్టర్ మరియు %×+=ా% నిషేధిత భూముల జాబితా తీసుకొని ప్రతి రోజూ సర్వే కొరకు హాజరుకావాలని తెలియజేశారు. సర్వే జరిగిన పిదప రైతుల భూమి యొక్క అనుభవ విస్తీర?ములు రైతులకు అక్కడే తెలియజేయాలని ఎక్కువ తక్కువ విస్తీర?ములు వచ్చినపుడు వారి హక్కు పత్రాలను పరిశీలించాలని, విస్తీర?ం లో తేడాలు వచ్చినపుడు రైతులు సంత ృప్తి చెందకపోతే మొబైల్ మేజిస్ట్రేట్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలియజేశారు. ప్రతి రోజు 25 ఎకరాలు ఖచ్చితంగా సర్వే జరుపవలెనని, భూమి మీద వుండే రాస్తా, కాలువలు , చెరువులు వంటి టోపో డిటైల్స్ ను గుర్తించాలని రికార్డులలో నమోదు చేయాలని సర్వే బ ృందాలను ఆదేశించి ఉన్నారు. మండలం మొత్తంలో ఐదు టీముల ద్వారా భూముల రీ సర్వే జరుతున్నందున ప్రతి టీం 25 ఎకరాలు గ్రౌండ్ ట్రూథింగ్ చేయాలన్నారు. కమ్యూనికేషన్ టీం వారు రైతులకు వారం రోజుల ముందే నోటీసులు పంపిణీ చేయాలని , రైతులు సర్వే కొరకు భూమి మీదికి హాజరైనట్లుగా చూడలని, హాజరైన రైతుల సంతకాలు తీసుకోవాలని తెలిపి ఉన్నారు. అనంతరం తహాశీల్దారు అధ్యక్షతన రీ సర్వే బ ృందాలు అన్నిటిని కలిపి మీటింగ్ ఏర్పాటు చేసి వీఆర్వోలకు గ్రామ సర్వేయరులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. రీ సర్వే ను మొక్కుబడిగా లేదా ఆషామాషీ గా కాకుండా ప్రభుత్వ నిబంధనలు మార్గదర్శకాల (%ూరా% )ప్రకారం ఖచ్చితత్వం తో పనిచేయాలని తగాదాలు లేకుండా రైతులు సంత ృప్తి చెందే విధంగా రీ సర్వే ముగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహాశీల్దారు గారు, మండల సర్వేయరు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయరులు లు గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం యూపీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా యాన్యువల్ డే వేడుకలు

**మహానంది మార్చి 22 పల్లె వెలుగు :-** మహానంది మండల కేంద్రం తిమ్మాపురం యూపీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ (క ృష?వేణి టాలెంట్ స్కూల్)నందు ఫస్ట్ యాన్యువల్ డే సెలబ్రేషన్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.చిన్నారుల ఆసక్తికరమైన న ృత్యాలతో అందరి మన్నలను ఆకట్టుకున్నాయి.ముఖ్యఅతిథిగా తిమ్మాపురం టిడిపి అధ్యక్షుడు ఉల్లి మధు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.స్కూల్ కరస్పాండెంట్ అనురాధ మాట్లాడుతూ పిల్లలకి చదువుతో పాటు అన్ని రంగాలలో ముందుకు రావాలని చిన్నారులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో నరహరి సత్యం,ప్రజా ప్రతినిధులు,పాఠశాల సిబ్బంది,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు






## రాలుతున్న చినుకులు వరి , మిరప,రైతుల వెన్నులో వణుకు



**దొర్నిపాడు మార్చి 22 పల్లె వెలుగు** అకాల వర్షం ,గాలి,వాన చినుకులు రాలుతుండడంతో వరి,మిరప పంటలు సాగు చేసిన రైతుల వెన్నులో వణుకు మొదలైంది ,ఖరీఫ్లో సాగు చేసిన పంటలు చేతికి రావడంతో రబీలో సాగుచేసినవరి, మిరప, కొర్ర,కంది వంటివివిధ రకాల పంటలు రైతులు సాగు చేశారు ,వరి,పొట్ట వెన్ను దశలో ఉండగా మిరప పంట కోత దశలో ఉన్నాయి ,కంది పంట కంకి కాయలతో ఉండడంతో గాలివాన మెరుపులతో బీభత్సవంగా వస్తుండడంతో వేసిన పంటలు నేల రాగుతాయని, కళాలలో ఎండబెట్టిన మిర్చి తడిసి పోతుందనే భయంతో రైతులు టార్ ఫాల్ పట్టలు కప్పుకుంటూ పంటలను కాపాడుకుంటున్నారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వరి పంట చివరి దశలో ఉంది కేసికి నీరు వచ్చాయి అని ఆనందపడుతుంటే అకాల వర్షంతో చేతికొచ్చిన పంటలు నాశనం అవుతాయని భయంతో రైతుల వెన్నులో వణుకు మొదలైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వరుణ దేవుని దయవల్ల నష్టం వాటిల్లకుండా రైతులకు పంటలు చేతికొస్తే బాగుంటుందని కోరుతున్నారు రైతుల దురద ృష్టవశాత్తు వాన రూపంలో వెంటాడి పంట నష్టాలు జరిగితే ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు కోరుచున్నారు

## లక్ష్మి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమములు

### సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం చేస్తున్న మహిళలు



**రుద్రవరం ప్రతినిధి మార్చి 22 పల్లె వెలుగు** రుద్రవరం మండల కేంద్రంలో గల శ్రీ కాశీ విశ్వేశ్వర ఆంజనేయ స్వామి మరియు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మరియు అమ్మవార్లకు పూజారి రామడుగు కౌశీ విశ్వనాథ శర్మ పూజలు నిర్వహించి భక్తులకు అర్చన కార్యక్రమం నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. సాయంత్రం మహిళలు సామూహిక విష? సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం నిర్వహించిన పూజలలో పాల్గొన్నారు. రుద్రవరం మండల పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరం లో 250 మీటర్లు నూతన డ్రైనేజీ నిర్మాణ పనులు.

### నూతన కల్వర్టు పనులను పరిశీలిస్తున్న ఆర్డబ్ల్యూఎస్ ఏఈ.



**రుద్రవరం ప్రతినిధి మార్చి 22 పల్లె వెలుగు** మండల కేంద్రంలోని దళిత కాలనీ నుండి పోలీస్ స్టేషన్ మీదుగా 250 మీటర్లు మేర పొడవు గల నూతన డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రమణ్యం తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కల్వర్టు పనులను ఆయన పరిశీలించారు. మండలంలో నూతన డ్రైనేజీ కాలువల ఏర్పాటు వల్ల పారిశుద్ధ్యం లోపించకుండా ఉంటుందన్నారు. దీంతో వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

## బైకు ను ఢీకొన్న టిప్పర్ -అక్కడికక్కడే వ్యక్తి మృతి.



**బేతంచెర్ల: మార్చి 22, పల్లె వెలుగు** బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో బైకును టిప్పర్ ఢీకొని వ్యక్తి మ ృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు, గూడూరు మండలం నాగలాపురం గ్రామానికి చెందిన కురువ సుధాకర్ అనే వ్యక్తి, శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి ఆలయానికి ద్విచక్ర వాహనపై వెళ్లి స్వామివారిని దర్శించుకొని, తిరుగు ప్రయాణంలో వస్తున్న సందర్భంగా, ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో 340 బి హైవే రోడ్డుపై,సుధాకర్ బైక్ ను టిప్పర్ ఢీకొనడంతో,తీవ్ర గాయాల పాలై,అక్కడికక్కడే కురువ సుధాకర్ మరణించారు. మ ృతునికి భార్య పిల్లలు ఉన్నారని బంధువులు తెలిపారు. సమాచారం అందుకున్న బేతంచర్ల సిఐ డి.వెంకటేశ్వరరావు , ఎస్ ఐ రమేష్ బాబు తమ సిబ్బందితో జరిగిన సంఘటన స్థలానికి చేరుకొని కురువ సుధాకర్ ని టిప్పర్ వాహనం ఏ విధంగా ఢీ కొట్టిందని క్షుణ?ంగా పరిశీలించి కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు. అలాగే ట్రాఫిక్ అంతరాయం కలగకుండా నిర్వహించారు.

## అన్న ప్రసాదానికి విరాళం

**శ్రీశైలం మార్చి 21 పల్లె వెలుగు** దేవస్థానం నిర్వహిస్తున్న ప్రాణదాన ట్రస్టుకు విరాళం రూ. 1,00,011/-లను శ్రీ బి పల్లవి, నెల్లూరు వారు, గో సంరక్షణ పథకానికి విరాళ పథకం రూ. రూ. 1,00,011/-శ్రీ బి. మౌనిక, నెల్లూరు వారు, అన్నప్రసాద వితరణకు విరాళం రూ. 1,00,011/-లను బి. యామిని సురేష్ రెడ్డి, నెల్లూరు, అన్నప్రసాద వితరణకు విరాళం రూ. 1, 00,011 శ్రీ బసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గో సంరక్షణ పథకానికి విరాళ పథకం రూ. రూ. 1,00,011/-లను బసిరెడ్డి సాయిచరణ్, నెల్లూరు వారు విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి జి. స్వాములు, పర్యవేక్షకులు టి. హిమబిందు, నాగరాజులకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి



# అంగన్వాడీలకు ముగిసిన శిక్షణ తరగతులు

**పౌష్టికాహారం తోనే రోగ నిరోధక శక్తి. సిడిపిఓ**

**ఆటల పోటీల్లో ఉత్సాహంతో పాల్గొన్న అంగన్వాడీలు**

**పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు**

నందికొట్కూరు మార్చి 22 పల్లె వెలుగు పౌష్టికాహారంతోనే రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ సిడిపిఓ కోటేశ్వరి అన్నారు. శనివారం స్థానిక పట్టణంలోని అల్లూరు రోడ్డులో ఉన్న స్థానిక మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలకు పోషన్ బి- పడాయి బి పై జరుగుతున్న శిక్షణా కార్యక్రమం ముగిశాయి. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పుట్టిన పిల్లల జాబితా ,గరవేతుల జాబితా ,యుక్త వయసులో ఉండే బాలికల తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలలో పేరు నమోదయి ఉండాలని సూచించారు .గరిణేులు, బాలింతలకు, చిన్నారులకు మంచి పౌష్టికాహారం. తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులను తట్టుకునే శక్తి పెరుగుతుందన్నారు.పిల్లల ఆహారంలో విటమిన్ ఏ అధికంగా ఉండే ఆకుపచ్చ ఆకు కూరలు, పసుపు, నారింజ, పాలు, గుడ్లు వంటి వాటిని అధికంగా తీసుకునేలా అవగాహన కల్పించాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. అనంతరం.ఐసీడీఎస్ సూపర్ వైజర్ లు ఆశీర్వాదమ్మ ,వెంకటేశ్వరమ్మ , అనురాధల ఆధ్వర్యంలో మూడవరోజు అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం ముగిసిన వెంటనే అంగన్వాడీ కార్యకర్తలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు అంగన్వాడీలు



ఉత్సాహంతో ముందుకు వెళ్లి పోటీలలో పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పట్టణ గ్రామీణ సూపర్వైజర్లు ఆశీర్వాదమ్మ ,వెంకటేశ్వరమ్మ ,అనురాధ , అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మం హైందవం మతం కాదు అది ఒక జీవన శైలి.

**రాధా మనోహర్ దాస్ ప్రభు**



సిరివెళ్ల పల్లె వెలుగు సిరివెళ్ల మండల పరిధిలోని గోవింద పల్లి గ్రామంలో శ్రీరామ జయరామ జప యజ్ఞ సప్తాహంలో భాగంగా శనివారం నాడు ముఖ్యఅతిథిగా భగవద్గీత ప్రచారకులు శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్ దాస్ ప్రభు గారు పాల్గొనడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మమే హైందవానికి ప్రాతిపదిక అని సనాతనమంటే అతి పురాతనం కానీ నిత్య నవీనం అని సత్యం, పరోపకారం, త్యాగం, సేవ, ప్రేమ, ఇవన్నీ సనాతన మార్గాలు, ఈశ్వరుడు, వెంకటేశ్వరుడు, రాముడు, క ృషు?డు అందరూ వేర్వేరు రూపాల్లో హైందవం కొలుచుకుంటున్న దైవాలు. మతాలు వేరైనా దైవం ఒకటే అని సనాతన ధర్మం చెబుతుంది. మహర్షుల తపఫలంగా, వారి దర్శనిక ద ృక్పథానికి నిదర్శంగా మానవ జాతికి లభించిన వరం సనాతన ధర్మం అని ప్రతి యుగంలోనూ కాలానికి అనుగుణంగా వచ్చే మార్పులను తట్టుకుంటూ ప్రపంచానికి ఈ సనాతన ధర్మం ఒక నీతి సూత్రంగా మనుషులంతా పాటించాల్సిన సాంఘిక జీవనదర్శంగా ఇతరులకు మార్గదర్శకంగా నిలిచిందనీ రామ నామాన్ని జపిస్తే మనసుకు ప్రశాంతత లభిస్తుందనీ, ఎటువంటి బాధలు, కష్టాలు దరి చేరావని వారి ఈ సందరరేగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ వైవి రామయ్య, నడిపి సుబ్బారెడ్డి, క ృషా?రెడ్డి, నాగమల్లేశ్వర్ రెడ్డి, భజన భాస్కర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శీను, పార్వతీశం, నిరంజన్, రమణ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో తీర్మానం చేసి మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు**

**ముప్పై ఏళ్ల పోరాటం చేసిన మాదిగల ముద్దు బిడ్డ పద్మశ్రీ మంద క్రిష? మాదిగ అన్నకు పాదాభివందనం,,,,**

**హలహర్వి గ్రామ దళిత టీడీపీ నాయకులు**



నందవరం పల్లె వెలుగు మార్చి 22 రాష్ట్రంలో ముప్పై ఏళ్ల నుండి ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న తరుణంలో ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో తీర్మానం చేసి మాదిగలు ముప్పై ఏళ్ల న్యాయ వర్గీకరణకు అండగా నిలిచిన సీఎం నారా చంద్రబాబు నాయుడుకి,యువ నేత విద్యా,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,హోం మంత్రి అనితకి,ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డికి,అసెంబ్లీలో తీర్మానం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అని హలహర్వి గ్రామ దళిత టీడీపీ నాయకులు పేర్కొన్నారు.నందవరం మండలం హలహర్వి గ్రామంలో ఎస్సీ కాలని నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి గ్రామ దళిత టిడిపి నాయకులు పాలాభిషేకం చేసి,హర్షం వ్యక్తం చేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మాదిగలకు ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ కు అండగా నిలిచిన సీఎం నారా చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర మాదిగలు అందరూ కట్టుబడి ఉన్నామని,రాష్ట్రంలో మాదిగలు సంక్షేమం,అభివ ృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అని వారికి ప్రత్యేక ధన్యవాదాలు అని వారు అన్నారు.ముప్పై ఏళ్ల నుండి మాదిగ జాతి కోసం పోరాటం చేస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద క్రిష? మాదిగ అన్నకు పాదాభివందనమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి సీనియర్ నాయకులు యం ప్రభుదాసు,యం చిన్నదావీదు,సురేష్,యేసేపు, ఆనందు,ఇమ్మానీయేలు,ఆంధ్రయ్య,జి దుబ్బన్న,ముక్కరన్న,ప్రభాకర్,గాలి సంసోన్,పౌలు,దేవిడ్,జాన్,పెద్దయ్య, జయరాజు,ఏసేపు,భూషణం,జయన్న, బుడ్డన్న, ఏసన్న,బంగారి,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతుల గురించి అవగాహన కార్యక్రమం..

**గడివేముల ఎంపీడీవో వాసుదేవ గుప్త.**

గడివేముల పల్లె వెలుగు నంద్యాల జిల్లా గడివేముల మండలంలో మండల మహిళా సమైక్య భవనంలో నిర్వహించిన సమావేశంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ పై శిక్షణ తరగతుల గురించి ఎంపీడీవో వాసుదేవ గుప్తా ప్రత్యేక సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో మండలానికి ఒక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి అందులో 25 కుట్టుమిషన్లు ఏర్పాటుచేసి ఉదయం 50 మందికి మధ్యాహ్నం నుండి నిర్వహించే శిక్షణ తరగతులకు 50 మందికి ప్రతిరోజు 100 మందికి శిక్షణ తరగతులు నిర్వహిస్తారు, మహిళలకు ఆసక్తి గలవారు కాలవ్యవధి కనీసం మూడు నెలలు ఉంటుంది వీటికి సంబంధించిన దరఖాస్తులను ఆయా గ్రామాలలో గ్రామ సచివాలయం నందు మహిళలు ఆన్లైన్ ద్వారా వారి పేర్లు నమోదు చేసుకోన వచ్చును, ఇందులో బీసీ, ఓసి, మైనారిటీ, ఈ బీసీ,కులాలకు సంబంధించిన మహిళలకు ఈ ఉచిత శిక్షణ కార్యక్రమం ద్వారా వారికి నేర్పించి శిక్షణ పూర్తి అయిన అనంతరము ఉత్తీర?త సాధించిన కరపత్రంతోపాటు కుట్టు మిషన్ ఉచితంగా పంపిణీ చేస్తారని గడివేముల ఎంపిడిఓ వాసుదేవ గుప్త,తెలిపారు. ఈ కార్యక్రమంలో గడివేముల ఏపిఎం నాగరాజు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎల్లమ్మ, (డి ఎం జి) రవికుమార్,సీసీలు చెన్నయ్య, మహబూబి,ఎన్ చెన్నయ్య ఇతర గ్రామాల మహిళలు మరియు వివోఏలు మొదలగున వారు పాల్గొన్నారు.



## వినూత్న అగ్రి టెక్ ఎల్.ఎల్. పి వారి ఎరువులు భూమికి ప్రాణం రైతులకు లాభం

**పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి.**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె. కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరు మండలంలోని ఎర్రకోట, సిరాల దొడ్డి గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగం టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్అవనీ న్యూట్రిసోల్ - 22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన జిఎం శ్రీనివాస్ రెడ్డి,ఏ ఎస్ ఎం లింగన్న, ఫీల్డ్ స్టాప్ నాగేష్ రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చారిత్రక ఘట్టం: అగలి దళిత నాయకులు



అగలి పల్లె వెలుగు మార్చి 22: రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో కల్పించిన 15 శాతం రిజర్వేషన్ ఫలాలు ఎస్సీ లోని 59 ఉప కులాలకు సమానంగ దక్కాలంటే ఎస్సీ వర్గీకరణతోనే సాధ్యమని మందక ృష? మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ని స్థాపించి, 30 సంవత్సరాలు సుదీర ఉద్యమాలు, పోరాటాలు చేసిన ఫలితంగానే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధ్యమైయిందని వక్తులు కొనియాడారు. ఎమ్మార్పీఎస్ మూడు దశబ్దాదల నుండి నిర్విరామంగ ఉద్యమాలను, త్యాగలను, గుర్తించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక చొరవచూపడం వల్ల, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రలకు అప్పగిస్తూన్నట్లు సుప్రీం కోర్ట్ ధర్మసానం చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేత ృత్వం లో తీర్మానిచారు. తీర్పు వెలువడిన 2 నెలలలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో రిటైర్డ్ ఐఏఎస్ రాజీవ్ రంజన్ మిశ్రా ద్వారా ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేసారు. కమిషన్ సభ్యులు రాష్ట్రం మొత్తం పర్యటించి ప్రజల అభిప్రాయాలును సేకరించి మిశ్రా అధ్యక్షతన ప్రభుత్వానికి నివేదిక అందచేసారు. నివేదికలో మెజారిటీ సభ్యులు ఎస్సీ వర్గీకరణ జరిగితేనే 59 ఉప కులాలకు రిజర్వేషన్లో సమ న్యాయం జరుగుతుందని అభిప్రాయం పడ్డారు. మెజారిటీ ప్రజల అభిప్రాయాని పరిగణలోకి తీసుకొన్న రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఏక గ్రీవంగా తీర్మానించడం జరిగింది. దశబ్దాల ఎస్సీ వర్గీకరణ కళను నెరవేర్చి భవిషత్తు తరాల బంగారు భవితకు బాటలు వేసిన సందర్బంగా అగలి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి లో తాలూక ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంద క ృష? మాదిగ చిత్ర పటాలకు పాలభిషేకం చేసి, కూటమి ప్రభుత్వానికి క ృతజ్ఞతలు తెలియ చేసారు. అనంతరం నాయకులు బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచుకొని, సంబరాలు జరుపుకొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు నాగోజి, మండల ఎస్సీ సెల్అధ్యక్షుడు బూతురాజు, రిపోర్టర్ హనుమంతరాయుడు, మాజీ సర్పంచ్ లింగరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బ్యాడగెర లోకేశ్, ఇనగలూరు కృతప్ప, మాజీసర్పంచ్ నిగప్ప, శివరాజకుమార్ మాదిగ సోదరులు, దళిత నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ జల దినోత్సవం

అమరాపురం పల్లె వెలుగు మార్చి 22: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కేంద్రాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రపంచ జల దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందరరేగా ఏపీవో జగదీష్, తెలుగుదేశం పార్టీ అమరాపురం మండల కన్వీనర్ గణేష్, మండల రైతు ప్రధాన కార్యదర్శి నాగరాజు, వలస చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు తిప్పే స్వామి తదితరులు మాట్లాడుతూ ప్రతి నీటి బొట్టను సద్వినియోగం చేసుకోవాలని, ఆదా చేయాలని గ్రామాల్లో ఫారం ఫండ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందరరేగా వలస గ్రామపంచాయతీలో భూమి పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ హనుమంతరాయ, వలస మాజీ సర్పంచ్ రాధమ్మ చంద్రశేఖర్, అగ్రహారం సర్పంచ్ ధనుంజయ, ఫీల్డ్ అసిస్టెంట్ దేవరాజు, ఉపాధి హామీ సిబ్బంది మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో జరుగుతున్న అవినీతిపై జిల్లా ఎస్పీ సమగ్ర విచారణ జరిపించాలి




నంద్యాల క్రైమ్ . మార్చి 22 .పల్లె వెలుగు:నంద్యాల పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో చలానా మామూళ్ల పేరుతో జరుగుతున్న అవినీతిపై జిల్లా ఎస్పీ సమగ్ర విచారణ జరిపించి అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సీపీఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ అన్నారు.ఈ సందరరేగా పై నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో అధికారులు నిబంధనలు. చలానా. పేరుతో మామూళ్ల వసూలు చేస్తుండడం జరుగుతుందని పైకి మాత్రం కఠినంగా నిబంధనలను అమలు పరుస్తున్నామని చెప్పడము బాధాకరమైన విషయం గతంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మీద కథనాలు ఎప్పుడు రాలేదని ఒక కానిస్టేబుల్ వ్యాపారాలు చేస్తున్న వారిని బెదిరించి మామూళ్ల వసూలు చేస్తున్నాడం గమనించి సిపిఐ నాయకులు జిల్లా ఉన్నదానికార్లకు తెలియపరచగా అతన్ని ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడం జరిగిందని తెలిపారు.ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా ట్రాఫిక్ నిబంధనలు పేరుతో ప్రజలను భయభ్రాంతులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేయడము జరుగుతుందని నేను మోనార్క్ ని నేను ఎవరి మాట వినను అంటూనే మరోపక్క తన స్టేషన్ పరిధిలో ఉన్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో జరుగుతున్న అవినీతిపై ఏమాత్రం సమాధానం చెప్తారని ఆటో స్టిక్కర్లపై దోపిడీ చలానా రూపంలో అవినీతి అందులో ఇతనికి భాగస్వామి ఉంటుందని భావిస్తున్నామని వెంటనే ఉన్నత పోలీసు అధికారులు ట్రాఫిక్ స్టేషన్లో జరుగుతున్న అవినీతి చలాన్ రూపంలో దోపిడీలపై సమగ్ర విచారణ జరిపించి అవినీతికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఈ సందరరేగా పై నాయకులు హెచ్చరించారు.

## దళితులకు, ఇల్లు, స్మశానవాటిక లేని గ్రామం ఉండకూడదు: ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల





మడకశిర/అమరాపురం పల్లె వెలుగు మార్చి 22: నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా ఇల్లు మంజూరు చేయాలని శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్. రాజు రెవిన్యూ అధికారులకు సూచించారు. మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి తో కలిసి 5 మండల రెవెన్యూ అధికారులతో ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..ఇల్లులేని దళితుడు ఉండకూడదు, శ్మశానం లేని గ్రామం ఉండకూడదని, అర్హులైన ప్రతి పేదవాడికి పార్టీలకతీతంగా ఇళ్లు మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా బీపీలలో కూడా పేదలు ఎక్కువగా ఉన్నందున అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇవ్వాల్సిందే అని తేల్చిచెప్పారు. ముఖ్యంగా గ్రామాల్లో పేదలకు పొజిషన్ సర్టిఫికెట్ జారీ విషయంలో వీఆర్ఓలు చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని...ఇళ్ల మంజూరు విషయంలో ఎవరైనా పేదల దగ్గర డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రెవిన్యూ అధికారులు, సిబ్బందిని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా ఇళ్ల పట్టాలు ఇచ్చి పేదల సొంతింటి కలను నెరవేర్చడానికి సహకరించాలని రెవిన్యూ అధికారులను ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు కోరారు. ఈ కార్యక్రమంలో 5 మండలాల రెవిన్యూ అధికారులు, సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి ఫరూక్ ను పరామర్శించిన మాజీఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి



ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 22 పల్లె వెలుగు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ సతీమణి షహనాజ్ హైదరాబాదులోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో అనారోగ్యం కారణంగా మరణించారు. విషయం తెలుసుకొని శనివారం నాడుమంత్రి ఫరూక్ ను వారి కుటుంబాన్ని మాజీ శాసన మండలి సభ్యులు గంగుల ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంగుల నాని పి పి నాగిరెడ్డి ఓదార్చే సానుభూతి తెలిపి పరామర్శించారు.

## నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న గడివేముల ఎస్సై సిసి నాగార్జున రెడ్డి...



గడివేముల పల్లె వెలుగు నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల పరిధిలోని పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐ సీసీ నాగార్జున్ రెడ్డి వ ృత్తిరీత్యా తనదైన శైలిలో జిల్లా ఉన్నత అధికారులు ద ృష్టిలో మండలంలో గ్రామాలలో నెర సమీక్ష ఇతర ప్రజా సమస్యలను వీటిని పరిష్కరించేందుకు క ృషి చేసిన పనుల గురించి అధికారుల ద ృష్టిలో మరియు జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమస్యలను పరిష్కరించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలను ఆధారంగా చేసుకుని ఉత్తమ అవార్డు ఎంపిక కు ఎన్నికైన గడివేముల ఎస్సై సీసీ నాగార్జున రెడ్డిని నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా,మరియు ఏ.ఎస్.పి జావలి మేడమ్ గారి చేతుల మీదుగా ప్రశంస పత్రాలుతో అభినందించారు, స్టేషన్ పనిచేస్తున్న సిబ్బంది, నాయకులు,అటు ప్రజలు ఎస్సై నాగార్జున రెడ్డి అభినందన వెల్లువలు తెలియజేశారు..

## గడివేముల మండల పరిధిలో వాహనాల తనిఖీ చేపట్టిన ఎస్సై నగర్జున్ రెడ్డి..




నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం బూజనూరు బిలకల గూడూరు గ్రామాల వద్ద ఉన్న క్రాస్ రోడ్ వద్ద ఈరోజు ఉదయం ఎస్సై నాగార్జున రెడ్డి వాహనాల తనికి చేపట్టారు ఈ కార్యక్రమంలో అధికలోడుతూ వస్తున్న వాహనాలను గుర్తించి మరియు మోటార్ సైకిల్ పై వెళ్తున్న వాహనదారులకు హెల్మెట్ లేని వారికి, డ్రైవింగ్ లేకుండా వాహన నడిపె వారికి, కరపత్రాలు లేని వారికి వాహనాలను గుర్తించి అలాంటి వాటిని జరిమానాలు విధించడం జరిగినది. వాహనదారులు ఇప్పటికైనా వాహనానికి సంబంధించిన కరపత్రాలు ఇన్సూరెన్స్ హెల్మెంటు డ్రైవింగ్ లైసెన్సు కచ్చితంగా వాహనంలో ఉంచుకోవాలని చిన్న వాహనంలో అనగా కారు లాంటిది డ్రైవింగ్ చేసే వాహదారులు కచ్చితంగా సీటు బెల్టు ధరించి వలెను అని గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు ములుగు జిల్లా కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ విజయవంతం చేయండి..

## కాడపాక శ్యామ్ మాదిగ

ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 22పల్లె వెలుగు వెంకటాపూర్ (రామప్ప) న్యూస్:

30 ఏళ్ల సుదీర్ఘ దండోరా ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగబోతున్న ఈ విజయాన్ని ప్రధానంగా మాదిగ అమరవీరులకు అర్పిస్తూ.... తన జీవితాన్ని సమాజానికి త్యాగం చేసిన... పద్మశ్రీ మాన్యశ్రీ మందక ృష? మాదిగ అన్న గారి పిలుపు మేరకు..... ప్రభుత్వ ఆసుపత్రి ఎదురు నుంచి మొదలుకొని, బస్టాండ్ ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు..లి పదవ తరగతి పరీక్షలను



ద ృష్టిలో పెట్టుకొని.... భారీ శాంతియుత విజయోత్సవ ర్యాలీని నిర్వహించడం జరుగుతుంది. మాదిగల చిరకాల ఆకాంక్ష అయినటువంటి ఎస్సీ వర్గీకరణ మంద క ృష? మాదిగ గారి ఆధ్వర్యంలో నెరవేరి అమలవుతున్నందుకు స్వాగతిస్తూ భారీ సంస్కృతిక శాంతియుత విజయోత్సవ భారీ ర్యాలీకి పెద్ద ఎత్తున విజయవంతం చేయవలసిందిగా వెంకటాపూర్ (రామప్ప) మండలాల అధ్యక్షులకు మండల సీనియర్ నాయకులకు గ్రామ అధ్యక్షులకు ప్రతి యొక్క దండోరా కార్యకర్తకు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాను

# గిరిజనుల హక్కుల సాధనకు “చలో మానుకోట”ను విజయవంతం చేయాలి.

## చలో మానుకోట కరపాత్రావిష్కరణ. ఎల్ హెచ్ పి స్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్

కేసముద్రం, మార్చి 22 పల్లె వెలుగు: కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండాలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఈనెల 29న మానుకోటలో ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో గిరిజనుల హక్కుల సాధనకై జరిగే చలో మానుకోట సభను విజయవంతం చేయాలని కోరుతూ ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు అజ్మీర బాలు నాయక్, గుగులోతు నరేష్ నాయక్, వాంకుడోత్ వెంకన్నల ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 12 శాతం గల జనాభా కలిగి ఉన్న గిరిజనులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి గంపగుత్తగా ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను, ఎంపీలను గెలిపించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం కావస్తున్నా కూడా గిరిజనులకు ఎస్టీ కార్పొరేషన్ నిధులు గాని, ట్రైకార్ లోన్లు గాని రాలేదని, గిరిజనుల అభివ ృద్ధి కోసం రూ.350 కోట్లు కేటాయించారు కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా బడ్జెట్ విడుదల చేయలేదని అన్నారు. లంబాడి సామాజిక వర్గానికి చెందిన వారికి మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లంబాడీల మాత ృభాషా గోర్ బోలిని గుర్తించి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సమగ్రమైన కుల గణన చేపట్టి రాష్ట్రంలో 12 శాతం, కేంద్రంలో 14 శాతం వరకు రిజర్వేషన్ కల్పించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని కోరారు. కుల వర్గీకరణలో క్రీమీలేయర్ ను పాటించి రిజర్వేషన్లను జీరో చేసే కుట్రను విరమించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్న తండాలు, గుడాల గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి వాటి అభివ ృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఏజెన్సీ చట్టాలను 100 శాతం అమలు చేయాలని అన్నారు. మైదాన ప్రాంతాలలో ఉండే ప్రతి జిల్లాలలో మైదాన ప్రాంత ఐటిడిఏ లను ఏర్పాటు చేసి గిరిజనులు అభివ ృద్ధి చెందే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ విధానంలో ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. అతిపెద్ద గిరిజన జిల్లా మహబూబాబాద్ లో గిరిజన మ్యూజియంను ఏర్పాటు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో లంబాడీల కోసం కమ్యూనిటీ హాల్ లను నిర్మించాలని కోరారు. గురుకులాలు, ఆశ్రమ వసతి గ ృహాలలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రెవిన్యూ చట్టాన్ని వెంటనే అమలు చేసి గిరిజనులకు సంబంధించిన భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించి గిరిజనుల భూములు కబ్జాకు గురికాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తేజ్యా నాయక్, బాలు నాయక్, మంగ్యా నాయక్, వీరు నాయక్, సేవ్యేందర్ నాయక్, లక్ష్మ నాయక్, బిచ్చు నాయక్, నరేష్ నాయక్, యోగి నాయక్, మారుతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆసరా పెన్షన్ ధరఖాస్తులకు అవకాశం కల్పించాలి.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్.



కేసముద్రం, మార్చి 22 పల్లె వెలుగు :తెలంగాణ రాష్ట్రంలో కొలువు దీరిన ప్రజాప్రభుత్వం వ ృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల కోసం అందించే ఆసరా పెన్షన్ ధరఖాస్తుల కోసం కల్పించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష?వర్ధన్ ప్రజా ప్రభుత్వాన్ని కోరారు. శనివారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా సదరం క్యాంపుల ద్వారా దివ్యాంగ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని, వైకల్య ధ్రువీకరణ పత్రాలు పొంది ఏళ్లు గడుస్తున్నా కూడా పెన్షన్ పొందలేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ ృద్ధులు, వితంతువుల పరిస్థితి మరీ దయనీయంగా మారిందని అన్నారు. గత ప్రభుత్వ హయంలో నిర్లక్ష్యానికి గురైన వ ృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ప్రస్తుత ప్రజా ప్రభుత్వం చేయూతనందించి, ప్రజా సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, జవాబుదారీతనంతో అమలు చేయాలని అన్నారు. ప్రజా సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ అధికారులకు పూర్తిస్థాయి నిర్దిష్టమైన మార్గదర్శకాలు, స్వేఛను ఇవ్వాలని, రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా పథకాలను నిజమైన లబ్ధిదారులకు అందెలా అమలు చేసినప్పుడే ప్రజల్లో ప్రభుత్వం మీద విశ్వాసం, నమ్మకం ఏర్పడుతాయని, జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో స్థానిక ప్రజాప్రతినిధులుగా చెప్పుకునే కొందరు శాసన సభ్యుల ఆదేశాలతో ఎంపీడీవోలకు లబ్ధిదారుల వివరాలు పంపి లిస్ట్ ఫైనల్ చేశారన్న వాస్తవాన్ని ప్రజలు గ్రహిస్తున్నారని అలాంటి అధికారుల వ ృత్తి నిబద్ధతను వారికే వదిలేస్తున్నామని ఇకనైనా సంక్షేమ పథకాల అమలులో కచ్చితమైన నిబంధనలు పాటిస్తూ అమలుచేయాలని, తక్షణమే ఆసరా పెన్షన్ ల దరఖాస్తుల ప్రక్రియకు అవకాశం కల్పించేలా సంబంధిత అధికారులను, ప్రజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎస్ఎల్‌బీసీ సొరంగం ఘటన... ప్రభుత్వంపై హరీశ్ రావు ఘాటు విమర్శలు




పొట్టకూటి కోసం వచ్చి ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకుపోయిన వారిని తలుచుకుంటే గుండె తరుక్కుపోతుందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సహాయక చర్యల్లో ఎందుకింత జాప్యం జరుగుతోందని ఆయన ప్రశ్నించారు. నెల రోజులు గడుస్తున్నా... సొరంగంలో చిక్కుకుపోయిన వారు ఏమయ్యారో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక కార్మికుడి మ ృతదేహం వెలికితీయడం తప్ప మిగిలిన ఏడుగురి జాడ గుర్తించలేకపోయారని విమర్శించారు. సహాయక చర్యలు ఆలస్యం కావడంలో ప్రభుత్వ వైఫల్యం కూడా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి, బాధిత కుటుంబాలు అనుభవిస్తున్న తీవ్ర ఆవేదనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. సొరంగంలో చిక్కుకుపోయిన మిగిలిన కార్మికుల పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన రావాలని డిమాండ్ చేశారు. ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యల విషయంలో మంత్రులు చెప్పిన గడువు ముగిసిందని హరీశ్ రావు అన్నారు. కానీ సహాయక చర్యల్లో మాత్రం ఎలాంటి పురోగతి కనిపించలేదని మండిపడ్డారు. ఈ ఘటనపై ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగినప్పటి నుంచి ఈ నెల రోజులుగా చేపట్టిన సహాయక చర్యలపై పూర్తి వివరాలు వెల్లడించాలని ఆయన అన్నారు.

# డిటిఎఫ్ కేసముద్రం మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.





కేసముద్రం, మార్చి 22( పల్లె వెలుగు: కేసముద్రం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శనివారం నిర్వహించిన సమావేశంలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కీర్తి నాగయ్య, ప్రధాన కార్యదర్శిగా దేవరాజు మల్లేశం, జిల్లా కౌన్సిలర్లుగా మూడు బీముడు, గంగుల శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి కక్కెర్ల క ృష?మూర్తి మాట్లాడుతూ నాణ్యమైన విద్య అత్యుత్తమ భవిష్యత్తుకు పునాది అని డిప్యూటీ సీఎం తన బడ్జెట్ నివేదికలో పేర్కొన్నారు. నాణ్యమైన విద్య అందించడానికి సరియైన నిధులు కేటాయించకుండా నాణ్యమైన విద్య ఎలా అందుతుంది. అతి తక్కువ బడ్జెట్ ని కేటాయించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామని, పదిహేను శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పటికి రెండు సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టి తగినంత నిధులు కేటాయించకపోవడం విద్యపై నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఈ సంవత్సరం రూ.21292 కోట్లు కేటాయించినా అవి ఏ మూలకు సరిపోవని, ఇంత తక్కువ బడ్జెట్ తో నాణ్యమైన విద్య ఎట్లా సాధ్యమవుతుందో ఆలోచించాలన్నారు. భవిష్యత్తుకు పునాది వేస్తామని చెప్పి విద్యకి అతి తక్కువ బడ్జెట్ కేటాయింపుల ద్వారా ఏ రకమైన విద్యను అందించబోతున్నరో అర్థమవుతుందన్నారు. ఒకవైపు ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బిల్లులు అలాగే ఉన్నాయి, డిఏలు రాలేదు, పిఆర్సీలు రాలేదన్నారు.

# ఫోక్సో బాధితుల ఖాతాల్లో రూ.20.75 లక్షలు జమ.

## భరోసా సెంటర్ ను సందర్శించి భరోసా సేవలను సమీక్షించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాధ్ కేకన్.

కేసముద్రం, మార్చి 22 పల్లె వెలుగు: జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ చొరవతో 2022 నుంచి 2024 వరకు భరోసా కేంద్రం ద్వారా 56 మంది బాధితులకు ప్రభుత్వం తరపున రూ.20,75,000 (ఇరవై లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు) బాధితుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ పరిహారం మంజూరైన మొత్తం జిల్లా ఎస్పి ప్రత్యేక ఆసక్తితో సంబంధిత అధికారులతో చర్చించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాయిదా పడకుండా వెంటనే విడుదల జమ చేయించారు. ఈ విషయంలో క ృషి చేసిన మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్యను ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ప్రత్యేకంగా అభినందించారు. పరిహార పంపిణీ వివరాల ప్రకారం ఎఫ్ఐఆర్ దశలో 50 మంది బాధితులకు రూ.12 లక్షల 50 వేలు, చార్జిషీట్ దశలో 23 మంది బాధితులకు రూ.5 లక్షల 75 వేలు, తీర్పు (జడ్జిమెంట్)దశలో 5 మంది బాధితులకు రూ.2 లక్షల 50 వేలు జమ చేశారు. ఈ కార్యక్రమంలో భరోసా టీం జ్యోష?, జయశ్రీ, పార్వతి, రేణుక, మౌనిక, ఎస్బీ సిఐ చంద్రమౌళి, మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, రూరల్ ఎస్ఐ దీపిక, షీ టీం ఎస్ఐ సునంద, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదకరమైన వ్యర్థ పదార్థాల డంప్ యాడ్ ను తొలగించి ప్రజల ప్రాణాలు కాపాడాలి



ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 22 ఎమ్మిగనూరు సోగునూరు రోడ్డు సమీపంలో ఉన్న వ్యర్థ పదార్థాల డంప్ యాడ్ ను తక్షణమే తొలిగించి ఆ ప్రాంత ప్రజల ప్రాణాలను కాపాడాలని లిభారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ కార్యదర్శి జి రంగన్న తెలిపారు. సిపిఐ ఆధ్వర్యంలో జోగి కాలనీ ప్రజలతో కలసి ప్రమాదకరమైన వ్యర్థ పదార్థాల డంప్ యాడును సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలోని వ్యర్థ పదార్థాలను తీసుపోయి జోగి కాలనీ, జగనన్న కాలనీ,టిడ్కో గ ృహాల సమీపంలో డంపు చేయడం వల్ల ఆ ప్రాంత ప్రజలు దుర్వాసన ను పీల్చుతో అనారోగ్యాల పాలవుతున్నారని,పైగా డంపు యాడు లోని వ్యర్థ పదార్థాలను తగలబెట్టడంతో వచ్చే ప్రమాదకరమైన పొగ వల్ల పక్కనే ఉన్న జోగి కాలనీలో నిరుపేదలు జీవనం గడుపుతున్నారని,ఆ పొగను పీల్చడం ద్వారా ఊపిరి ఆడక అనేక అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నారనీ, ఈ పొగ వల్ల ఆ కాలనీలో సంవత్సర క్రితం ఇద్దరు చిన్నారులు మరణించడం జరిగిందని కాలనీ ప్రజలు ఆవేదనను వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ డంపు యాడ్ లో ఉన్న వ్యర్థ పదార్థాలను తినడానికి కుక్కలు వందల సంఖ్యలలో వస్తున్నాయని, ఆ కుక్కలు దారిన పోయే ప్రజలపై దాడి చేయడం జరిగిందని కాలనీ ప్రజలు తెలిపారు. కాబట్టి మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్న వ్యర్థ పదార్థాల డంపు యాడును తక్షణమే తొలగించి చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజల ప్రాణాలను కాపాడాలని,అదేవిధంగా డంపు యాడును పట్టణానికి దూరంగా ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో దశలవారి పోరాటాలకు శ్రీకారం చుడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మల్లికార్జున గౌడ్, నరసింహులు, రాజు, ఎల్లప్ప, మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ బాధ్యత.

## గడివేముల ఎస్ఐ సిసి నాగార్జున రెడ్డి.



నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం పరిధిలో ఉన్న ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ గురించి అవగాహన కార్యక్రమం గడివేముల ఎస్ఐ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ఆటో డ్రైవర్ల బాధ్యత గురించి నియమ నిబంధన గురించి కొన్ని సూచనలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని ఆయన తెలిపారు. వాహనం ఉండే ప్రతి ఒక్క డ్రైవర్ ఖచ్చితంగా లైసెన్స్ కలిగి ఉండాలి,వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్,సంబంధించిన కరపత్రాలు అన్ని వాహనంలో సరైన పత్రాలతో వాహనంలో ఉండవలెనని ఆయన తెలిపారు.శనివారం గడివేముల ఆటో యూనియన్ డ్రైవర్లకు , ద్విచక్ర వాహనదారులు, ప్రైవేటు వాహనదారులకు నిర్వహించిన ట్రాఫిక్ నిబంధనల గురించి ఈ మధ్య కాలంలో చాలా మంది వాహనాలు నడుపుతూ నిబంధనలు పాటించకపోవడం వల్లనే ప్రమాదా లు జరుగుతున్నాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు సెల్‌ఫోన్ మాట్లాడుతూ అతి వేగంగా వెళ్తూ ప్రమాదాల భారీన పడు తున్న సంఘటనలు చాలా ఉన్నాయి. లక్షలు పెట్టి వాహనాలు కొనుగోలు చేస్తున్నా హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాలుచోటు చేసుకుంటున్నాయన్నారు. ద్విచక్ర వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలను వెంట ఉంచుకో వాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, సుదూర ప్రయాణం చేసే డ్రైవర్లు విశ్రాంతి ప్రదేశంలో వాహనాలు ఆపుకొని నిద్రించడం మంచిదని, సమయస్ఫూర్తితో వాహనాలు నడపడంతో ప్రమాదాలు జరగవన్నారు. రా త్రివేళ రోడ్లపై వాహనాలు నిలపవద్ద న్నారు. ప్రతి ఒక్క వాహనదారులు వారిపై వారి కు టుంబాలు ఆధారపడి ఉన్నాయననే విష యాన్ని మర్చిపోవద్దన్నారు. ప్రతీ ఒక్కరికి నియమ నిబంధనలపై అవగాహన కల్పిం చేందుకు ఈరోజు మన గడివేముల పరిధిలో డ్రైవింగ్ గురించి ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు వాహనదారులు గడివేముల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# అనంత లో వర్షం జనాలా కు ఉక్క పోత నుంచి ఉపశమనం



అనంతరం మార్చి 22పల్లె వెలుగు అనంతపురం శనివారం రాత్రి చాలా బాగా వర్షము కురిసింది. సుమారు 20 నిముషాలు పాటు వాన ఒక ఊపు ఊపింది. రోడ్లపై వర్షంనీరు ప్రవేహించగా.. ట్రాఫిక్ అంతరాయం మొదలైంది. చిన్న, చితక వ్యాపారం చేసుకొనేవాళ్లు మాత్రం కాస్త ఇబ్బంది పడ్డారు. కానీ కొన్ని రోజులు గా ఉక్కపోత కు జనాలు చాలా ఇబ్బంది పడ్డా సంగతి తెలిసిందే ఈ వర్షం రాక తో జనాలు కాస్త ఊపిరి పీల్చుకొన్నారు. మరో రెండు రోజులు వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది.

# దొంగతనాలపై ప్రత్యేక బ ృందాలు ఏర్పాటు విచారిస్తున్నాం.యస్. ఐ. సాగర్

నార్పల( అనంతపురం జిల్లా) మార్చి 22పల్లె వెలుగు వేసవి సెలవులకు ఇతర గ్రామాలకు వెళ్లేటప్పుడు వస్తువులనుభద్రపారుచుకొని వెళ్లాలని, ఇంటి పరిసరాలు చుట్టూ సీసీ కెమెరలు అమర్చుకో వాలని ఎస్ఐ సాగర్ ఎస్ఐ సాగర్ శనివారం తెలిపారు. దొంగతనం జరిగినప్పుడు కే సును ఛేదించడానికి వీలవుతోందన్నారు. నార్పలలో జరిగిన ఏటీఎం చోరీ, బైక్ చోరీ జ్యువెలరీ షాప్ లోను క్రాసింగ్ సిలిండర్, స్టౌవ్ కేసులు రికవరీ చేశామన్నారు. ఇటీవల జరిగిన దొంగతనాలపై ప్రత్యేక బ ృందాలు ఏర్పాటు చేసి విచారణ చేస్తున్నామని పత్రికముఖంగా తెలియజేశారు.



# మీ రక్షణ, భద్రత - మా బాధ్యత..





## జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి ఐపిఎస్

**ములుగు జిల్లా బ్యూరో: మార్చి 22 పల్లె వెలుగు**

ములుగు జిల్లా, వాజేడు మండలం లోని కోయ వీరాపురం గ్రామాన్ని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి ఐ పి ఎస్ గారు సందర్శించారు. ఈ సందరరేగా ఎస్పీ గారు గ్రామస్థులతో మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత కోసం ములుగు జిల్లా పోలీసులు ఎల్లవేళలా పాటుపడుతూ ఉంటారని, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమతో పంచుకోవచ్చని ఈ సందరరేగా హామీ ఇచ్చారు. అదేవిధంగా మావోయిస్టులకు ఎవరు కూడా ఆశ్రయం కల్పించవద్దని, వారి చేసే సంఘ విద్రోహ చర్యలలో పాలుపంచుకోవద్దని ప్రజలకు సూచించారు. అలా చేయడంవల్ల వారితోపాటు జైలు పాలుకావాల్సివస్తుందనిచట్ట ప్రకారం శిక్ష అనుభవించవలసి వస్తుందని, దానివల్ల మీ కుటుంబాలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు, మావోయిస్టులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అదే విధంగా యువత చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలున్నా తమ ద ృష్టికి తీసుకురావాలని లేదా సమస్యలుంటే డయల్ 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ విధిగా ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. ఈ సందరరేగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నదని, ప్రభుత్వం తరపున రోడ్డు మంజూరుచేపించగలరని జిల్లా ఎస్పీ అభ్యర్థించారు. అలాగే తమ గ్రామం పరిధిలో సిఆర్పిఎఫ్ క్యాంపు ఏర్పాటు చేయాలని, మావోయిస్టుల రాకపోకలను అరికట్టాలని, తమకు రక్షణ కల్పించాలని అభ్యర్థించారు. ప్రజల అభ్యర్థనలకు స్పందించిన జిల్లా ఎస్పీ గారు రోడ్డు నిర్మాణ విషయమై త్వరలోనే కోయవీరపురం గ్రామానికి కొత్త రోడ్డు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అలాగే సిఆర్పిఎఫ్ క్యాంపు ఏర్పాటు గురించి పరిశీలిస్తామని వీలైనంత తక్కువ సమయంలో క్యాంపు ఏర్పాటు చేసేందుకు క ృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అనీష్ , వెంకటాపురం సిఐ కుమార్, ఎస్ఐ లు రాజ్ కుమార్, తిరుపతి, సివిల్ మరియు సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సే - పోలీసుల కర్తవ్యం





## జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి ఐపిఎస్

**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 22 పల్లె వెలుగు**

ములుగు జిల్లా, వాజేడు మండలంలోని కొంగాల గ్రామంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యం లో ఆ పరిసర ప్రాంత వాసులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథి గా హాజరైన సందరరేగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సే పోలీసు ల ప్రథమ కర్తవ్యం అని, ప్రజలకు నిత్య అవసరాలైన విద్య, వైద్యం అందక ఎవరు ఇబ్బంది పడకూడదు అని, ప్రజలకు విద్య వైద్యం అందుబాటులో ఉంటే ఆ ప్రాంత ప్రజలు అభివ ృద్ధివైపు అడుగులు వేస్తారని, కొంగాల వంటి సుదూర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉంచాలనే సదుద్దేశంతో ఈనాడు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. యువత చెడు వ్యసనాలకు లోనూ కాకుండా ఉన్నతంగా చదివి గొప్ప స్థాయికి చేరుకోవాలని పేర్కొన్నారు. ప్రజలు గంజాయి సాగు చేయవద్దని, గంజాయి పంట పండించడం, రవాణా చేయడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల మాయ మాటలు విని మోసపోవద్దని, అపరిచిత వ్యక్తులు అనుమానాస్పద వ్యక్తులు తారాస పడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా డయల్ 100 కు కాల్ చేసి తెలపాలి అని అన్నారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మెడికల్ క్యాంపు లో డాక్టర్ మధు కుమార్ (వాజేడు పిహెచ్ సి), డాక్టర్ రవితేజ (పీడియాట్రిక్ డాక్టర్)- తేజ హాస్పిటల్ ఏటూరునాగారం మరియు వారి వైద్య సిబ్బంది పాల్గొని ప్రజల ఆరోగ్య స్థితి గతులు పరీక్షించి, ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఎస్పి శివం ఉపాధ్యాయ, వెంకటాపురం సిఐ కుమార్, ఎస్సై లు రాజ్ కుమార్, తిరుపతి, క ృష? ప్రసాద్, మరియు సివిల్ అండ్ సీఆర్పీఎఫ్ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**అనూహ్యసంఘటన**- మెడికల్ క్యాంపుని ప్రారంభించిన తరువాత ఎస్పీ గారు బయలుదేరుతుండగా కొంగాల గ్రామ ఉపాధ్యాయుడు వచ్చి, కొంత మంది పిల్లలు బడికి రావడం లేదని, చెడు అలవాట్లకు గురి అవుతున్నారు అని చెప్పి బాధ పడినారు. వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ గారు, సదరు పిల్లల ను వారి తల్లి తండ్రులను పిలిపించి వారితో మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చినారు. ఆ వెంటనే గ్రామ ప్రజలతో మాట్లాడుతూ తల్లిదండ్రులు భాధ్యత గా తమ పిల్లల ను పాఠశాల కు పంపించాలి అని అన్నారు. ఈరోజు వారు చదువుని నిర్లక్ష్యం చేస్తే అది వారి భవిష్యత్తు పై ప్రభావం చూపుతుంది అని అన్నారు.

# ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రింక్ అండ్ డ్రైవ్ నిందితులకు కమ్యూనిటీ సర్వీస్ ప్రోగ్రాం





## ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన డ్రింక్ అండ్ డ్రైవ్ నిందితులకు శిక్ష లో భాగంగా కమ్యూనిటీ సర్వీస్ ప్రోగ్రాం ఇవ్వడం జరిగింది.. ములుగు ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వరరావు

**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 22పల్లె వెలుగు )**

ములుగు పోలీస్ స్టేషన్ పరిధి లో వాహన తనిఖీలలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారందరిని ములుగు కోర్ట్ నందు ప్రవేశపెట్టగా సబ్ కోర్ట్ జడ్జి శ్రీ కన్నయ్య లాల్ త్రాగి వాహనం నడిపి పట్టుబడిన వాహనదారులకు జరిమానాతో పాటు నాలుగు గంటల సమాజ సేవ చేయాలనీ అదేశించటం జరిగింది. అందులో భాగంగా ఈరోజు ములుగు పాత పోలీస్ స్టేషన్ ఆవరణంలో కమ్యూనిటీ సర్వీస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఇట్టి ప్రోగ్రాం లో భాగంగా పాత పోలీస్ స్టేషన్ లో ఉన్న ప్లాస్టిక్ కవర్స్ మరియు ఇతర పిచ్చి చెట్లు తొలగించి పరిశుభ్రంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ములుగు ఎస్సై సిహెచ్. వెంకటేశ్వరావు మాట్లాడుతు కార్యక్రమం ముఖ్య ఉదేశ్యం త్రాగి వాహనం నడిపే వారిని నిరోధించి రోడ్డు యాక్సిడెంట్స్ ను తగ్గించడమే నని, ఈ విధంగా జరిమానా మరియు కమ్యూనిటీ సర్వీస్ చేయించడం వల్ల వాహన దారుల లో మార్పు వస్తుందని ఆసిస్తున్నాము. కావున వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి త్రాగి వాహనం నడపకుండా పోలీస్ శాఖకు సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో ములుగు ఎస్సై: సి హెచ్ వెంకటేశ్వరావు మరియు ములుగు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కామారెడ్డి, వికారాబాద్ సహా పలు ప్రాంతాల్లో వడగండ్ల వాన

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. కామారెడ్డి జిల్లాలో వడగండ్ల వాన బీభత్సం స ృష్టించింది. గాంధారి మండలం చద్మాల్ తండా, నేరల్ తండా, గుర్జాల్ గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. ఈ వడగండ్ల వాన కారణంగా మొక్కజొన్న పంటతో సహా ఇతర పంటలు కూడా దెబ్బతిన్నాయి. వర్షం కారణంగా పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.వికారాబాద్ నియోజకవర్గం పరిధిలోని మోమిన్‌పేట, నవాబుపేట మండలాల్లో కూడా వడగండ్ల వాన కురిసింది. ఈదురుగాలులు వీయడంతో నవాబుపేట మండలం చిట్టిగిద్ద గ్రామ సమీపంలో ఒక భారీ వ ృక్షం నేలకూలింది. దీని కారణంగా కొంతసేపు రాకపోకలు నిలిచిపోయాయి. సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్‌లోనూ వడగండ్ల వర్షం కురిసింది.

## అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అవాస్తవాలని ఖండించిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 22 పల్లె వెలుగు**:. తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు నియోజకవర్గంలో నేను తిరిగినట్లు నువ్వు తిరగలేవు ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందాం అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి మంత్రి సీతక్క కౌంటర్ సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్న కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించిన సీతక్క హైదరాబాద్ లో తిరిగే వాల్లకు రైతులకు బోనస్ వస్తుందో లేదో తెలుస్తుందా? రైతులతో సంభందం లేకుండా హైదరాబాద్ లో తిరుగున్నట్లు ఉంది బోనస్ ఇస్తామని చెప్పి బోగస్ చేసింది మీరు వరి వేస్తే ఉరి అన్నది మీరు ప్రజా ప్రభుత్వం సన్న వడ్లకు 1200 కోట్లు బోనస్ ఇచ్చింది ఇంకా ఎవరికన్నా రాకపోతే అవి కూడా ఇస్తాం రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం భూమి లేని వాల్లకే కూలీ భరోసా ఇస్తున్నాం కొంత భూమి ఉన్న కూలీలకు ఇవ్వాలనే అంశం పరిశీలనలో ఉంది

## విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### బాణావత్ శంకర్ నాయక్




**వెల్దండ,మర్చి,22 పల్లె వెలుగు** : గత రెండు రోజుల క్రితం చారగొండ మండలం బోరబండ తండాలో ఇండియన్ ఆర్మీ మహిపాల్ నాయక్ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు కావున చారగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ విషు?వర్ధన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు అనంతరం లంబాడి హక్కుల పోరాట సమితి కార్య నిర్వాహ అధ్యక్షుడు బాణావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని శంకర్ నాయక్ కోరారు,ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి కార్యదర్శి లస్కర్ నాయక్,వెల్దండ మండల ఉపాధ్యక్షుడు రఘునాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ గృహాలలో ఉన్నపిల్లలు ప్రభుత్వ బిడ్డలే...

### సిబ్బంది అంకిత భావంతో వారి ఆలనా పాలనా చూడాలి... అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్. మహేందర్ జీ.



**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 22 పల్లె వెలుగు** శనివారం జిల్లా కేంద్రం లో ని బాలసదనం (బాలికలు) లో జిలా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గారి ఆధ్వర్యంలోని డిఐపి (కమిటీ) తనిఖీలు నిర్వహించడం జరిగినది. జిల్లా సంక్షేమాధికారి శ్రీమతి కె. శిరీష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డి ఐ సి ఛైర్మన్ హెూదాలో నేత ృత్వం వహించిన జిలా అదనపు కలెక్టర్ శ్రీ మహేందర్ జీ గారు మరియు తనిఖీ బ ృందం బాలసదనం (బాలికలు) లో త్రైమాసిక తనిఖీలు నిర్వహించడం జరిగినది. ఈ సందరమేుగా బాలల సంరక్షణ గ ృహం లోని రికార్డులను పరిశీలించడం జరిగినది. అనంతరం హెూమ్ లో పిల్లలకు అందుతున్న ఆహారం, ఇతర సౌకర్యాలను గురించి పిల్లలతో ముఖాముఖీ జరిపి తెలుసుకున్నారు. అనంతరం హెూమ్ లో ఉన్న సౌకర్యాలు నిబంధనల ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఆ తరువాత బాలికల హెూమ్ లో పాటించాల్సిన భద్రతా పరమైన జాగ్రత్తలను గురించి బాలసదానం సూపరింటెండెంట్ కు సూచించారు. పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని మ్యాట్రన్ కి సూచించారు. ప్రభుత్వ గ ృహాలలో ఉన్నపిల్లలు ప్రభుత్వ బిడ్డలే సిబ్బంది అంకిత భావంతో వారి ఆలనా పాలనా చూడాలి అని అన్నారు అనంతరం జిల్లా సంక్షేమాధికారి శ్రీమతి కె. శిరీష గారు మాట్లాడుతూ జేజే చట్టం లోని నిబంధనల ప్రకారం హెూమ్ ను పటిష్టం గా నిర్వహించాలని సూచించారు. హెూమ్ లోని బాలికలకు మన సంరక్షణ గ ృహం అంటే స్వంత ఇల్లు అనే భావన కలిగేలా పిల్లతో ప్రేమ ఆప్యాయతతో మెలగాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ గారు బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే సైకియాట్రిస్ట్ నమ్రత పిల్లలతో మాట్లాడి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్, సైకియాట్రిస్ట్ నమ్రత, మెడికల్ ఆఫీసర్, ఎన్జీవో ప్రతినిది నాగరాజు, సిసిఐ సూపరింటెండెంట్ శ్రీమతి సుమతి, మ్యాట్రన్ అరుణ, పి ఓ (ఐ సి ) క ృష?వేణి, కౌన్సెలర్ రాణి, చైల్డ్ వెలేూర్ ఆఫీసర్ సంధ్య, బాలసదనం సిబ్బంది మరియు హెూమ్ లోని చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com